జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 15 మే 2026 | సంపుటి: 19 | సంచిక: 68 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , జ్యేష్ఠ మాసము , తిథి: అష్టమి - 15:09:36 వరకు నక్షత్రంధనిష్ఠ - 24:50:46 వరకు కరణంకౌలవ - 15:09:36 వరకు, తైతిల - 27:24:43 వరకు పక్షంకృష్ణ యోగంబ్రహ్మ - 26:07:47 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


### చక్కెర ఎగుమతులపై నిషేధం

కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

న్యూఢిల్లీ,మే14(ప్రజాజ్యోతి): పంచదార ఎగుమతులపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఎగుమతులను తక్షణం నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. దేశీయంగా చక్కెర ధరలు పెరగకుండా, సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు కేంద్రం మిగతా1 2లో..

### ఉమ్మడి పీజీ ప్రవేశపరీక్ష షెడ్యూల్

నేటినుంచి దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్,మే14(ప్రజాజ్యోతి): ఉమ్మడి పీజీ ప్రవేశపరీక్ష (సీపీగెట్)కు నేటినుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కానుంది. రాష్ట్రంలోని 7 విశ్వవిద్యాలయాలతోపాటు జేఎన్‌టీయూహెచ్, కొత్తగూడెం ఎర్త్‌సైన్సెస్ వర్సిటీల్లో పీజీ సైన్స్ కోర్సుల్లో సీట్ల భర్తీకి నిర్వహించనున్న సీపీగెట్ మిగతా 2లో..

# నిరంకుశ నిర్ణయం..

## నీట్-యూజీ2026 రద్దు.. మోడీ సర్కార్ ఫెయిల్

- మోడీ హయాంలోనే 93 పేపర్లు లీక్
- ఆందోళనలో రెండు కోట్ల మంది విద్యార్థులు
- కేంద్రం తీరుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం



హైదరాబాద్,మే14(ప్రజాజ్యోతి): నీట్-యూజీ2026 రద్దు... మోడీ ప్రభుత్వ నియంతృత్వ... నిరంకుశ నిర్ణయమని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విమర్శించారు. కేంద్ర ప్రభుత్వఏకపక్షరద్దుతో యువత భవితవ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. గతపదేండ్లుగా ప్రధాని మోడీ హయాంలో93పేపర్లు లీక్ అయ్యాయని ఆగ్రహంవ్యక్తం చేశారు. దీంతో రెండు కోట్ల మంది విద్యార్థులు ఆందోళన చెందుతు న్నారని అన్నారు. పేపర్ లీక్ జరిగితే కనీసం సంబంధిత మంత్రిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని ముఖ్యమంత్రి విమర్శించారు. నీట్ రద్దు.. దేశ ప్రజలను తీవ్ర దిగ్భ్రాం÷-రతికి గురి చేసిన పెద్ద నోట్ల రద్దు వంటిదేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అనాలోచిత, నిర్లక్ష్యపూరితమైన ఈ నిర్ణయం దేశ యువత భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసిందన్నారు. వ్యవస్థీకృతంగా పేపర్ లీక్‌లు, ప్రభుత్వ వైఫల్యాలు దేశ యువతను తీవ్ర అనిశ్చితి, నిరాశలోకి నెట్టాయని చెప్పారు. తీవ్ర ఒత్తిడిలో సంవత్సరాల తరబడి కష్టపడి చదువుకున్న విద్యార్థుల కలలు మోడీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రస్తుతం కల్లలయ్యాయని మిగతా 2లో..



# జిన్‌పింగ్‌పై ట్రంప్ ప్రశంసలు

తనకుమంచి స్నేహితుడని అంటూ పొగడ్తలు

## ఇరు దేశాల మధ్య శిఖరాగ్ర సదస్సులో ట్రంప్

బీఇంగ్,మే14(ప్రజాజ్యోతి): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధినేత జిన్‌పింగ్ మధ్య గురువారం బీజింగ్‌లో ఉన్నత స్థాయి సమావేశం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఇరు దేశాల బృందాలను ఉద్దేశించి మాట్లాడిన అధ్యక్షుడు ట్రంప్ చైనా అధినేతపై ప్రశంసలు కురిపించారు. జిన్‌పింగ్‌ను కలవడం తనకు గౌరవమని, ఆయన తనకు మంచి స్నేహితుడని కొనియాడారు. ఇరు దేశాలకు అద్భుతమైన భవిష్యత్తు ఉందని వ్యాఖ్యానించారు. 'మా మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి. పొరపొచ్చాలు వచ్చినప్పుడు కూడా మాట్లాడుకుని త్వరగా పరిష్కరించాము. మీరు ఒక గొప్ప నాయకుడు. ఇలా నేను మిమ్మల్ని ప్రశంసించడం కొందరికి నచ్చకపోవచ్చు. కానీ నేను ఉన్నది ఉన్నట్టు చెబుతున్నాను. మిగతా 2లో..

### మరోమారు తెరపైకి ఫార్ములా కేసు

- కేటీఆర్, తదితరులకు ఏసీబీ నోటీసులు
- జూలై 31న విచారనకు రావాలని ఆదేశాలు

హైదరాబాద్,మే14(ప్రజాజ్యోతి): తెలంగాణలో సంచలనం రేపిన ఫార్ములా-ఈ రేస్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు పలువురు కీలక అధికారులకు ఏసీబీ ప్రత్యేక కోర్టు సమన్లు జారీ చేసింది. జూలై 31వ తేదీన విచారణకు వ్యక్తిగతంగా హాజరు కావాలని కోర్టు ఆదేశాలు జారీ చేయడంతో రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి నోటీసులు జారీ చేసింది. మిగతా 12లో..

# మేము సైతం..

## సింగరేణిలో మహిళా డంపర్ ఆపరేటర్ల నియామకం

- తొలిసారిగా భారీ డంపర్లను నడపనున్న మహిళా కార్మికులు
- మహిళా శక్తికి ప్రాధాన్యతపై స్పందించిన సింగరేణి సంస్థ
- వివిధ క్లిష్టతర బాధ్యతల నిర్వహణపై మహిళలకు అవకాశాలు
- హెవీ మోటార్ వెహికిల్ శిక్షణను పూర్తిచేసిన మహిళా ఉద్యోగులు




హైదరాబాద్,మే14(ప్రజాజ్యోతి): మహిళాభివృద్ధికి అధిక ప్రాధాన్యనిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థలో కూడా మహిళా శక్తికి తగు ప్రాధాన్యతనిచ్చి ప్రోత్సహించాలని ఆదేశించడంతో సింగరేణి చరిత్రలో తొలిసారిగా భారీ డంపర్ల ఆపరేటర్లుగా కొందరు మహిళలకు కంపెనీ అవకాశం కల్పించేందుకు చర్యలు చేపట్టింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశంపై సింగరేణి యాజమాన్యం మహిళా డంపర్ ఆపరేటర్ల నియామకానికి శ్రీకారం చుట్టింది. ఓపెన్ కాస్ట్ గనుల్లో బొగ్గు, ఓవర్ బర్డెన్ ను గని క్వారీ నుండి ఉపరితలానికి రవాణా చేయడానికి యాజమాన్యం 60 నుంచి 100 టన్నుల భారీ డంపర్లను వినియోగిస్తుంది. సింగరేణిలో గత 50 ఏళ్లుగా నిర్వహిస్తున్న ఓపెన్ కాస్ట్ గనుల్లో ఇప్పటివరకు కేవలం మగ ఆపరేటర్లు మాత్రమే ఈ భారీ డంపర్లను నడుపుతూ వస్తున్నారు. ఎందుకంటే ఈ డంపర్లను నడపడం కొంత కష్టంతో పాటు శారీరక దృఢత్వం, డ్రైవింగ్ నైపుణ్యం అవసరమై మిగతా 2లో..



# కేటీఆర్‌తో ఆస్ట్రేలియా హైకమిషన్ భేటీ

కీలక అంశాలపై ఇరు నేతల చర్చలు

హైదరాబాద్,మే14(ప్రజాజ్యోతి): మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావుని భారతదేశంలోని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ కలిశారు. నందినగర్ నివాసంలో జరిగిన ఉన్నత స్థాయి భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల కాన్సుల్ జనరల్ హిల్లరీ మెక్‌గీచీతో సమావేశం అయ్యారు. పరస్పర ప్రయోజనాలు, వ్యూహాత్మక అంశాలపై విస్తృతంగా చర్చించారు. తెలుగు రాష్ట్రాల్లో ఆస్ట్రేలియా పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, సాంకేతిక రంగంలో పరస్పర సహకారం, విద్యారంగంలో నూతన భాగస్వామ్యాల గురించి ప్రస్తావించారు. పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్న కేటీఆర్‌తో ఈ అంశంలో అనేక అంశాలపై చర్చించారు. ఐటీ, గ్రీన్ ఎనర్జీ, ఫార్మా, మిగతా 2లో..

# కేరళ సీఎంగా వీడీ సతీశన్

- ఉత్కంఠకు తెరదించిన కాంగ్రెస్
- పదరోజుల కసరత్తు అనంతరం ప్రకటన

తిరువనంతపురం,మే14(ప్రజాజ్యోతి): కేరళ సీఎం పోస్టుపై ఉత్కంఠ వీడింది. ఆ రాష్ట్రానికి తదుపరి సీఎంగా వీడీ సతీశన్ ను కాంగ్రెస్ అధిష్ఠానం ఎంపిక చేసింది. ఈ పదవి కోసం కె.సి. వేణుగోపాల్, రమేశ్ చెన్నితాల నుంచి గట్టి పోటీ ఎదురైంది. చివరకు సతీశన్‌నే ముఖ్యమంత్రి పదవి వరించింది. గత నెలలో జరిగిన కేరళ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ విజయం సాధించింది. మొత్తం 140 స్థానాల్లో పోటీపడిన ఈ కూటమి 102 చోట్ల విజయం సాధించింది. మిగతా 12లో..



### ఎవరూ అధైర్య పడవద్దు

- చివరిగింజ వరకు కొంటాం
- రైతులకు మంత్రి ఉత్తమ్ హామీ
- పాలేరులో ధాన్యం కొనుగోళ్లు పరిశీలన

ఖమ్మం,మే14(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో వరి రైతులు ఎవరూ అధైర్య పడవద్దని భరోసా కల్పించారు. గురువారం కూసుమంచి మండలం పాలేరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రులు మిగతా 2లో..

16 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో

# సర్ ప్రక్రియ

మూడవ దశ జాబితాలో ఉభయ తెలుగు రాష్ట్రాలు

## సర్ ప్రక్రియపై కేంద్ర ఎన్నికల సంఘం కీలక ప్రకటన

న్యూఢిల్లీ,మే14(ప్రజాజ్యోతి): దేశంలోని 16 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితాల 'ప్రత్యేక విస్తృత సవరణ' (సర్) మూడవ దశను ప్రారంభించనున్నట్లు భారత ఎన్నికల సంఘం గురువారం ప్రకటించింది. హిమాచల్ ప్రదేశ్, జమ్ముకశ్మీర్, లడఖ్ మినహా దేశం మొత్తం 'సర్' పరిధిలోకి వస్తుందని ఈసీ వెల్లడించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు మహారాష్ట్ర, పంజాబ్, హర్యానా, జార్ఖండ్, కర్ణాటక, ఒడిశా, ఉత్తరాఖండ్, మణిపూర్, మేఘాలయ, మిజోరం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాలు, దేశ రాజధాని ఢిల్లీ, చండీగఢ్, దాద్రా- నగర్ హవేలి- మిగతా 12లో..



పొదుపు చర్యలకు దిగిన

# ఢిల్లీ ప్రభుత్వం

- వారానికి రెండు రోజులు వర్క్ ఫ్రమ్ హోమ్
- వారానికి ఒకరోజు నో వెహికిల్ డే
- సిఎం రేఖాగుప్తా పలు నిర్ణయాలు ప్రకటన




న్యూఢిల్లీ,మే14(ప్రజాజ్యోతి): దేశవ్యాప్తంగా ఇంధన పొదుపు, పర్యావరణ పరిరక్షణ, ప్రజా రవాణా వినియోగంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. ఈ నేపథ్యంలో ఢిల్లీ ప్రభుత్వం కూడా కీలక మిగతా 12లో..

# సంపాదకీయం

## కాన్వాయ్‌ల కార్లు తగ్గితే పొదుపు కాదు !

అధికార పార్టీ నేతల విన్యాసాలు మొదలయ్యాయి. చమురు సంక్షోభం దృష్ట్యా ఖర్చులు తగ్గించుకోవాలని, వర్క్ ఫ్రమ్ హోమ్ పెరగాలని, బంగారం కొనొద్దని ఇలా..ప్రధాని పలు సూచనలు చేశారు. వాటిని బిజెపి పాలిత రాష్ట్రాల సిఎంలు, ఎన్‌డిఎ పాలిత సిఎంలు స్వాగతించారు. ఇందులో కాన్వాయ్‌లో కార్ల సంఖ్యను మాత్రమే తగ్గించారు. ప్రధాని కూడా కాన్వాయ్ తగ్గించారు. నిజానికి రాజకీయంగా దుబరా ఖర్చుల గురించి ఆలోచించడం లేదు. ఓ వైపు విమాన ఇంధన ధరలు పెంచడంతో విమానాలను రద్దు చేస్తున్నారు. ఇది సామాన్యులపై పెనుభారం మోపుతోంది. విదేశీయానం అంటే ప్రజలు ఎంజాయ్ చేయడానికి వెళ్లడం లేదు. తమ పిల్లల దగ్గరకు వెళ్లాలన్న తల్లిదండ్రులకు వియారన టిక్కెట్ ధరలు తడిసి మోపెడు అవుతున్నాయి. వీటిని ఆదా చేసేందుకు ప్రభుత్వాలు ఆలోచించడం లేదు. కాన్వాయ్‌ల తగ్గింపుతో ఆర్థిక వ్యవస్థ బలోపేతం కాదు. ఆర్థిక వ్యవస్థకు గుదిబండగా ఉన్న వందలాది పతకాలు, రాజకీయ పార్టీల ఖర్చులు వంటివి తగ్గాలి. శాసనమండళ్లతో పెద్దగా పనిలేదు. జడ్పీటిసి, ఎంపిటిసిలతో పెద్దగా పనిలేదు. వీటిని తగ్గించాలి. ప్రజాప్రతినిధులు రెండేసి పెన్షన్లు తీసుకుంటున్నారు. ఈ పెన్షన్లను పూర్తిగా రద్దు చేయాలి. ఈ ఖర్చు ఎంతో లెక్క కట్టాలి. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రమాద ఘంటికలు మోగిస్తోన్న వేళ ఎక్కడ ఖర్చులు తగ్గించాలో మోడీ చెబితే బాగుంటుంది. ఆచరిస్తే మరీ మంచిది. ప్రజాస్వామ్యం పేరుతో ప్రజాప్రతినిధులు ప్రజల డబ్బుతో విలాసాలు చేస్తున్నారు. దీనిపై ప్రధాని మోడీ దృష్టి సారించాలి. పశ్చిమాసియాలో చోటుచేసుకుంటున్న పరిణామాలు మన దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఆర్థిక సంక్షోభం దిశగా పయనిస్తున్న తీరును చూస్తున్నాం. వరుసగా స్టాక్ మార్కెట్లు కుప్పకూలడం, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, రూపాయి విలువ పతనం కొనసాగడం, ద్రవ్యోల్బణం అడ్డు అదుపులేకుండా పెరగడం, అంతర్జాతీయంగా ముడి చమురు ధరల పెరుగుదల, ఇవన్నీ కలిపి దేశ ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఈ క్రమంలో దేశ ఆర్థిక వ్యవస్త బలోపేతానికి పొదుపు చర్యలు తీసుకోవాల్సిందే. కఠిన చర్యలకు ఉపక్రమించాలి. కేవలం కాన్వాయ్‌ల కార్లు రద్దుతో చేతులు దులుపుకుంటే సరిపోదు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ చేసిన పొదుపు సూచనలు పరిస్థితి తీవ్రతను మరింత స్పష్టం చేశాయి. స్టాక్‌మార్కెట్లు కుప్పకూలి, లక్షల కోట్ల రూపాయల సంపద ఆవిరి కావడం, విదేశీ పెట్టుబడు దారులు పెద్ద ఎత్తున నిధులు వెనక్కి తీసుకోవడం వంటి పరిణామాలన్నీ ఆర్థికసంక్షోభ తీవ్రతకు అద్దం పడుతున్నాయి.అదే సమయంలో ద్రవ్యోల్బణం పెరుగుతున్న తీరు మరింత ఆందోళనకరం. ఏప్రిల్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 3.48 శాతానికి చేరి 13 నెలల గరిష్ఠాన్ని నమోదు చేసింది. ఆహార ద్రవ్యోల్బణం 4.2 శాతానికి పెరగడం సామాన్య కుటుంబాల పై తీవ్రమైన భారం మోపుతోంది. పప్పుధాన్యాలు, కూరగాయలు, వంటనూనెలు, పాల ఉత్పత్తుల ధరలు వరుసగా పెరుగుతుండగా, ప్రజల ఆదాయం మాత్రం పెరగడం లేదు. దేశ వ్యాప్తంగా నిరుద్యోగం పెరుగు తుండటం, అసంఘటిత రంగంలో ఉపాధి క్షీణించడం, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనుల నిధులను తెగ్గోయడం వంటి చర్యలు ఇప్పటికే ప్రజల కొనుగోలు శక్తిని దారుణంగా దెబ్బతీశాయి. దీనికితోడు ఇప్పుడు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచక తప్పదని సూచనలు చేస్తున్నారు. ఆర్‌బిఐ గవర్నర్ మల్హోత్రా కూడా ఇదే విషయం చెప్పారు. ధరాఘాతం నుండి ప్రజలకు ఊరటనిచ్చే చర్యలు తీసుకోవడానికి బదులుగా కేంద్ర ప్రభుత్వం మరింతగా భారాలు మోపేందుకు కసరత్తు చేయడం దారుణం! అంతర్జాతీయ ముడి చమురు ధరలు పెరుగుతుండటాన్ని సాకుగా చూపుతూ పెట్రో ఉత్పత్తుల ధరలు పెంచడానికి ఇప్పటికే సిద్ధమైంది. 'పెట్రో ధరలు పెరగవని నేను చెప్పలేను అంటూ సాక్షాత్తు కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పూరీ ప్రకటించారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఇదే మాదిరి కొనసాగితే పెట్రోల్, డీజిల్ ధరల పెంపు తప్పకపోవచ్చంటూ రిజర్వు బ్యాంకు గవర్నర్ సంజయ్ మల్హోత్రా చేసిన వ్యాఖ్యలతో దేశంలో పెట్రో మోత తప్పదని తేలిపోయింది. అయితే, ఏ స్థాయిలో ధరలు పెరుగుతాయి, ఎప్పటి నుండి పెరుగుతాయి అన్న అంశంపైనే స్పష్టత రావాల్సిఉంది. నాలుగేళ్లుగా పెట్రో ధరలు పెరగలేదంటూ తాజాగా చేయబోయే పెంపునకు సమర్ధనగా కేంద్రం చేస్తున్న వాదనలు ఏ మాత్రం సమర్ధనీయం కాదు. పెట్రో ధరలు పెరగ్గానే అమాంతంగా అన్ని వస్తువుల ధరలు పెరుగుతాయి. నిత్యావసరాలు ఆకాశాన్ని అంటుతాయి. కాబట్టి ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలి. పొదుపు అన్నది ప్రజాప్రతినిదుల దుబారాలను తగ్గించడంతో మొదలు కావాలి. చమురు ధరలు పెరిగితే రవాణా వ్యయం పెరిగి, దాని ప్రభావం అన్ని వస్తువులపై పడటం ఖాయం. బంగారం కోనుగోళ్లను ఏడాదిపాటు నిలిపి వేయాలని ప్రధాని సూచించగా, కేంద్ర ప్రభుత్వం తాజాగా బంగారం, వెండిపై దిగుమతి సుంకాలను 6 నుండి 15 శాతానికి పెంచడం కూడా ప్రజలపై భారాలు మోపడం తప్ప మరోటి కాదు. ప్రజలు త్యాగాలు చేస్తే ప్రజాప్రతినిధులు ఎంజాయ్ చేయడం ఎంతవరకు సమంజసం. లక్షల్లో జీతు, భత్యాలు, ఉచిత బంగళాలు, కరెంట్ ఫ్రీ, ఫోన్లు ఫ్రీ ఎందుకో చెప్పాలి. ఇవన్నీ ప్రజలను ఉద్ధరించే చర్యలు ఎంతమాత్రం కావు. దీనికితోడు చిన్న మధ్య తరహా పరిశ్రమలు ఒత్తిడిలో ఉండటం, రైతాంగ ఆదాయం స్థిరంగా లేకపోవడం వంటి అంశాలు దేశ ఆర్థిక వృద్ధిని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. ధరల నియంత్రణ చర్యలు, ఉపాధి హామీ, వ్యవసాయ, చిన్న పరిశ్రమల రక్షణపై దృష్టి పెట్టాలి. పొదుపును సీరియస్‌గా తీసుకుని ప్రజాప్రతినిధుల జీతాలు, పెన్షన్లు రద్దు చేయాలి. వారి విదేశీ ప్రయాణాలను, విమానాలను వేసుకుని ఊరేగడాన్ని, హెలకాప్లర్లు వేసుకుని ఊరూరా తిరగడాన్ని అడ్డుకోవాలి. ఇవి మాత్రమే దేశానికి మేలు చేస్తాయి. ఈ దిశగా విప్లవాత్మక చర్యలకు దిగాలి.

## కేటీఆర్‌తో ఆస్ట్రేలియా హైకమిషన్ భేటీ

మొదటిపేజీ తరువాయి..



ఇన్నోవేషన్ రంగాల్లో హైదరాబాద్ కేంద్రంగా జరుగుతున్న అభివృద్ధిపై మాట్లాడారు. తెలంగాణ, ఆస్ట్రేలియా మధ్య సహకారం భవిష్యత్తులో స్థానిక యువతకు మరిన్ని అంతర్జాతీయ అవకాశాలను కల్పిస్తుందని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్, ఆస్ట్రేలియా మధ్య ఉన్న దృఢమైన మైత్రిని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లే దిశగా తీసుకునే చర్యలపై చర్చించారు. ఆస్ట్రేలియా ప్రతినిధులతో జరిగిన ఈ భేటీపై సంతోషం వ్యక్తం చేశారు కేటీఆర్. ఈ భాగస్వామ్యం ఇరుదేశాల ఆర్థిక వ్యవస్థలకు, సాంస్కృతిక బంధాలకు మరింత బలాన్ని చేకూరుస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు.

# మేము సైతం..

మొదటిపేజీ తరువాయి..

ఉంటాయి, పైగా మండే ఎండల్లోనూ, భారీ వర్షాలు, తీవ్రమైన చలి పరిస్థితులను తట్టుకొని మూడు షిఫ్టుల్లో కూడా డంపర్లు నడపాల్సి ఉంటుంది. ఇంత కష్టతరమైన పనిని పురుష ఆపరేటర్లు మాత్రమే నిర్వహిస్తూ వస్తున్నారు. అయితే సింగరేణి సంస్థలో ఇటీవల మహిళా ఉద్యోగుల సంఖ్య క్రమంగా పెరుగుతూ వచ్చింది. మహిళా శక్తిని సద్వినియోగం చేసుకోవాలని, వారి నైపుణ్యాలను, శక్తి సామర్థ్యాలను కూడా వినియోగించడానికి తగు ప్రాధాన్యత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం సింగరేణిని ఆదేశించింది. ఈ నేపథ్యంలో సింగరేణి సంస్థ ఓపెన్ కాస్ట్ గనుల్లో డంపర్ ఆపరేటర్లుగా పని చేయడానికి ఆసక్తి గల మహిళా ఉద్యోగుల నుంచి దరఖాస్తులను కోరింది. మొదట దాదాపు 35 మంది వరకు ముందుకు వచ్చారు. అయితే భారీ డంపర్లను నడపడానికి వారికి అంతకుముందే సాధారణ డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు భారీ వాహనాలను నడిపే లైసెన్స్ కూడా అవసరమై ఉన్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకున్న యాజమాన్యం సిరిసిల్లలో ఉన్న తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్ (టైడ్స్)అనే సంస్థ ద్వారా ఆసక్తి గల మహిళలకు కంపెనీ ఖర్చులతో భారీ వాహనాలపై ఉచిత డ్రైవింగ్ శిక్షణను అందించింది. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న 13 మంది మహిళా ఉద్యోగులు తాము డంపర్ ఆపరేటర్లుగా పనిచేయటానికి సంసిద్ధంగా ఉన్నామని కంపెనీకి తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వీరందరికీ త్వరలో విడుదలయ్యే డంపర్ ఆపరేటర్ల నియామకల్లో అవకాశం కల్పించనున్నట్లు యాజమాన్యం తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతపై ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో సింగరేణి సంస్థ కూడా ఆ దిశగా కీలక అడుగులు వేస్తోంది. పురుషులకు మాత్రమే పరిమితమైన కఠినమైన పనుల్లో మహిళలకు సైతం ప్రాధాన్యతనిస్తూ సింగరేణి సంస్థ తొలిసారిగా డంపర్ ఆపరేటర్లుగా మహిళలకు కూడా అవకాశం కల్పించటానికి విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది, ఈ విధంగా అనతి కాలంలోనే సింగరేణి సంస్థలో భారీ డంపర్లపై మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో కనపడే అవకాశం ఉంది. సందర్భంగా కొందరు మహిళా ఆపరేటర్లు మాట్లాడుతూ, భారీ డంపర్లను నడపడం శారీరక కష్టం, నైపుణ్యంతో కూడుకున్న పని అని, తాము చేయగలమో లేదో అని కొంత భయపడినప్పటికీ, స్వయంగా డంపర్లు నడుపుతున్నప్పుడు తాము కూడా ఇటువంటి పనులు చేయగమన్న ఆత్మవిశ్వాసం కలగిందన్నారు. నేటి ఆధునిక కాలంలో మహిళలు అన్ని రంగాలతో పాటు రోదసిలోకి వెళ్తున్నారని కనుక గనిలోని డంపర్లను మహిళలు నడపడం అంత కష్టమేమీ కాదని, ఇటువంటి మంచి అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి, సింగరేణి యాజమాన్యానికి తాము ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వారు పేర్కొన్నారు.



సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, ఇంధన శాఖామాత్యులు శ్రీ భట్టి విక్రమార్క మల్లు ల ఆదేశాల మేరకు సింగరేణిలో మహిళా శక్తికి తగిన అవకాశాలు కల్పిస్తూ వస్తున్నామని, బెల్లంపల్లి ఖైరీగూడ ఓపెన్ కాస్ట్ గనిలో అత్యంత క్లిష్టమైన బ్లాస్టింగ్ విభాగంలో కూడా కేవలం మహిళలను మాత్రమే నియమించగా వారు పురుష ఉద్యోగులతో సమానంగా బ్లాస్టింగ్ ను నిర్వహిస్తున్నారని, అలాగే ఇతర విభాగాల్లో కూడా మహిళలు రాణిస్తున్నారని ఒక అధికారి పేర్కొన్నారు. సంస్థ చరిత్రలో తొలిసారిగా మహిళా రెస్క్యూ జట్టును కూడా ఏర్పాటు చేశామన్నారు. ఇలాగే ఇకపై కూడా వివిధ క్లిష్టతరమైన ఉద్యోగాలలో ఆసక్తి గల మహిళలకు పురుషులతో సమానంగా అవకాశాలు ఇవ్వడం జరుగుతుందని అధికారులు పేర్కొంటున్నారు.

# నిరంకుశ నిర్ణయం..

మొదటిపేజీ తరువాయి..

ఆందోళన వ్యక్తం చేశారు. ఎంతోమంది విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులు చేసి, కొంతమంది పేరెంట్స్ నగలు అమ్మి తమపిల్లలనునీట్ ఎగ్జామ్ కు ప్రిపేర్ చేయించారని... వారి ఆశలన్నీగల్లంతవడంబాధాకరమన్నారు. 2019 నుండి 15 రాష్ట్రాల్లో ప్రధాన నియామక పరీక్షల పేపర్లు లీక్ అయినా, ఒక్క కేంద్ర మంత్రి కూడా రాజీనామా చేయలేదని గుర్తు చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లే ఈ లీక్‌లకు ప్రధాన కేంద్రాలుగా మారాయని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. గుజరాత్ రాష్ట్రంలోనే 14 పేపర్లు లీక్ అయ్యాయన్నారు. 2014 మే నెలలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి, భారతదేశంలోని ప్రభుత్వ పరీక్షా వ్యవస్థలో వ్యవస్థీకృత లోపాలు బహిర్గతమయ్యాయని చెప్పారు. కాంగ్రెస్ విడుదల చేసిన 'ది పేపర్ లీక్ డెకేడ్' శ్వేతపత్రం ప్రకారం, కేంద్ర, రాష్ట్ర పరీక్షలలో 93 పేపర్ లీక్ ఘటనలుజరిగాయని ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. వీటివల్ల సుమారు 2 కోట్ల మంది విద్యార్థులు ప్రభావితమయ్యారని చెప్పారు. 2024లో కేవలం ఎనిమిది వారాల్లోనే నాలుగు ప్రధాన జాతీయ పరీక్షలు రద్దయ్యాయని తెలిపారు. నీట్-యూజీ (24 లక్షల మంది అభ్యర్థులు), యుజిసి-నెట్ (9 లక్షలు), సిఎస్ఐఆర్-నెట్, నీట్-పిజిరద్దుఅయినట్టు గుర్తు చేశారు. 2024లో ఉత్తరప్రదేశ్ పోలీస్ కానిస్టేబుల్ పరీక్ష (16 లక్షల మంది మహిళలతో సహా 48 లక్షల మంది అభ్యర్థులు) కూడా కొన్ని రోజుల్లోనే ర్దదైందని, ప్రధాని సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో 14 ప్రధాన లీక్‌లు జరిగాయన్నారు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యానా వంటి ఇతర బీజేపీ పాలిత రాష్ట్రాలు కూడా ఈ కుంభకోణాల జాబితాలో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం 2024 ఫిబ్రవరిలో 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (తప్పుడు మార్గాల నివారణ) చట్టం'ను ఆమోదించినప్పటికీ, పెద్ద కుంభకోణాలు వెలుగు చూసిన తర్వాత, 2024 జూన్ వరకు దాని నోటిఫికేషన్‌ను కేంద్రం ఆలస్యం చేసిందన్నారు. కాగా, తెలంగాణ ముఖ్యమంత్రిగా, విద్యార్థులకు, తల్లిదండ్రులకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక హామీ ఇచ్చారు. నీట్రద్దునేపథ్యంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దనిభరోసానిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి విద్యార్థికి, వారి కుటుంబానికి అండగా నిలుస్తుందని హామీనిచ్చారు.

# జిన్‌పింగ్‌పై ట్రంప్ ప్రశంసలు

మొదటిపేజీ తరువాయి..

చైనా, అమెరికాలు కలిసికట్టుగా అద్భుత భవిష్యత్తువైపు అడుగులు వేస్తున్నాయి ' అని ట్రంప్ అన్నారు. ఈ పర్యటన కోసం తాను అమెరికాకు చెందిన అత్యుత్తమ వ్యాపారవేత్తలను తీసుకొచ్చానని కూడా ట్రంప్ చెప్పారు. వారందరికీ చైనా అధినేత అంటే గౌరవమని చెప్పారు. ఇదే అతిపెద్ద శిఖరాగ్ర సమావేశమని కూడా వ్యాఖ్యానించారు. ఇక ఈ సమావేశాల ప్రారంభంలో చైనా అధినేత జిన్‌పింగ్ మాట్లాడుతూ ఇరు దేశాల మధ్య సహకారం ఉండాలని అభిలషించారు. చైనా-యూఎస్ బంధం స్థిరంగా ఉండాల్సిన ఆవశ్యకత గురించి కూడా మాట్లాడారు. ప్రస్తుతం ప్రపంచం దృష్టి తమ రెండు దేశాలపైనే ఉందని అన్నారు. గత శతాబ్దంలో చూడని మార్పులు ప్రస్తుతం జరుగుతున్నాయని చెప్పారు. అంతర్జాతీయంగా అల్లకల్లోల పరిస్థితులు ఉన్నాయని, ప్రపంచం నాలుగు రోడ్ల కూడలిలో ఉందని అభిప్రాయపడ్డారు. చైనా, యూఎస్‌లు తమ దౌత్య బంధంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించాలని కూడా వ్యాఖ్యానించారు. రెండు రోజుల పాటు జరగనున్న ఈ శిఖరాగ్ర సమావేశంలో ఎన్‌విడియా సంస్థ సీఈఓ జెన్సన్ హువాంగ్, టెస్లా అధినేత ఎలాన్ మస్క్, యాపిల్ సీఈఓ టిమ్ కుక్ పాల్గొంటున్నారు. ద్వైపాక్షిక వాణిజ్యం, ఇరాన్ యుద్ధం, టెక్నాలజీతో పాటు తైవాన్ అంశంపై కూడా చర్చించేందుకు ట్రంప్ చైనాలో పర్యటిస్తున్నారు. వ్యవసాయ ఉత్పత్తులు, ప్యాసింజర్ విమానాలను చైనాకు మరింతగా ఎగుమతి చేసేలా ఒప్పందం కుదుర్చుకునేందుకు ట్రంప్ ప్రయత్నిస్తున్నారు.



## ధాన్యం సేకరణలో ఇన్ని ఇబ్బందులా

### గతంలో లేని సమస్యలు ఇప్పడే ఎందుకు

### ప్రభుత్వ తీరుపై మండిపడ్డ మాజీమంత్రి కొప్పుల

పెద్దపల్లి,మే14(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థత పాలన వల్ల రాష్ట్రంలోని రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ధాన్యం కొనుగోళ్లలో గతంలో లేని ఇబ్బందులు ఇప్పుడే ఎందుకని ప్రశ్నించారు. పెగడపల్లి మండలం కీచులాటపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో లేని ఇబ్బందులు రేవంత్ పాలనలో ఎందుకు వస్తున్నాయని ప్రశ్నించారు. కేసీఆర్ యకత్వంలో నీళ్లు, 24 గంటల కరెంట్, పంట పెట్టుబడి, ఎరువులు సకాలంలో అందించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ వచ్చాక అంతా ఆగిపోయిందని విమర్శించారు. ప్రభుత్వం సక్రమంగా, సకాలంలో ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో ధాన్యం పంట కళ్లాలోనే కుప్పల, తెప్పలుగా పోసి ఉంటున్నాయని, వర్షాల భయంతో రైతులు అరచేతుల్లో ప్రాణం పెట్టుకుని లారీల కోసం ఎదురుచూపు చూస్తున్నారని తెలిపారు. అంతేగాక బస్తాకు 3.2 కేజీ కటింగ్ చేస్తున్నారని ఆరోపించారు. ధర్మపురి నియోజకవర్గ మంత్రి, కలెక్టర్, కాంగ్రెస్ నాయకులకు రైతుల పట్ల పట్టింపు లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాన్ని అవలంభిస్తున్నదని ఆరోపించారు. ఎన్నికల్లో రైతు డిక్లరేషన్ పేరుతో 36 హామీలు ఇచ్చి ఒక్కటి కూడా అమలు చేయలేదని ఆయన గుర్తు చేశారు .

## ఉమ్మడి పీజీ ప్రవేశపరీక్ష షెడ్యూల్

మొదటిపేజీ తరువాయి..

షెడ్యూల్‌ను రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి, వర్సిటీల వైస్ ఛాన్సలర్లు(వీసీలు), కన్వీనర్ తదితరులు విడుదల చేశారు. తొలిసారి సీపీగెట్‌ను తమ వర్సిటీ నిర్వహిస్తోందని కాకతీయ విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఈసారి ఇంటర్ విద్యార్హతతో ప్రవేశాలు పొందే ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో సీట్ల భర్తీ సీపీగెట్ ద్వారా ఉండదని, వాటిని దోస్త్‌లో చేర్చినట్లు తెలిపారు. కన్వీనర్ ఆచార్య రాజేందర్ మాట్లాడుతూ మొత్తం 45



సబ్జెక్టులకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఆలస్య రుసుం లేకుండా జూన్ 10 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. రూ.2 వేల ఆలస్య రుసుంతో 18 వరకు అవకాశం ఉంటుంది. జులై తొలివారంలో ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహిస్తారు. ఆగస్టు మొదటివారంలో తరగతుల ప్రారంభం. విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న ఆచార్యుల పోస్టుల భర్తీకి మార్గదర్శకాలతో 2025 ఏప్రిల్‌లో ప్రభుత్వం జీవో జారీచేసినా.. ఇంకా ఏ వర్సిటీ ఎన్ని ఖాళీలను భర్తీ చేసుకోవాలన్నది స్పష్టత ఇవ్వలేదని ప్రతాప్‌రెడ్డి ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. తగినంత మంది ఆచార్యులు లేకపోవడం వల్ల పరిశోధన కొంత తగ్గిందన్నారు. బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ నియామకాల్లో కొంత ఆలస్యమైన విషయం వాస్తవమేనని, ప్రభుత్వంతో సంప్రదిస్తున్నామని తెలిపారు.

## చక్కెర ఎగుమతులపై నిషేధం

మొదటిపేజీ తరువాయి..

ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వశాఖ పరిధిలోని విదేశీ వాణిజ్య డైరెక్టరేట్ జనరల్ ఈమేరకు ఉత్తర్వులు జారీ చేసింది. దీని ప్రకారం.. ముడి, తెల్ల, శుద్ధి చేసిన చక్కెరలకు ఈ నిషేధం వర్తిస్తుందని స్పష్టంచేసింది. ఈ ఏడాది సెప్టెంబర్ 30 వరకు లేదా తదుపరి ఆదేశాలు జారీ అయ్యేవరకు ఈ నిషేధం కొనసాగుతుందని తెలిపింది. అయితే, ఈ ఉత్తర్వులకు ముందే లోడింగ్ ప్రారంభమైనా,



చక్కెర నిల్వలను కస్టమ్స్‌కు అప్పగించినా వాటి ఎగుమతులకు అనుమతిస్తామని వెల్లడించింది. కాగా.. ఇప్పటికే కుదిరిన ఒప్పందాల ప్రకారం ఐరోపా, అమెరికాకు ఈ ఎగుమతుల నిషేధం వర్తించదని ప్రభుత్వం పేర్కొంది.

## ఎవరూ అధైర్య పడవద్దు

మొదటిపేజీ తరువాయి..

ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. ట్రాన్స్‌పోర్ట్, హమాలీల విషయంలో కొంత ఇబ్బంది ఉందని చెప్పుకొచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా తిరిగి ఆ సమస్యను ప్రభుత్వం పరిష్కారింస్తోందని పేర్కొన్నారు. యాసంగిలో 85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తమ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వెల్లడించారు. బిహార్, పశ్చిమబెంగాల్ నుంచి ఎక్కువగా హమాలీలు తెలంగాణకు వస్తారని చెప్పుకొచ్చారు. ఇటీవలే పశ్చిమబెంగాల్‌లో ఎన్నికలు జరగడం వల్ల హమాలీల కొరత ఏర్పడిందని తెలిపారు. కేవలం ధాన్యం తరలించడానికి లారీలు, డీసీఎంలు ఏర్పాటు చేయాలని అన్నిజిల్లాల కలెక్టర్‌లకు మంత్రి ఉత్తమ్ ఆదేశాలు జారీచేశారు.




**SOUTHERN POWER DISTRIBUTION COMPANY OF TELANGANA STATE LIMITED**

**TENDER NOTICE NO: 01/2026-27 OF DEE/OP/HABSIGUDA**

Sealed Tenders are invited from registered contractors for Tender **1. SP. No. 33/25-26 (General)** Additional DTR in Uppal Bagayath Section **2. SP. No. 01/26-27 (General)** Interlinking Boduppal Section of Uppal Sub Division in Habsiguda Division Habsiguda Circle under improvement works summer action plan 2025-26. The last date of sale of above tenders is **29.05.2026 up to 17:00 Hrs.** Further information can be obtained from the O/o the Divisional Engineer/OP/Habsiguda. **Contact Person: DEE/OP/Habsiguda: 8712471566, Email ID: dehabsiguda131@gmail.com**

Sd/-
**DEE/OP/HABSIGUDA**

R.O. No. : 2383-PP/CL/ADVT/2026-27, Date: 14-05-2026

## బక్రీద్ పండుగ సందర్భంగా రాష్ట్ర డీజీపీ సి.వి.ఆనంద్ వీడియో కాన్ఫరెన్స్

**– హాజరైన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 13, (ప్రజాజ్యోతి) :** బక్రీద్ పండుగ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణ, పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు, గోవుల అక్రమ రవాణా నివారణ చర్యలపై రాష్ట్ర డీజీపీ సి.వి.ఆనంద్ జిల్లా ఎస్పీలు, సిపిలు,ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర డీజీపీ బక్రీద్ పండుగను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా అన్ని ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా గోవుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా కొనసాగించాలని సూచించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. సరిహద్దు ప్రాంతాలు, ప్రధాన రహదారులు, అనుమానాస్పద ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తూ, అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## నీట్ అక్రమాలపై యువజన కాంగ్రెస్ ఆగ్రహం



**నేరడిగొండ, మే 13 (ప్రజా జ్యోతి) :** దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ ప్రవేశ పరీక్షలో జరిగిన అక్రమాలు, పేపర్ లీకేజీలపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి తీవ్రంగా ఖండించారు. బుధవా రం నేరేడిగొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాత్రింబగళ్లు కష్టపడి చదివిన లక్షలాది మంది నిరుపేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తును కేంద్రం అంధకారంలోకి నెట్టిందని ఆరోపించారు. జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టిఏ) పారదర్శకతను కాపాడలేకపోయిందని, అక్రమార్కులకు కొమ్ముకాస్తూ విద్యార్థుల మానసిక క్షోభకు కారణమవుతోందని మండిపడ్డారు. గతంలోనూ పరీక్షల వైఫల్యాల వల్ల విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడిన ఘటనలు ఉన్నాయని గుర్తు చేస్తూ, వైద్య విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాటం ఆడుతోందని ధ్వజమెత్తారు.నీట్ అక్రమాలపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సీబీఐ విచారణ జరిపించాలని, బాధ్యులైన అధికారులను వెంటనే విధుల నుంచి తొలగించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న బీజేపీ ప్రభుత్వ మొండి వైఖరిపై యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో పోరాటాలను ఉధృతం చేస్తాం."బద్దం పోతారెడ్డి, బోథ్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఈ ప్రెస్ మీట్‌లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు షేక్ మోలానా, యువజన కాంగ్రెస్ నాయకులు బండి లింగన్న, క్రాంతి కుమార్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బండి సాయి భగీరథను వెంటనే అరెస్టు చేయాలి

**– తెలంగాణ రైతు సంఘం డిమాండ్**




**మంచిర్యాల, 13 మే (ప్రజా జ్యోతి) :** కేంద్ర హోంశాఖ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథపై నమోదైన ఫోక్సో కేసులో వెంటనే అరెస్టు చేసి నిష్పక్షపాత విచారణ జరపాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొండు బానేష్ డిమాండ్ చేశారు. ఈ నెల 8న హైదరాబాద్ పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఒక మైనర్ బాలిక ఫిర్యాదు మేరకు ఫోక్సో కేసు నమోదు అయినప్పటికీ ఇప్పటివరకు పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోం దని ఆయన అన్నారు. ఐదు రోజులు గడిచినా అరెస్టు జరగకపోవడం నిబంధనలకు విరుద్ధమన్నారు. ఫోక్సో కేసుల్లో నిందితుడిని వెంటనే అరెస్టు చేసి విచారణ చేపట్టాల్సిన నిబంధనలు ఉన్నప్పటికీ అమలు కావడం లేదని ఆయన విమర్శించారు. గతంలో కూడా సాయి భగీరథపై ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, దాడుల ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. కేసు నుంచి తప్పించుకునేందుకు బాధిత బాలికపై కౌంటర్ కేసులు నమోదు చేయడం దుర్మార్గమని ఆయన ఆరోపించారు. రాజకీయ, ఆర్థిక ప్రభావంతో కేసును నీరుగార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. మహిళలు, బాలికలపై జరుగుతున్న దాడుల విషయంలో కేంద్ర ప్రభుత్వం, బీజేపీ నాయ కత్వం ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత బాలికకు భద్రత కల్పించాలని, కేసును నిష్పక్షపా తంగా విచారించాలని కోరారు. అలాగే కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను పదవి నుంచి తొలగించాలని కొండు బానేష్ డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ కమిటీల ఏర్పాటుకు దరఖాస్తుల స్వీకరణ



**జైపూర్ మే 13 ప్రజాజ్యోతి :** జైపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ మండల గ్రామ కమిటీల ఏర్పాటుకు బుధవారం దరఖాస్తుల స్వీకరణ చేపట్టారు.పార్టీ అధిష్టానం రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు ఈ ప్రక్రియ కొనసాగుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చల్ల విశ్వంబర్ రెడ్డి తెలిపారు.మండలంలోని 20 గ్రామ పంచాయతీలకు సంబంధించి ప్రతి గ్రామం నుంచి రెండు నుంచి మూడు వరకు దరఖాస్తులు అందినట్లు ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా అన్ని కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేయడంలో ఈ కమిటీలు కీలక పాత్ర పోషి స్తాయని అన్నారు. గురువారం కూడా దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శులు గోనె నర్సయ్య, జనార్ధన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ కూన భాస్కర్, ఉప సర్పంచ్ ఇరిగిరాల శ్రావణ్, మాజీ ఎంపీటీసీ మంతెన లక్ష్మణ్ కాంగ్రెస్, పార్టీ సీనియర్ నాయకులు అంబల్ల రవి,సంపత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం తరలింపును వేగవంతం చేయాలి

**– కొనుగోలు కేంద్రాల్లో నిల్వలు లేకుండా చర్యలు – జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**






**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 13, (ప్రజాజ్యోతి) :** మొక్కజొన్న, వరి ధాన్యం తరలింపు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్పీ జానకి షర్మిలతో కలిసి ఆయన ధాన్యం గోదాములకు తరలింపు ప్రక్రియపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం తరలింపు ప్రక్రియను వేగవంతశీ చేయాలనీ ఆదేశించారు. ఇప్పటికే టోల్ ప్లాజాలు, చెక్‌పోస్టుల వద్ద ఖాళీ లారీలను గుర్తించి ధాన్యం తరలింపునకు వినియోగిస్తున్నామని తెలిపారు. అవసరానికి అనుగుణంగా మరిన్ని లారీలు సమకూర్చుకోవాలని సూచించారు. లారీలు సమకూర్చే ప్రాంతాలు, అన్‌లోడింగ్ కేంద్రాల వద్ద రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ తదితర శాఖల సిబ్బందిని షిఫ్టుల వారీగా నియమించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ ధాన్యం సంచులు నిల్వ ఉండకూడదని స్పష్టం చేశారు. అవసరమైతే స్థానిక కూలీలను హమాలీలుగా నియమించుకోవాలని తెలిపారు. 25 నుంచి 30 కిలోమీటర్ల పరిధిలో అన్‌లోడింగ్ పాయింట్లు ఉన్న కేంద్రాల నుంచి ట్రాక్టర్ల ద్వారా ధాన్యం రవాణా చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ గోదాములతో పాటు ప్రైవేట్ గోదాములు, రైతు వేదికలు తదితర ప్రాంతాల్లో కూడా ధాన్యం నిల్వ చేసేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. రైతుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, వరి, మొక్కజొన్న ధాన్యం తరలింపు ప్రక్రియ సాఫీగా పూర్తయ్యేందుకు పోలీస్ శాఖ నుంచి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. చెక్‌పోస్టులు, టోల్‌ప్లాజాలు, ఇతర తనిఖీ కేంద్రాల్లో తగిన పోలీసు సిబ్బందిని నియమిస్తామని చెప్పారు. రైతుల నుంచి ఎవరైనా అక్రమంగా డబ్బులు వసూలు చేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఏఎస్పీ సాయికిరణ్, భైంసా సబ్‌కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, డీఎస్పీ శ్రీనివాస్, పౌర సరఫరాల అధికారులు, మేనేజర్లు రాజేందర్, సుధాకర్, డీఎం మార్క్‌ఫెడ్ మహేష్, డీఆర్‌డీఓ విజయలక్ష్మి, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రజాప్రతి నిధులు ముందుకు రావాలి

- పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేయండి
- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 13, (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ విద్యా సంస్థల బలోపేతానికి గ్రామ, పట్టణ ప్రజాప్రతినిధులు చురుకైన పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'విద్యా వారోత్సవాల' అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సర్పంచ్‌లు, కౌన్సిలర్‌లు, విద్యాశాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కేవలం అధికారుల బాధ్యత మాత్రమే కాకుండా ప్రజాప్రతినిధుల సమిష్టి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి గ్రామం, వార్డులోని పాఠశాలలను తరచూ సందర్శిస్తూ మౌలిక సదుపాయాలు, బోధన ప్రమాణాలు, విద్యార్థుల హాజరు వంటి అంశాలను పర్యవేక్షించాలని సూచించారు. పాఠశాలల్లో అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రజాప్రతినిధులు విద్యార్థులతో కలిసి భోజనం చేయడం ద్వారా ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించే అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామాల్లో బడి మానేసిన పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. బాల్య వివాహాల వంటి సామాజిక రుగ్మతలు విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీస్తాయని, అలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఇటీవల వెలువడిన పదో తరగతి ఫలితాల్లో జిల్లా పురోగతి సాధించడం సంతోషకరమని పేర్కొంటూ, భవిష్యత్తులో నిర్మల్ జిల్లాను రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు అందరూ సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కలెక్టర్ జ్ఞాపికలు అందజేశారు. అనంతరం జిల్లా అధికారులు కలెక్టర్ భవేశ్ మిశ్రాను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, సీపీఓ జీవరత్నం, వివిధ మండలాల ఎంఈఓలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్‌లు, విద్యాశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ బీసీ-డి కుల ధృవీకరణ పత్రంపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**– బీసీ జేఏసీ చైర్మన్ సిద్ధి రమేష్ యాదవ్ ఆరోపణలు**



**మంచిర్యాల, 13, మే (ప్రజా జ్యోతి) :** చెన్నూర్ పట్టణానికి చెందిన మార్వాడి వ్యాపారవేత్త శ్యామ్ సుందర్ దేవడా అక్రమంగా బీసీ-డి కుల ధృవీకరణ పత్రం పొందిన విషయంపై మంచిర్యాల జిల్లా కలెక్టర్‌కు బీసీ జేఏసీ చైర్మన్ సిద్ధి రమేష్ యాదవ్ అధికారిక ఫిర్యాదు సమర్పించారు. జిల్లా కలెక్టరేట్‌లో ఈ ఫిర్యాదును అందజేశారు. ఈ సందర్భంగా సిద్ధి రమేష్ యాదవ్ మాట్లాడుతూ, శ్యామ్ సుందర్ దేవడా అసలు ఓసీ కమ్యూనిటీకి చెందిన వ్యక్తి అయినప్పటికీ ప్రభుత్వ శాఖలను తప్పుదారి పట్టిస్తూ బీసీ-డి (మాలి) కుల ధృవీకరణ పత్రాన్ని అక్రమంగా పొందినట్లు ఆరోపించారు. ఇందుకు సంబంధించిన ధృవీకరణ పత్రం నంబర్ సిఎన్‌డీ022324883530, తేదీ 04-01-2023 వివరాలను అధికారులకు సమర్పించినట్లు తెలిపారు. గతంలో కాళేశ్వరం ముక్తీశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యునిగా ప్రభుత్వం నియమించిన సమయంలో శ్యామ్ సుందర్ దేవడా తన కమ్యూనిటీని ఓసీగా పేర్కొన్నట్లు తెలిపారు. ప్రస్తుతం పొందిన బీసీ-డి కుల ధృవీకరణ పత్రం చట్టబద్ధతపై ఇదే అనుమానాలకు తావిస్తోందన్నారు. అలాగే, శ్యామ్ సుందర్ దేవడా రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన మార్వాడీ వ్యాపార వర్గానికి చెందిన వ్యక్తిగా చెన్నూర్‌లోని మార్వాడీ భవన్ కార్యకలాపాలలో నిరంతరం పాల్గొంటూ తమ కమ్యూనిటీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. అయినప్పటికీ తప్పుడు సమాచారం ఆధారంగా బీసీ-డి కమ్యూనిటీకి చెందిన వ్యక్తిగా చూపించుకొని ప్రభుత్వ ప్రయోజనాలు పొందేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తప్పుడు కుల ధృవీకరణ పత్రాలు పొందడం వల్ల నిజమైన బీసీ వర్గాలకు చెందిన అర్హులైన వారికి అన్యాయం జరుగుతోందని, రిజర్వేషన్ వ్యవస్థ అసలు ఉద్దేశ్యమే దెబ్బ తింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి సంబంధిత అధికార రికార్డులను పరిశీలించాలని, అక్రమంగా పొందిన బీసీ-డి కుల ధృవీకరణ పత్రాన్ని వెంటనే రద్దు చేయాలని, ఇందులో సంబంధం ఉన్న వారిపై చట్టపరమైన, క్రిమినల్ చర్యలు తీసుకోవాలని జిల్లా పరిపాలనను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల బీసీ జేఏసీ కన్వీనర్ వొడ్డేపల్లి మనోహర్, హైకోర్టు న్యాయవాది పొన్నం రవీందర్, అక్కల రాజన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి.అన్వేష్ బదిలీ రద్దు..?

**– ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సంప్రదింపులతో సానుకూల సంకేతాలు – సాంకేతిక తప్పిదంతోనే బదిలీ జరిగిందన్న సమాచారం**






**మంచిర్యాల, 13, మే (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి. అన్వేష్ బదిలీ ఉత్తర్వులు రద్దు కానున్నట్లు విశ్వసనీయ సమాచారం అందుతోంది. ఈ విషయంపై మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు హైదరాబాద్‌లోని మున్సిపల్ శాఖ ఉన్నత అధికారులతో ప్రత్యేకంగా సంప్రదింపులు జరిపినట్లు తెలిసింది. దీంతో ప్రస్తుతం కొనసాగుతున్న బదిలీ ఉత్తర్వులను రద్దు చేసి, జి. అన్వేష్‌ను యథావిధిగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా కొనసాగించే అవకాశాలు ఉన్నాయని చర్చ సాగుతోంది. మరో రెండు మూడు రోజుల్లో అధికారిక ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉందని సమాచారం. వాస్తవానికి ఇటీవల జరిగిన మున్సిపల్ అధికారుల బదిలీల్లో సాంకేతిక పరమైన తప్పిదం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ముఖ్య మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న గద్దే రాజును మంచిర్యాలకు బదిలీ చేయాలనే ప్రతిపాదనలో కొన్ని పరిపాలనా అంశాలు స్పష్టత లేకుండానే ఉత్తర్వులు వెలువడినట్లు సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో ఇక్కడి పరిస్థితిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా మంచిర్యాల పట్టణ అభివృద్ధి కార్యక్రమాలు, కొనసాగుతున్న మున్సిపల్ ప్రాజెక్టులను దృష్టిలో ఉంచుకుని జి. అన్వేష్‌ను కొనసాగించాలనే అభిప్రాయం బలంగా వ్యక్తమైందని సమాచారం. దీంతో బదిలీ ఉత్తర్వులపై పునర్విమర్శ చేపట్టిన ఉన్నతాధికారులు త్వరలోనే రద్దు ఉత్తర్వులు జారీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ల బదిలీల వ్యవహారం ప్రస్తుతం రాజకీయ, పరిపాలనా వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇటీవల జరిగిన బదిలీల ప్రకారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ముఖ్య మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న గద్దే రాజును మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌కు బదిలీ చేయగా, ఇక్కడ కమిషనర్‌గా కొనసాగుతున్న జి. అన్వేష్‌ను వేములవాడకు బదిలీ చేశారు. అయితే మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌కు అదనంగా అసిస్టెంట్ కమిషనర్‌ను నియమించాలని స్థానికంగా కోరుతుండగా, ప్రస్తుతం పనిచేస్తున్న కమిషనర్‌కే బదిలీ ఉత్తర్వులు రావడంతో పరిస్థితి చిక్కుముడిగా మారినట్లు తెలుస్తోంది. దాంతో ఈ అంశంపై ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు హైదరాబాద్‌లోని మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరిపి పరిస్థితిని యథాతథ స్థితికి తీసుకువచ్చేందుకు ప్రయత్నించినట్లు సమాచారం. ఇప్పటికే కొత్తగా 60 డివిజన్లతో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు కావడం, అనంతరం మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లతో కొత్త పాలకవర్గం బాధ్యతలు చేపట్టడం జరిగింది. పట్టణ ప్రజల సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల అమలులో పాలకవర్గం ముందుకు సాగుతున్న తరుణంలో కమిషనర్ల బదిలీల గోల ప్రజాప్రతినిధులకు ఒకరకంగా చికాకుగా మారినట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే విస్తీర్ణ పరంగా పెద్ద మున్సిపల్ కార్పొరేషన్‌గా ఉన్న మంచిర్యాలలో పన్నుల వసూళ్లు, సిబ్బంది నిర్వహణ, పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, పట్టణ అభివృద్ధి పనులు వంటి కీలక అంశాలు విస్తృతంగా ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్క కమిషనర్‌తోనే మొత్తం వ్యవస్థను సమర్థంగా నడపడం కష్టమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీంతో కనీసం మరో అసిస్టెంట్ కమిషనర్‌ను మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌కు నియమిస్తే పరిపాలన మరింత సులభతరం అవుతుందని పౌరులు, ప్రజాప్రతినిధుల నుంచి సూచనలు వస్తున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో జి. అన్వేష్ బదిలీ రద్దు, అదనపు అధికారుల నియామకంపై త్వరలో స్పష్టత వచ్చే అవకాశాలు ఉన్నాయని సమాచారం.

## మెగా జాబ్ మేళాపై అవగాహన సదస్సు



**నేరడిగొండ, మే 13 (ప్రజా జ్యోతి) :** అదిలాబాద్ జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఈనెల 20వ తేదీన నిర్వహించనున్న 'మెగా జాబ్ మేళా'ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఉపాధి కల్పన అధికారి మిల్కా ఆదేశాల మేరకు బుధవారం నేరడిగొండ ఎంపీడీవో కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వేదిక చిలుకూరి లక్ష్మి గార్డెన్, మావల, అదిలాబాద్. ఈనెల 20వ తేదీ. రిజిస్ట్రేషన్: జాబ్ మేళా క్యూఆర్ కోడ్ ద్వారా ఆన్లైన్లో వివరాలను నమోదు చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్యామ్ సుందర్ రెడ్డి, నోడల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ఆర్థిక అక్షరాస్యత నిపుణుడు గడ్డం నిఖిలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. మండలంలోని అర్హులైన యువతీ యువకులు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. సందేహాల కోసం సంప్రదించండి: ఏవైనా సందేహాలు ఉంటే 9666612707, 7981255978 నంబర్లకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు, అంగన్వాడీ టీచర్లు మరియు పెద్ద సంఖ్యలో నిరుద్యోగులు పాల్గొన్నారు.

## సోనాలలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అదిలాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్



**సోనాల, మే 13: (ప్రజాజ్యోతి) :** సోనాల మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మార్కుఫెడ్ వారి ఆధ్వర్యంలో పీఏసీఎస్ బోథ్ ద్వారా ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని బుధవారం అదిలాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నరసయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా జొన్న రైతులు గ్రంథాలయ చైర్మన్ నర్సయ్య ను, పిఏసిఎస్ చైర్మన్ కదం ప్రశాంత్‌లను సన్మానించారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ డైరెక్టర్ లోలపు పోశెట్టి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు సంచులు అందించాలన్నారు. సరైన సమయంలో గన్ని బ్యాగులు ఇవ్వకపోతే గన్ని బ్యాగులు రైతులు స్వయంగా తెచ్చుకుంటే ఒక్కో బ్యాగు కు 22 రూపాయలు చొప్పున ప్రభుత్వం అందిస్తుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సోనాల మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు చౌహాన్ వినోద్ సింగ్ మరియు సర్పంచులు గైక్వాడ్ శ్రీరామ్, బల్వీర్ సింగ్, మడవి రమాదేవి, డిసిసి కార్యదర్శి హరి సింగ్. సోనాల బిజెపి మండల కన్వీనర్ బోరే రవీందర్, వార్డ్ మెంబర్లు పంచాక్షరి, బోత్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అమృతరావ్ పాటిల్, బాసెట్టి సుదర్శన్, చిలుకూరి నరేందర్, మునేశ్వర్ సోమన్న, బోత్ బీసీ సెల్ అధ్యక్షులు జుంగాల భోజన్న మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

**– జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, 13, మే (ప్రజా జ్యోతి) :** రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు.

మంచిర్యాల జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్ల, నమ్నూర్, రాపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం కలెక్టర్ సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం దెబ్బతినకుండా జిల్లాలో గుర్తించిన గోదాముల్లో నిల్వ చేసి, కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు.జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు నగదు చెల్లింపులు త్వరగా పూర్తి చేయాలని అధికారు లను ఆదేశించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సజావుగా కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని సూచించారు.కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకువచ్చే ధాన్యాన్ని తప్పనిసరిగా శుభ్రపరచి, నాణ్యత ప్రమాణాలు పాటించేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి అంతరాయాలు లేకుండా, హమాలి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.రైతులు ధాన్యాన్ని ట్రాక్టర్ల ద్వారా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం ఈసారి ప్రత్యేక అవకాశం కల్పించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మిల్లుల వద్ద వరి లారీల అన్లోడింగ్ వేగవంతం చేయాలి

- రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు : కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, మే 13 (ప్రజాజ్యోతి): వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతంగా కొనసాగాలని, మిల్లుల వద్ద లారీలు ఎక్కువసేపు వేచి ఉండకుండా ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ,



ప్రభుత్వానికి వరి కొనుగోళ్లు సజావుగా నిర్వహించడం ప్రథమ ప్రాధాన్యత అని తెలిపారు. రెవెన్యూ, పోలీసు శాఖలు సమన్వయంతో కొనుగోళ్ల ప్రక్రియలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి మిల్లు వద్ద ప్రత్యేక అధికారి ఉండి లారీల అన్లోడింగ్‌ను వేగంగా పూర్తి చేయాలని, ఆలస్యం జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. మిల్లర్లు తరుగు పేరిట రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా చూడాలని, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యంలో తాలు తొలగించేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లు అవసరమైనన్ని లారీలు అందుబాటులో ఉంచాలని, హమాలీల కొరత లేకుండా తహసీల్దార్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వినోద్ కుమార్, డీసీఎస్ఓ కాశీ విశ్వనాథ్, డీఆర్‌డీఓ ఉమాదేవి, డీసీఓ రాణి, డీటీఓ మానస తదితరులు పాల్గొన్నారు.

# తెలుగోనిపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్లక్ష్యం-బాధ్యుల సస్పెన్షన్‌కు కలెక్టర్ ఆదేశాలు

గద్వాల మే 13(ప్రజా జ్యోతి ప్రతినిధి): ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అధికారుల నిర్లక్ష్యం ఏమాత్రం సహించబోమని,అలసత్వం ప్రదర్శించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హెచ్చరించారు.బుధవారం గద్వాల మండలం తెలుగోనిపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో ఇన్‌చార్జి గైర్హాజరు కావడం,మహిళా సంఘ సభ్యులు లేకపోవడం,రైతులు ఎండలో గంటల



తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితులు కనిపించడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.తూకాలు,లిఫ్టింగ్ పనులు సరైన పర్యవేక్షణ లేకుండా కొనసాగుతున్నాయని గమనించిన కలెక్టర్,రైతులకు ఇబ్బందులు కలిగితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఐకేపీ మహిళా సంఘాల స్థానంలో ఇతరులు వ్యవహారాలు నిర్వహించడం గమనించి అధికారులను తీవ్రంగా మందలించారు. మహిళా సంఘ సభ్యులే కొనుగోలు కేంద్ర నిర్వహణలో పాల్గొనాలని స్పష్టం చేశారు.రిజిస్టర్లు,ఇతర రికార్డులను గత 15 రోజులుగా సక్రమంగా నమోదు చేయకపోవడాన్ని గమనించిన కలెక్టర్ అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో సరైన నిర్వహణ లేకపోవడం,సిబ్బంది అందుబాటులో లేకపోవడం తీవ్ర నిర్లక్ష్యమని పేర్కొంటూ బాధ్యులపై సస్పెన్షన్ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రొక్యూర్మెంట్ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా ఉందని,రైతులకు ఇబ్బందులు కలిగిస్తే సహించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ పర్యటనలో పౌరసరఫరాల శాఖ మేనేజర్ విమల,గద్వాల తహసిల్దార్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పూడూరులో పోక్సో చట్టంపై న్యాయ అవగాహన కార్యక్రమం

-సురక్షిత బాల్యం సురక్షిత భవిష్యత్ పేరుతో జాగృతి పథకం నిర్వహణ

గద్వాల (ప్రజా జ్యోతి) మే 13: జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలంలోని పూడూర్ గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో బుధవారం ఉదయం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాగృతి పథకం–2025 కింద సురక్షిత బాల్యం సురక్షిత భవిష్యత్ పేరుతో పోక్సో చట్టంపై న్యాయ అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.చిన్నారుల





రక్షణ,వారి హక్కులు,పోక్సో చట్టంలోని నిబంధనలు మరియు పిల్లలపై జరిగే లైంగిక దాడుల నివారణపై గ్రామ ప్రజలు, విద్యార్థులు,తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ వి.రాజేందర్,బి.శ్రీనివాసులు ముఖ్య వక్తలుగా పాల్గొని పోక్సో చట్టంలోని ముఖ్య అంశాలను వివరించారు. చిన్నారుల రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,చట్టపరమైన చర్యలు,పిల్లలపై జరిగే వేధింపులను వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాల్సిన అవసరాన్ని వివరించారు.విద్యార్థులు భయపడకుండా తమ సమస్యలను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు లేదా అధికారులతో పంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుజ్జన్న,పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణ,గ్రామ ప్రజలు, విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.గ్రామ ప్రజలు,విద్యార్థులు చట్ట అవగాహనపై ఆసక్తిగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# ఫోక్సో కేసులో నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలి

- రేవంత్–బండి సంజయ్ చీకటి స్నేహంతో కేసు బలహీనపడింది
- బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి, మే 13 (ప్రజాజ్యోతి) : తెలంగాణను కుదిపేసిన ఫోక్సో కేసులో నిందితుడిని వెంటనే అరెస్టు చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డితో కలిసి వారి నివాసంలో మంగళవారం నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడారు. మైనర్ బాలికపై జరిగిన అఘాయిత్యం తెలంగాణ సమాజాన్ని కలిచివేసిందన్నారు. రాష్ట్ర హోంశాఖ మంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్ మధ్య ఉన్న చీకటి స్నేహం వల్లే కేసు బలహీనపడిందని ఆరోపించారు. ఫోక్సో చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాల్సిన సమయంలో పోలీసులు నోటీసులతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. నిందితుడిని కాపాడేందుకు పోలీస్ వ్యవస్థపై ప్రభావం చూపుతున్నారని ఆరోపిస్తూ, బాధిత కుటుంబంపై తీవ్ర సెక్షన్లు నమోదు చేయడం దురదృష్టకరమన్నారు. బాలిక కుటుంబాన్ని బెదిరింపులకు గురి చేశారని, సోషల్ మీడియాలో ఫోటోలు పెట్టి అవమానించారని పేర్కొన్నారు. కేసులో చట్టబద్ధంగా, నిష్పాక్షికంగా దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీ, పోలీసు ఉన్నతాధి



కారులను కోరారు. అదే విధంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, అధికారంలో ఉన్నవారు చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తే సమాజంపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. రాజ్యాంగానికి కట్టుబడి అధికారులు పని చేయాలని సూచించారు. మీడియా కూడా నైతిక విలువలను కాపాడే విధంగా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోలెమోని లక్ష్మయ్య, గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, కరుణశ్రీ సాయి కుమార్, స్వప్న భాస్కర్, సౌజన్య దిలీప్ రెడ్డి, అరుణ శ్రీనివాస్, శిరీష రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిర్లక్ష్యం అస్సలు సహించం:కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

ధరూర్ మే 13(ప్రజా జ్యోతి): ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రిజిస్టర్లు,ట్యాబ్ ఎంట్రీలు సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.బుధవారం ధరూర్ మండలం మార్లబీడు గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం





కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.కేంద్ర నిర్వహణలో పలు లోపాలు కనిపించడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించకపోవడం,ప్యాడీ లోడ్లు వెళ్లినా నమోదు చేయకపోవడం,నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం వంటి అంశాలపై అధికారులను నిలదీశారు.కేంద్రంలో రైతుల వివరాలు,వాహనాల సమాచారం,ధాన్యం రాకపోకల వివరాలు పూర్తిగా నమోదు చేయకపోవడం తీవ్ర నిర్లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు.అలాగే ప్యాడీ క్లీనర్ అందుబాటులో లేకపోవడంపై కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు.ధాన్యాన్ని శుభ్రపరచకుండా మిల్లులకు పంపితే రైతులకు నష్టం కలుగుతుందని,మిల్లర్లు అభ్యంతరం తెలిపే అవకాశం ఉందన్నారు.శుభ్రపరిచిన ధాన్యాన్నే మిల్లులకు తరలించాలని ఆదేశించారు.వ్యవసాయ శాఖ అధికారుల పనితీరుపై కూడా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.ఏఈఓలు కేవలం తేమ శాతం పరిశీలించి వెళ్లిపోవడం సరైంది కాదని,కేంద్రానికి వచ్చే,వెళ్లే ధాన్యాన్ని పర్యవేక్షించడం,రిజిస్టర్లు తనిఖీ చేయడం కూడా వారి బాధ్యతేనని స్పష్టం చేశారు.జిల్లాలో వ్యవసాయ శాఖ పర్యవేక్షణలో లోపాలు కొనసాగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ట్యాబ్ ఎంట్రీలు చేయకుండా ధాన్యం తరలించడం వల్ల రైతులకు చెల్లింపుల్లో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్న కలెక్టర్,ప్రతి లోడ్‌కు వెంటనే ట్యాబ్ ఎంట్రీలు పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా మహిళా సంఘ సభ్యులతో మాట్లాడిన కలెక్టర్ కొనుగోలు ప్రక్రియ,కేంద్ర నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు.గ్రామంలోని కొందరు రైతులు అధిక ధరల కోసం ప్రైవేటుగా ఇతర ప్రాంతాలకు ధాన్యం తరలిస్తున్న విషయాన్ని కూడా సమీక్షించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు సమర్థంగా పనిచేస్తే రైతులు బయటకు వెళ్లే పరిస్థితి ఉండదన్నారు.కొనుగోలు కేంద్రాలు పారదర్శకంగా,సమర్థవంతంగా పనిచేయాలని అధికారులకు సూచించారు.ఈ పర్యటనలో పౌరసరఫరాల శాఖ మేనేజర్ విమల, డీఏవో వీరప్ప,తహసిల్దార్ నందిని,ఏఈఓ రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యం : ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

- ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అభివృద్ధికి కీలక నిర్ణయాలు*
- ప్రతి నెల హెచ్‌డీసీ సమావేశాలు..

మహబూబ్‌నగర్, మే 13 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని అన్ని విధాలా అభివృద్ధి చేసి పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే దిశగా చర్యలు చేపడుతున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్వహించిన హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. సమావేశానికి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధ్యక్షత వహించారు. సమావేశంలో గత సమావేశ చర్యల నివేదిక, ఆసుపత్రిలో రోగులకు అవసరమైన సౌకర్యాలు, వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలు, విభాగాల వారీ అవసరాలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రతి వార్డుకు అవసరమైన పరికరాల వివరాలను హెచ్‌వోడీలు సమర్పించనున్నట్లు, వాటి ఆధారంగా అవసరమైన సదుపాయాలు కల్పించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రతి నెల తప్పనిసరిగా హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. రాబోయే రోజుల్లో ఆసుపత్రి సేవలను మరింత మెరుగుపరచడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఆశా వర్కర్ల కోసం ప్రత్యేక షెడ్‌తో పాటు అటెండెంట్ల కోసం కూడా అదనపు షెడ్ నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. యెన్నం హెల్త్ కిట్ కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు సుమారు 900 మందికి కిట్లు అందించామని తెలిపారు. ప్రసవించిన తల్లులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నగరంలోని నర్సింగ్ హోమ్స్, ప్రైవేట్ వైద్యులతో చర్చించి సుమారు 25 మహిళల ఆసుపత్రులు, 30 పిల్లల ఆసుపత్రుల్లో ఉచిత ఓపీ సేవలు అందించేందుకు హెల్త్ కార్డులు జారీ చేస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ జె. రాంమోహన్ మరియు ప్రైవేట్ వైద్యులు సహకరిస్తున్నందుకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. మహబూబ్‌నగర్ నగరంలో విద్య తర్వాత ఆరోగ్య రంగానికే అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, వచ్చే ఆరు నెలల నుంచి ఏడాది వ్యవధిలో గణనీయమైన అభివృద్ధి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. పేద కుటుంబాల నుంచి అధిక సంఖ్యలో రోగులు ఆసుపత్రికి వస్తున్నందున వారికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ ఆసుపత్రిలో ఉన్న వనరులు, నిధులను సమర్థంగా వినియోగించి రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆసుపత్రికి ఎంతో నమ్మకంతో వచ్చే ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టాలని అన్నారు. సూపరింటెండెంట్ రెగ్యులర్‌గా మానిటరింగ్ చేయాలని, వైద్యులు అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు.







సమావేశంలో ఆసుపత్రి కమిటీ నిధులతో ఫిజియోథెరపిస్ట్, బయోమెడికల్ ఇంజనీర్ నియామకానికి ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. వచ్చే నెలలో మళ్లీ సమావేశం నిర్వహించి అభివృద్ధి పనులను సమీక్షించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంగ అజ్మీర, ఇంచార్జి డీఎంహెచ్‌వో డాక్టర్ శశికాంత్, కార్పొరేటర్ సల్మాన్, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు డాక్టర్ జె. రాంమోహన్, డాక్టర్ సామ్యుల్, బెజ్జుగం రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

- జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక

నారాయణపేట ప్రతినిధి మే 13 ప్రజా జ్యోతి పారిశుద్ధ్యం, తాగునీటికి అధిక ప్రాధాన్యత ఇచ్చి పుర వార్డులను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా బుధవారం ఉదయం కలెక్టర్ జిల్లా కేంద్ర మున్సిపాలిటీ లోని ఆరో వార్డులో కొనసాగుతున్న పారిశుద్ధ్య స్పెషల్ డ్రైవ్ ను చైర్ పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్ తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వార్డు పరిధిలో గల బీసీ కాలనీ లో పర్యటించిన కలెక్టర్ అక్కడి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డు వాసుల సమస్యలపై ఆమె సానుకూలంగా స్పందించారు. తమకు మరుగుదొడ్లు లేవని పలువురు మహిళలు కలెక్టర్ కు విన్నవించడంతో స్పందించిన ఆమె స్వచ్ఛ భరత్ మిషన్ ద్వారా మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించి అనుమతి తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ మంజుల, కమిషనర్ శంకర్, ఇంజినీర్, మున్సిపాలిటీ కి చెందిన జవాన్లు, నీటి సరఫరా,



ఎలక్ట్రికల్, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి

- సంక్షేమ పథకాలతో ప్రజల్లో కాంగ్రెస్‌కు ఆదరణ
- కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణలో ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి, మే 13 (ప్రజాజ్యోతి): కాంగ్రెస్ సంక్షేమ పథకాలతో ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని, పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలనీ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పిలుపునిచ్చారు. వనపర్తి పట్టణ పరిధిలోని 12వ వార్డు



రాజనగర్‌లో బుధవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి ఇంటికీ చేరుతున్నాయని, దీంతో గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతోందన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం పెంచుకుంటూ ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నక్కరాణి రాజు, పట్టణ మరియు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దమజ్ఞాపూర్ ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ఆదేశం

మహబూబ్‌నగర్, మే 13 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : దమజ్ఞాపూర్ గ్రామానికి చెందిన ప్రమాద బాధితులను దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు. ఆయనతో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ పాల్గొని క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు



కున్నారు. వివాహ వేడుకకు వెళ్లి తిరిగి వస్తుండగా భారీ వర్షం, తుఫాన్ కారణంగా వాహనం అదుపుతప్పి ఘోర ప్రమాదానికి గురైనట్లు తెలిసింది. ఈ ప్రమాదంలో ఒక చిన్నారి మృతి చెందడం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. పలువురు గాయపడగా వారికి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి క్షతగాత్రులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. పరిస్థితి విషమంగా ఉన్న చిన్నారితో పాటు ఇతర గాయపడిన వారికి కూడా అత్యాధునిక వైద్య సదుపాయాలు కల్పించాలని సూచించారు. బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మరణించిన చిన్నారి ఆత్మకు శాంతి చేకూరాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# బడి మనదే... బాధ్యత మనదే

-సర్పంచుల సదస్సులో డీఈఓ గోవిందరాజులు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 13 (ప్రజా జ్యోతి): ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు స్థానిక ప్రజాప్రతినిధులే పునాది అని గౌరవ జిల్లా విద్యాశాఖ అధికారి డీఈఓ గోవిందరాజులు ఉద్ఘాటించారు. బుధవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే (ఐలిన్) స్కూల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యకరణలో భాగంగా విద్యాశాఖలో అమలవుతున్న కార్యక్రమాలపై జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సర్పంచులు కౌన్సిలర్లకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సదస్సును ఉద్దేశించి డీఈఓ మాట్లాడుతూ గ్రామంలో దేవాలయం ఎంత పవిత్రమైనదో, బడి కూడా అంతే పవిత్రమైనది. గ్రామానికి సర్పంచ్ ప్రథమ పౌరుడు మాత్రమే కాదు, ఆ ఊరి పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే సంరక్షకుడు కూడా" అని పేర్కొన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనలో సర్పంచుల పాత్రను కొనియాడుతూ, ప్రతి పాఠశాల అద్దంలా మెరిసేలా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. బడి మనదే.. బాధ్యత మనదే" అనే నినాదం కేవలం మాటలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో అమలు కావాలని పిలుపునిచ్చారు. మా ఊరి బడిని మేమే బాగు చేసుకుంటాం రేపటి పిల్లల బంగారు భవిష్యత్తుకు మేమే బాటలు వేస్తాం అని సర్పంచులు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. సభ ఆద్యాంతం ఎంతో ఉత్సాహంగా, అర్థవంతమైన చర్చలతో సాగింది. సర్పంచులు తమ సందేహాలను నివృత్తి చేసుకుంటూ, తమ గ్రామాల్లోని పాఠశాలల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. విద్యాశాఖ అధికారులు, సర్పంచుల మధ్య జరిగిన ఈ సమన్వయ సదస్సు జిల్లా విద్యా రంగంలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలికింది.రేపటి తరం బంగారు భవిష్యత్తు మన చేతుల్లోనే ఉందని, ప్రతి సర్పంచ్ ఒక విద్యా యోధుడిలా మారి ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు నిజాముద్దీన్,కాజా అమృద్దీన్,గణేష్ సింగ్,మాధవి,రామ్ రెడ్డి సార్,కిషోర్ సార్ జనార్దన్ రెడ్డి,రాఘవేంద్ర రామ్మోహన్, వీరేష్, నాజియా, శివశంకర్ అశోక్, శేఖర్, శివరాజ్, అజయ్, అమిన్ రెడ్డి వివిధ పంచాయతీల సర్పంచులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## బడిబాట ర్యాలీతో ప్రభుత్వ పాఠశాలల్లో చేరికలకు పిలుపు



**పర్వతగిరి, మే 14 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండల కేంద్రంలో విద్యా వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన బడిబాట కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా జెడ్పిహెచ్ఎస్ పర్వతగిరి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కందుకూరి నవీన్ కుమార్ మాట్లాడుతూ, పర్వతగిరి, పరిసర గ్రామాల ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యతను ఉపాధ్యాయులు తీసుకుంటారని హామీ ఇచ్చారు. పేద, మధ్యతరగతి కుటుంబాలు ప్రైవేట్ పాఠశాలల పేరుతో అనవసర ఖర్చులు తగ్గించుకోవాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరంనుంచి ప్రభుత్వం ప్రతి విద్యార్థికి 9 వస్తువులతో కూడిన ఉచిత విద్యా కిట్ అందజేస్తోందని, ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సీనియర్ ఉపాధ్యాయులు పాక రమేష్ బాబు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు దీటుగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ నాజియా సల్మా మాట్లాడుతూ, తల్లిదండ్రులు లేని బాలికలను కస్తూర్బా గాంధీ బాలికల విద్యా నిలయం, పర్వతగిరిలో చేర్పించాలని కోరారు. ఇంటర్ స్థాయిలో కూడా బాలికలకు అడ్మిషన్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ బడిబాట కార్యక్రమంలో ఇరు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొని ర్యాలీ నిర్వహించారు.

## ప్రతి చిన్నారి బడిలో చేరాలని లక్ష్యంతో బడిబాట



**ఎల్కతుర్తి మే 14 (ప్రజా జ్యోతి) :** ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం విద్య వారోత్సవాల్లో భాగంగా ప్రొపెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ఎల్కతుర్తి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. భావు పేట్ తిమ్మాపూర్, ఎల్కతుర్తి దామెర గ్రామాల్లో నిర్వహించిన బడిబాట ర్యాలీలు ప్రజలను ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహిస్తూ ప్రతి చిన్నారి బడిలో చేరాలి"ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య వంటి నినాదాలతో అవగాహన కల్పించారు. గ్రామాల్లో ఇంటింటికి తిరిగి తల్లిదండ్రులను కలిసి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ బత్తిని రవీందర్ గౌడ్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యార్థుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ప్రభుత్వ ప్రమాణాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రతి విద్యార్థి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. బావు పేట్ పాఠశాల సముదాయం ప్రధానోపాధ్యాయులు ఎల్. మనోహర్ నాయక్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మధ్యమ బోధన, డిజిటల్ తరగతులు మధ్యాహ్న భోజనం ఉచిత పాఠ్యపుస్తకాలు యూనిఫారాలు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. చదువుకు దూరంగా ఉన్న పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేశ్వరయ్య చారి, శ్రీధర్, సునీత, మర్రి రవికుమార్, పంచాయితీ సెక్రటరీ శ్రీనివాస్, కారోబార్ మొగిలయ్య, గ్రామ ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె దవాఖానపై సర్పంచ్ ఆకస్మిక తనిఖీ



**పర్వతగిరి, మే 14 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండలంలోని చింతనెక్కొండ పల్లె దవాఖాన సిబ్బంది సమయపాలన పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ ఇటీవల పత్రికల్లో వచ్చిన వార్తల నేపథ్యంలో గ్రామ సర్పంచ్ గాడుదుల రమేష్ యాదవ్, ఉప సర్పంచ్ పేరాల కవిత-దేవేందర్ రావు పల్లె దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు వైద్యురాలు నవ్య కృష్ణ, ఏఎన్ఎం రజిత, ఆశా వర్కర్లకు సమయపాలన తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పల్లె దవాఖానను సాయంత్రం వరకు తెరిచి ఉంచి చికిత్స కోసం వచ్చే గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ సమయపాలన పాటించకపోతే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలో గ్రామ ప్రజాప్రతినిధులు చలపతిరావు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన వ్యవసాయ కార్మిక సంఘం 10వ మహాసభ



**మరిపెడ,మే14(ప్రజాజ్యోతి) :** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండపుడి గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం 10వ మహాసభ ఘనంగా ముగిసింది. మాజీ మండల ప్రధాన కార్యదర్శి గుండగాని మధుసూదన్ అధ్యక్షతన నిర్వహించిన ఈ మహాసభకు జిల్లా ప్రధాన కార్యదర్శి అలవాల వీరయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా మండలంలోని గిరిపురం, బాబూజీగూడెం, తానంచర్ల, ఎల్లంపేట,అబ్బాయిపాలెం తదితర గ్రామాలు,తండాల్లో కూలీల హక్కుల కోసం సంఘం పోరాడి కూలీ రేట్లను గణనీయంగా పెంచిందన్నారు. పేదరిక నిర్మూలన జరిగే వరకు కూలీ,భూమి, ఉపాధి హక్కుల కోసం పోరాటాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. పేదల అభ్యున్నతి కోసం రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని కోరారు. ఈ మహాసభలో కొత్త మండల కమిటీని ఎన్నుకోగా అధ్యక్షుడిగా బాణాల రాజయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎండి ఇమామ్ సాబ్,ఉపాధ్యక్షులుగా భయ్యా నీరజ, తాళ్ల ఎల్లమ్మ,కోశాధికారిగా పూలేపాక నవీన్ ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా యామిని నారాయణ, సత్యం,బోడపట్ల లచ్చుమ్మ,వడ్లకొండ ఉప్పలయ్యలను ఎన్నుకున్నారు. ఇక భవిష్యత్తు అవసరాల దృష్ట్యా ఇప్పటివరకు మండల ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన గుండగాని మధుసూదన్‌ను సంఘ బాధ్యతల నుంచి రిలీవ్ చేసినట్లు అలవాల వీరయ్య తెలిపారు. ఈకార్యక్రమంలో తాడికొండ అనంతచారి,తూము విజయ్,వీరారం గ్రామ సీనియర్ నాయకులు సత్యం,సీతా వెంకన్న,అలీ శ్రీనివాస్ రెడ్డి,ఎస్కే అమీనా,వడ్లకొండ తిరుపమ్మ తదితరులు పాల్గొన్నారు. మహాసభ విజయవంతం కావడంతో సంఘ నాయకులు,కూలీలు ఉత్సాహం వ్యక్తం చేశారు.

## రైతుల గోడు విన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**మార్క్‌ఫెడ్ జీఎంతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి ఆదేశాలు**



**పర్వతగిరి, మే 14 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండలం దౌలత్‌నగర్ గ్రామంలో రైతుల సమస్యలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో, అటుగా వెళ్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వాహనాన్ని రైతులు అడ్డుకుని తమ గోడును వెళ్లబోసుకున్నారు. బస్తాల కొరత, లారీల సమస్య, కొనుగోలు కేంద్రాల నిర్లక్ష్యం కారణంగా మొక్కజొన్న, వరి విక్రయాల్లో ఎదురవుతున్న ఇబ్బందులను రైతులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. రైతుల సమస్యలను విన్న వెంటనే స్పందించిన ఎర్రబెల్లి దయాకర్ రావు మార్క్‌ఫెడ్ జీఎంతో ఫోన్‌లో మాట్లాడి రైతులకు తక్షణ సహాయం అందించాలని, కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ, ఎన్నడూ లేని విధంగా రైతులను ఇబ్బందులకు గురిచేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి తగదు. ప్రభుత్వం మెడలు వంచైనా రైతుల పక్షాన ఉద్యమిస్తాం. ప్రతి గింజ కొనేవరకు పోరాటం కొనసాగిస్తాం అని హెచ్చరించారు. ఎర్రటి ఎండలో రైతులు పడుతున్న కష్టాలు సీఎం రేవంత్ రెడ్డికి కనిపించడం లేదా? బోగస్ మాటలు, చిల్లర రాజకీయాలు మానుకుని రైతుల మొక్కజొన్న, వరి కొనుగోళ్లపై దృష్టి పెట్టాలి అని మండిపడ్డారు. బస్తాల కొరతతో మొక్కజొన్న కొనుగోళ్లు సక్రమంగా జరగక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రైతులకు విత్తనాలు, ఎరువులు కూడా సకాలంలో అందించలేకపోతున్నారని విమర్శించారు. రైతుబంధు సకాలంలో ఇవ్వక పోగా, పండిన పంటను మద్దతు ధరకు కొనుగోలు చేయడంలో కూడా ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. వారం రోజులుగా కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు కాస్తూ కన్నీళ్లు పెడుతున్నారని, ప్రభుత్వం ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 11 లక్షల ఎకరాల్లో మక్కజొన్న పండినా సగం కొనుగోలు కేంద్రాలు కూడా ప్రారంభం కాలేదని, ప్రారంభమైన కేంద్రాల్లో లారీలు, బస్తాలు లేక రైతులు అవస్థలు పడుతున్నారని తెలిపారు. మద్దతు ధర రూ.2400 ఉండగా, రైతులు రూ.1600 నుంచి రూ.1800కే పంట అమ్ముకోవాల్సిన దుస్థితి నెలకొందని, రైతులు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు వెళ్లి తక్కువ ధరకే పంట విక్రయించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం మక్కజొన్న కొనుగోళ్లు వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ఎం.మనోజ్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, ఏఎంసీ వైస్ చైర్మన్ ఏడుదొడ్ల జీతేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు బొట్ల మధు, మండల గ్రామ నాయకులు, యూత్, సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం అట్టర్ ఫ్లాప్

- నీట్ పేపర్ లీకేజ్ పై యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన
- పీఎం మోడీ దిష్టిబొమ్మ దగ్ధం
- జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్
- అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్

**నర్సంపేట మే 14 (ప్రజాజ్యోతి) :** నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు నేడు నర్సంపేట పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద నీట్ యూజీ-2026 పరీక్ష ప్రశ్నాపత్రం లీకేజీపై నర్సంపేట నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ ఆధ్వర్యంలో నీట్ పరీక్ష లీకేజీని నిరసిస్తూ పెద్ద సంఖ్యలో యూత్ కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్,నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ ఈ సందర్భంగా మాట్లాడుతూ నీట్ యూజీ-2026 నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం అట్టర్‌ఫ్లాప్ అయిందని విమర్శించారు నీట్ లీకేజీకి బాధ్యత వహిస్తూ వెంటనే కేంద్ర మానవ వనరులశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఎన్టీఏ డైరెక్టర్ జనరల్ అభిషేక్‌సింగ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షా పత్రం లీకేజీతో దేశంలోని దాదాపు 23లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనం అయిందని ఆవేదన వ్యక్తంచేశారు, లీకేజీ వ్యవహారంలో ఎన్టీఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నదని ఆరోపించారు, 2021, 2024ల్లో జరిగిన లీకేజీల నుంచి గుణపాఠం నేర్చుకోలేదని మండిపడ్డారు బీజేపీ పాలిత రాష్ట్రాలు పేపర్ లీకేజీలకు కేరాఫ్‌గా మారాయని ధ్వజమెత్తారు ఇప్పటికైనా లీకేజీ సూత్రధారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, లేకుంటే యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ములుకల మనీష్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ బొంత రంజిత్, ఖానాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలగందుల రాజు, నల్లబెల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు పున్నం రాజు, గద్ద అఖిల్, కొమ్ము వినయ్, కాట అఖిల్, దేవోజు హేమంత్, మెరుగు శ్రీకాంత్, దేశి సాయి పటేల్, భూక్య సుధీర్ రాథోడ్, కొత్తగట్టు ప్రశాంత్, పడిదల సాకేత్ రావు, చీకటి శివమణి, కీసరి భార్గవ్, కేశెట్టి పవన్, గోల్కొండ వంశీ, సాయి, చేరుపెల్లి అభినవ్, బాణాల శాండు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు

**కొనుగోళ్లు పూర్తి అయ్యేవరకు అధికారులు క్షేత్ర స్థాయిలో ఉండాలి : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**జనగామ జిల్లా ప్రతినిధి, మే 14 (ప్రజాజ్యోతి) :** జిల్లాలో ఏర్పాటు చేసిన అన్ని కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం కావాలని, ప్రతీ అధికారి రోజుకి పది కేంద్రాలని సందర్శించి కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగేలా పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. గురువారం రఘునాథ్ పల్లి మండలం ఖిలా షాపురం ఎర్రగట్టు తండా, మేకల గట్టు న నర్మెట్ట మండలం నర్మెట్ట గ్రామం, వెల్దండా, జనగాం మండలం వెంకిర్యాల లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.ఆకస్మికంగా సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇప్పటివరకు ఎంత ధాన్యాం వచ్చింది, ఎంత కొనుగోలు చేశారు , ఎంత మంది హమాలీలు ఉన్నారు, సరిపడా గన్ని బ్యాగ్ లు, టార్పాలీన్ లు ఉన్నాయా, లారీలు వచ్చాయా లేదా, లోడింగ్ కి ఎంత టైం తీసుకుంటున్నారు, ట్యాబ్ ఎంట్రీ ఎలా చేస్తున్నారు అని తదితర వివరాలను కలెక్టర్ కేంద్ర నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తేమ శాతం రాగానే ఎలాంటి ఆలస్యం లేకుండా కొనుగోలు అవ్వాలని ప్రతీ కేంద్రంకి ఒక ట్రక్ ని కేటాయించడం జరిగిందని, సరిపడా హమాలీలను పెట్టుకొని కొనుగోలు అయిన ధాన్యాన్ని ట్యాగ్ చేసిన మిల్లులకు తరలించాలన్నారు. మిల్‌కి వెళ్లే ట్రక్‌లో కేంద్రానికి సంబంధించిన ఒకరిని కూడా పంపించి.అక్కడ ధాన్యం త్వరగా అన్ లోడ్ అయ్యేలా చూసుకోవాలన్నారు. ఓపిఎంఎస్‌లో ఎప్పటికప్పుడు కొనుగోలు వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. ప్రతీ సెంటర్ నిర్వాహకులు, ఏపీఎం, సీసీ లు బాధ్యతయుతంగా పని చేసి ధాన్యాం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. కొనుగోలు, రవాణా అంశాలలో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారి మీద కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. సివిల్ సప్లై, కోఆపరేటివ్, వ్యవసాయ, రవాణా తదితర శాఖల అధికారులు ప్రతీ రోజూ కనీసం 10 సెంటర్ లను సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా పర్యవేక్షించాలన్నారు.

## అవసరం మేరకే రసాయనాలు వాడి నెల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

- తక్కువ యూరియా వాడి సాగు ఖర్చు తగ్గించుకోవాలి
- మార్కెట్లో డిమాండ్ ఉన్న వంగడాలను వాడి అధిక దిగుబడులు సాధించాలి
- వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ వెంకన్న, భార్గవి






**రాయపర్తి మే 14 ప్రజాజ్యోతి :** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా రాయపర్తి మండలంలోని తిరుమలాయ పల్లి గ్రామంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, వరంగల్ వారి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ అనుబంధంతో రైతులకి అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. మొదటిగా శాస్త్రవేత్తలు రైతులకి ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాలను వివరించారు. రైతులు తక్కువ యూరియా వాడి సాగు ఖర్చు తగ్గించడం, అవసరం మేరకు రసాయనాలను వినియోగించి నేల ఆరోగ్యం కాపాడడం, పంట మార్పిడిని పాటించి సుస్థిర ఆదాయాన్ని పొందడం, సాగు నీటిని ఆదా చేయడం, మార్కెట్లో గిరాకీ ఉన్న వరి రకాలను పండించి అధికాదాయాన్ని ఆర్జించడం, సేంద్రియ పద్ధతులను పాటించి ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఆస్వాదించడం వంటి అంశాలని చర్చించారు. ఈ కార్యక్రమంలో శ్రీ బాబు, సర్పంచ్, కేశవాపూర్ మాట్లా డుతూ విశ్వవిద్యాలయం వారు ఏర్పాటు చేసిన ఈ రైతు ముంగిట్లో శాస్త్ర వేత్తల కార్యక్రమం గ్రామ రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. విశ్వ విద్యాలయం వారు రూపొందించిన నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు అవలంబిస్తూ సాగు ఖర్చులను తగ్గించుకొని అధిక దిగుబడులు పొందాలని తెలియజేశారు. డా.వి.వెంకన్న, శాస్త్రవేత్త, వానకాలానికి అనువైన వరి రకాలైన కూనారం 1638, వరంగల్ సిద్ధి, రాజేంద్రనగర్ నుంచి విడుదలైన =చీ= 15048 రకాల గురించి తెలియజేశారు. మొక్కజొన్న లో ఎందు తెగులు తట్టుకొని రకాలు తెలియజేశారు. అలాగే నేల ఆరోగ్య పరిరక్షణ గురించి వివరిస్తూ అధిక రసానిక ఎరువుల వాడకాన్ని తగ్గించాలని మరియు సేంద్రియ ఎరువుల వాడకం వలన పంటలకు ఉపయోగపడే సూక్ష్మజీవుల సంఖ్య పెరిగి నేలలో కర్బన శాతం పెరుగుతుందని తెలియజేశారు మరియు వరికి ముందు పచ్చి రొట్ట ఎరువులు సాగు చేసి భూమిలో కలియదున్నడం వల్ల పంటలో వేసే యూరియా శాతాన్ని తగ్గించుకోవచ్చని అన్నారు మరియు భూసార పరీక్షల ఆవశ్యకత భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వేయడం యొక్క ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. పత్తిలో సమగ్ర సస్య రక్షణ చర్యల గురించి వివరించడం జరిగింది. డా.జె.భార్గవి, శాస్త్రవేత్త, రైతులకు అందు బాటులో ఉన్న వివిధ సమాచార సాధనాలైన ప్రొఫెసర్ జయశంకర్ వ్యవ సాయ విశ్వవిద్యాలయం యూట్యూబ్ ఛానల్, వ్యవసాయ మాసపత్రిక మరియు కిసాన్ సారథి ద్వారా రైతులకు అందిస్తున్న సమాచార సేవలను గురించి రైతులకి వివరించారు. పి.సారంగం, కన్సల్టెంట్ జాతీయ అహార భద్రత మిషన్, ఉమ్మడి వరంగల్ జిల్లా వారు జాతీయహార భద్రత మిషనులో చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించారు. అదేవిధంగా భూసార పరీక్ష, నేల ఆరోగ్యము, సమగ్ర ఎరువుల యాజమాన్య పద్ధతులు వివరిం చినారు. వీరభద్రం, మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వ్యవ సాయ శాఖ ద్వారా అందిస్తున్న స్కీములు గురించి వివరించడం జరిగింది. అలాగే విశ్వవిద్యాలయం ద్వారా రూపొందించబడినటువంటి కొత్త రకాలను సాగు చేయాలని మరియు శాస్త్రవేత్తలు తెలియజేస్తున్న సాంకేతిక విషయాలను అవలంబించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ అధికారులు సూచనలు సలహాలు పాటించి అధిక దిగుబడులు పొందాలని కోరినారు. ఈ కార్యక్రమంలో బాబు గారు, గ్రామ సర్పంచ్, వీరభద్రం,మండల వ్యవసాయ అధికారి, రాయపర్తి మాజీ ఎంపీపీ అనిమి రెడ్డ పి.సారంగం, ఎన్ఎఫ్ఎస్ఎన్ ఎం. ఏఈవో కావ్య, విద్యార్థులు, గ్రామ అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు

**ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన హసన్‌పర్తి సీఐ**



**హసన్‌పర్తి, మే 14(ప్రజాజ్యోతి):** హసన్‌పర్తి సీఐ ఆకునూరి మహేందర్ గురువారం మండలంలోని మడిపల్లి గ్రామ సహకార కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. రైతులతో మాట్లాడి ధాన్యం తూకం, నాణ్యత పరిశీలన, చెల్లింపుల ప్రక్రియపై వివరాలు తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోళ్లు పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, ధాన్యం నిల్వ, రవాణా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. రైతుల సమస్యలను ఓర్పుతో విని వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కేంద్ర సిబ్బందికి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, రైతులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సీఐ మహేందర్ తెలిపారు.

## నూతన గృహ ప్రవేశ వేడుకలో పాల్గొన్న గ్రామ ప్రముఖులు



**పర్వతగిరి, మే 14 (ప్రజాజ్యోతి) :** మండలంలోని దౌలత్ నగర్ గ్రామానికి చెందిన వద్ది రాణి, రాజు దంపతుల నూతన గృహ ప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దౌలత్ నగర్ గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కత్తుల వెంకన్న, గ్రామ ఉప సర్పంచ్ చీమల సురేందర్, ఐనవోలు దేవస్థాన ధర్మకర్త బందెల వెంకన్న, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు కత్తుల శ్రీశైలం, సభ్యులు బర్ల స్వామి తదితరులు హాజరై నూతన గృహ యజమానులను అభినందించారు. ఈ సందర్భంగా వారు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, కొత్త ఇంటిలో ఆనందం, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

## జంగాలపల్లిలో ఘనంగా "బడిబాట" కార్యక్రమం



**ములుగు మే 14 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా జంగాలపల్లి గ్రామంలో '99 రోజుల ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక'లో భాగంగా గురువారం ఉపాధి హామీ పథకం పనుల వద్ద "బడిబాట" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సామల శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను వివరించి, ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందేలా కృషి చేస్తామని కోరారు. ప్రభుత్వ పాఠశాలే మేలు,గ్రామంలోని పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపకుండా, అన్ని సౌకర్యాలు కలిగిన ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు.

నాణ్యమైన విద్య -- మెరుగైన భవిష్యత్ ఉంటుందని ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బోధనతో పాటు మౌలిక వసతులు, మధ్యాహ్న భోజనం, పుస్తకాలు, యూనిఫాంలు వంటి సదుపాయాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. పిల్లల భవిష్యత్తు కోసం ప్రతి తల్లిదండ్రి విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముడుతనపల్లి మోహన్, ఉప సర్పంచ్ చింతల మానస - కిషోర్, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జనగణన ప్రక్రియలో అందరూ భాగస్వాములు కావాలి

**: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**జనగామ జిల్లా ఘట్కూరు మే 14 (ప్రజాజ్యోతి) :** జనగణన 2027లో భాగంగా సమగ్ర, ఖచ్చితమైన గణాంకాల రూపకల్పనలో జనగణన కీలకమని, జనాభా గణన, గృహ బాబితా కార్యక్రమానికి ప్రజలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. గురువారం నర్మెట్టలో క్షేత్రస్థాయిలో కలెక్టర్ పర్యటించి, ఇంటింటి సర్వే ప్రక్రియను కలెక్టర్ స్వయంగా పర్యవేక్షించారు. ఎన్యుమరేటర్లకు ప్రజలు ఖచ్చితమైన వివరాలను అందించాలని సూచించారు. సేకరించిన వివరాలన్నీ గోప్యంగా ఉంటాయాని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. అనుభవజ్ఞులైన సిబ్బందిని జనగణన సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లుగా నియమించి వారికి అవసరమైన శిక్షణ అందించడం జరిగిందన్నారు జనగణన ప్రక్రియ చాలా ముఖ్యమైనదని, జనగణనలో భాగస్వామ్యులు అయ్యే బాధ్యత ప్రతీ ఒక్కరికీ ఉందన్నారు. ఈ నెల 11 నుండి జూన్ 9 వరకు జరిగే ఇండ్ల గణన సర్వేను పారదర్శకంగా, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఎన్యూమరేటర్లకు కలెక్టర్ తెలిపారు.

## చిన్నారులను పుస్తకాలకు దగ్గర చేయండి... సెల్ ఫోన్ లకు దూరం చేయండి !

- ఎంపిక చేసిన పది మంది విజేతలకు ఒక్కొక్కరికి రూ.2500 నగదు బహుమతి
- పోటీలో ఎలాంటి రుసుములు లేవు
- గ్రంథాలయం చైర్మన్ కోమటి మచ్చ గిరి

మోత్కూరు, మే 12 (ప్రజా జ్యోతి): వేసవి సెలవుల్లో చిన్నారులను సెల్ ఫోన్ లకు దూరం చేయండి... గ్రంథాలయాలకు దగ్గర చేయండి అని మోత్కూరు శాఖ గ్రంథాలయం చైర్మన్ కోమటి మత్స్యగిరి చిన్నారుల తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ



వేసవి సెలవుల్లో తల్లి దండ్రులు తమ పిల్లల్ని సెల్ ఫోన్ కు దూరం చేసి గ్రంథాలయంలో గడిపేలా చొరవ చూపాలని కోరారు.
ఉదయం 8:00 నుండి 11:00 గంటలకు వరకు, సాయంత్రం 3:00 గంటల నుండి 6:00 గంటల వరకు విద్యార్థులు గ్రంథాలయంలో గడపాలన్నారు. ఎక్కువ రోజులు గ్రంథాలయంలో పుస్తక పఠనంలో పాల్గొన్న 10 మంది విజేతలకు రూ. 2500 /- నగదుతో సత్కరిస్తమన్నారు. విద్యార్థులు అధిక సంఖ్య లో పాల్గొని విజేతలు గా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఎలాంటి ప్రవేశ రుసుము లేదన్నారు. ప్రముఖులతో ప్రేరణ తరగతులు నిర్వహిస్తామన్నారు.

## పెయింటింగ్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

మోత్కూరు, మే 14 (ప్రజా జ్యోతి): మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్ కాలనీకి చెందిన కూరెళ్ల రమేష్, (రంగా) ఇటీవల ఆకస్మికంగా మృతి చెందాడు. గురువారం దశ దిన కర్మ సందర్భంగా కుటుంబానికి మోత్కూర్ పెయింటింగ్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం 10,000



రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేశారు.
ఈ కార్యక్రమంలో మోత్కూర్ పెయింటింగ్ యూనియన్ అధ్యక్షులు కూరెళ్ళ కృష్ణ , పెయింటర్స్ బూడిద మల్లేష్,
కూరెళ్ళ రమేష్, కూరెళ్ల సామెలు, కూరెళ్ళ వెంకటేష్ కూరెళ్ల ప్రశాంత్, టీంకు, కూరెళ్ళ మహేష్ , పల్లె నవీన్, నల్ల సాగర్, మెంట నవీన్ , కూరెళ్ళ కళ్యాణ్, వస్తుప్పల వినోద్, చెడిపెల్లి అజేయ్, కూరెళ్ళ సందీప్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం

తుంగతుర్తి, మే 14,(ప్రజా జ్యోతి): నీట్ ప్రశ్నపత్రాల లీకేజీని ఖండిస్తూ మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డుపై యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కోరుకొప్పుల నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మను గురువారం దహనం చేశారు. దేశవ్యాప్తంగా 22 లక్షల మంది విద్యార్థుల జీవితాలను అనిశ్చితిలోకి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం నెట్టిందని విమర్శించారు. నీట్ ప్రశ్నపత్రాల లీకేజీకి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ కొండ రాజు, యువజన కాంగ్రెస్ వివిధ మండలాల అధ్యక్షులు సృజన్, ఎల్లేష్, పసుల



అశోక్, వాలీ, జిల్లా యువజన నాయకులు సుదగాని శివ, కౌశిక్ గౌడ్, పట్టణ అధ్యక్షులు రాంబాబు, శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ నాయకులు అక్బర్ షేక్ , బొలక సైదులు, అక్కినపల్లి నరేష్, నవీన్, వంశీ, లింగస్వామి, సురేష్ కమటం సాయి, కొంపల్లి సాయి, అక్రమ్, మురళి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చదివించాలి

మర్రిగూడ, మే 14(ప్రజాజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలను పెంచే లక్ష్యంతో ఉపాధ్యాయులు ప్రో,,జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని గురువారం రోజు విస్తృతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రూప్ సింగ్,ఉపాధ్యాయులు గ్రామంలో పర్యటిస్తూ తల్లిదండ్రులను కలుసుకుని పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వీరమళ్ళ శిరీషలోకేష్ గౌడ్ ఉపాధ్యాయులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న ఉచిత విద్య, పుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలను వివరించారు. అలాగే పాఠశాలల్లో అమలు చేస్తున్న ఇంగ్లీష్ మీడియం, డిజిటల్ తరగతులు, మెరుగైన బోధన విధానాల గురించి తల్లిదండ్రులకు వివరించారు.గ్రామాల్లో నిర్వహిస్తున్న ఈ ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తున్నట్లు సర్పంచ్, ఉపాధ్యాయులు తెలిపారు.ఉపాధ్యాయులు బాలరాజు,కృష్ణ,శోభ, నాగేంద్రమ్మ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించండి సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి

భువనగిరి,రూరల్ మే 14 భువనగిరి మండలం బిఎన్ తిమ్మాపురం,గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా ప్రవేశ పెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బడిబాట కార్య క్రమం,విద్యార్థుల తో కలిసి ఉపాధ్యా యులు గ్రామంలో ర్యాలీ తీసి గ్రామ సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ,పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు,మరియు ఉచిత నోట్ బుక్స్ అందించి నాణ్యమైన,మధ్యాన్న భోజనం అందించి అనేక రకాలైన సదుపాయాలు కల్పిస్తుం దని, ప్రభుత్వ పాఠశాలలో మంచి విద్యను అందించే అనుభవజ్ఞులై,ఉపాధ్యా యులు ఉంటారని కావున ప్రతి,ఒక్క తల్లి తండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. విద్యార్థులందరు మంచిగా చదువుకొని తమ తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకువచ్చి,జీవితంలో ఉన్నత స్థానంలో స్థిరపడాలని కోరారు.పదవ తరగతి లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. పాఠశాల ప్రధానో పాధ్యా యులు రచ్చ మల్లికార్జున్ మాట్లాడుతూ సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి తమ సొంత నిధులతో పదవ తరగతిలో 500,పైన మార్కులు సాధించి మంచి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అద్భుతమైన జ్ఞాపికను అందించి,నగదు బహుమతులను అందజే శారని,మరియు ప్రతి



స్వాతంత్ర,గణతంత్ర దినోత్సవం వేడుకలో వారి సొంత నిధులతో విద్యా ర్థులకు బహుమతులు అందజేస్తున్నారని వారికి మా పాఠశాల యాజమాన్యం తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.ప్రభుత్వం కలిపిస్తున్న డిజిటల్ విద్యని, ఉన్నతమైన విద్యని తల్లి తండ్రులు అందరూ గుర్తించి ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లలని చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను కాపాడు కోవాలని సర్పంచ్ ను కోరారు ఉపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పిన్నం శ్రీశైలం,మాజీ ఎంపిటిసి ఉడుత శారద ఆంజనేయులు పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్,ఏ ఎం సి చైర్మన్ కవిత,ఉపాధ్యాయులు ఎస్ యాదగిరి,ఏ రమేష్,ఎస్ రత్నజ,ఎం వెంకటేశ్వర్లు,కె విజయ్ కుమార్,సి హెచ్ సుప్రజ,డి రమేష్,కె ఉపేందర్, ఫాతిమా,బాలాజీ,ఇంద్రిక, వార్డు,సభ్యులు గ్రామస్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వరి కోత అవశేషాలను కాల్చొద్దు: నాంపల్లి ఏవో

నాంపల్లి,మే,14(ప్రజాజ్యోతి): పంట కోత అనంతరం మిగిలే వరి అవశేషాలు మరియు వ్యవసాయ వ్యర్థాలను కాల్చకూడదని నాంపల్లి మండల వ్యవసాయ అధికారి బండారు శివ పేర్కొన్నారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల గాలి కాలుష్యం పెరగడం, భూమి సారవంతత తగ్గిపోవడం, పర్యావరణానికి మరియు ప్రజల ఆరోగ్యానికి తీవ్ర హాని కలుగుతుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన నిబంధనల ప్రకారం బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలను కాల్చినట్లయితే జరిమానాలు విధించబడును.సాధారణంగా వ్యవసాయ వ్యర్థాలు లేదా స్టబుల్ కాల్చినట్లయితే రూ.5,000/- వరకు జరిమానా విధించబడుతుందన్నారు.భారీ స్థాయిలో వ్యర్థాలను కాల్చినట్లయితే రూ.25,000/- వరకు జరిమానా విధించే



అవకాశం ఉంది.వ్యవసాయ శాఖ, గ్రామపంచాయతీ మరియు సంబంధిత శాఖల అధికారులు సంయుక్తంగా ప్రత్యేక పర్యవేక్షణ నిర్వహించనున్నారు. స్టబుల్ బర్నింగ్‌కు పాల్పడే రైతులపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోబడును. కావున రైతులు పంట అవశేషాలను కాల్చకుండా ప్రత్యామ్నాయ పద్ధతులను అనుసరించాలన్నారు. పంట అవశేషాలను భూమిలో కలిపి సేంద్రియ ఎరువుగా వినియోగించడం,పశువుల మేతగా ,కంపోస్ట్ తయారీకి వినియోగించడం మల్చింగ్ పద్ధతిలో నేల సంరక్షణకు ఉపయోగించడం పర్యావరణ పరిరక్షణ మరియు భూమి ఆరోగ్యం కోసం స్టబుల్ బర్నింగ్‌ను పూర్తిగా నివారించాలని మండల వ్యవసాయ శాఖ రైతులకు సూచించారు.

# బ్రాండ్ కాపీ కొట్టు... కోట్లు కొల్లగొట్టు...!

### రంగా పుడ్ ప్రొడక్ట్ రైస్ మిల్లు లో ఢిల్లీ కోర్టు అడ్వకేట్ కమిషనర్ బృందం సోదాలు
### తనిఖీల్లో బయటపడ్డ అక్రమ వ్యవహారం
### సరుకును, బస్తాలను సీజ్ చేసిన అడ్వకేట్ కమిషనర్ బృందం

మిర్యాలగూడ, మే 14,( ప్రజాజ్యోతి ): మార్కెట్లో ప్రజాధరణ పొందిన ప్రముఖ బ్రాండ్ల పేరును...చిన్న చిన్న మార్పులు చేసి... అసలును పోలిన నకిలీ ప్యాకేజింగ్ చేస్తూ వినియోగదారులను మోసం చేస్తూ... కోట్లలో లాభాలార్జిస్తున్న అక్రమ తంతు గుట్టును ఢిల్లీ హైకోర్టు అడ్వకేట్ కేసర్ బ్రాండ్ లోగో డిజైన్ ను కాపీ కొట్టి విక్రయాలు సాగిస్తోందని అడ్వకేట్ బృందం ఆరోపిస్తుంది .ఈ నకిలీ బ్రాండ్ తయారీ, అమ్మకాలపై ఢిల్లీ కోర్టు ను సదరు మోహన్లాల్ శంకర్ లాల్ ఆగ్రో ఫుడ్స్ సంస్థ ఆశ్రయించడంతో ఇప్పటికే క్లాసిక్ కాశ్మీరీ కేసర్ బ్రాండ్ బృందం హెచ్చరించారు.కోర్టు ఆదేశాలను ధిక్కరిస్తూ నకిలీ ఉత్పత్తులను విక్రయించే కేటుగాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ దాడుల నేపథ్యంలో జిల్లాలోని ఇతర రైస్ మిల్లు యజమానుల్లో కలకలం మొదలైంది. ఇది తరహాలో కొద్ది రోజుల క్రితం





కమిషనర్ బృందం రట్టు చేసింది.మిర్యాలగూడ డివిజన్ త్రిపురారం మండలం కంపాసాగర్ పరిధిలోని 'రంగా ఫుడ్ ప్రొడక్ట్స్' రైస్ మిల్లుపై బుధవారం కోర్టు అడ్వకేట్ కమిషనర్ బృందం, స్థానిక పోలీసుల సహకారంతో మెరుపు దాడులు నిర్వహించింది. బియ్యం వ్యాపారంలో ప్రజాధరణ పొందిన నాగపూర్ కు చెందిన ప్రముఖ సంస్థ 'మోహన్‌లాల్ శంకర్‌లాల్ ఆగ్రో ఫుడ్స్' "కాశ్మీరీ కేసర్ " బ్రాండ్ పేరుతో జాతీయస్థాయిలో బియ్యం ఎగుమతులు చేస్తూ పేరు గడించింది. దాని డిజైన్‌ను,శైలిని కాపీ కొట్టిన రంగా ఫుడ్ ప్రొడక్ట్స్ అక్రమంగా క్లాసిక్ కాశ్మీరీ కేసర్ పేరుతో యధాతధంగా కశ్మీరీ అమ్మకాలపై పూర్తిస్థాయి నిషేధం విధించిందని వారు తెలిపారు .బాధిత సంస్థ ఫిర్యాదు మేరకు స్పందించిన ఢిల్లీ హైకోర్టు,వాస్తవాలను పరిశీలించేందుకు అడ్వకేట్ కమిషనర్‌ను నియమించింది.స్థానిక త్రిపురారం పోలీసుల సహాయంతో అడ్వకేట్ కమిషనర్ బృందం రైస్ మిల్లులో ఆకస్మిక తనిఖీలు చేపట్టింది.ఈ సోదాల్లో పెద్ద ఎత్తున సిద్ధంగా ఉంచిన నకిలీ ప్యాకేజింగ్ మెటీరియల్, బ్రాండెడ్ కవర్లను గుర్తించి సీజ్ చేశారు.బ్రాండ్ పేరును కాపీ కొట్టడం, ట్రేడ్‌మార్క్ నిబంధనలను ఉల్లంఘించడం తీవ్రమైన నేరమని ఈ సందర్భంగా సదరు కోర్టు అడ్వకేట్ కమిషనర్ మిర్యాలగూడ పట్టణంలో ఓ వ్యాపారి ప్రముఖ బ్రాండ్ ను పోలిన గుర్తించలేని స్వల్ప మార్పులతో బియ్యం బస్తాలను తయారు చేస్తూ అంతర్ రాష్ట్రాలలో విక్రయిస్తున్నాడంటూ ఢిల్లీ హైకోర్టు లాయర్ల బృందం స్థానిక పోలీసుల సహాయంతో సోదాలు నిర్వహించి హల్చల్ చేశారు. ఆ ఘటన మరువక ముందే మరోసారి నకిలీ బ్రాండ్ల పేరిట విక్రయాలు జరుగుతున్న అక్రమాల తంతు వెలుగులోకి రావటం గమనార్హం. ఈ సంఘటనపై సమాచారం తెలుసుకునేందుకు ప్రయత్నించగా సదరు మిల్లు యాజమాన్యం అందుబాటులో లేక పోవడం గమనార్హం.

## తెలంగాణ పెటిక కుల కార్పొరేషన్ నూతన శకం:

- చైర్మన్, వైస్ చైర్మన్ల ఘనంగా బాధ్యతల స్వీకారం
- పెటిక కుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది:
- కార్పొరేషన్ ద్వారా పెటిక కులస్తుల ఆర్థికాభివృద్ధికి పెద్దపీట వేస్తాం.
- క్షేత్రస్థాయిలోకి సంక్షేమ పథకాలను తీసుకెళ్లాలని మంత్రి పిలుపు.

కోదాడ రూరల్ మే 14, (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర పెటిక కుల కార్పొరేషన్ చరిత్రలో గురువారం ఒక సువర్ణ అధ్యాయం ఆవిష్కృతమైంది. కార్పొరేషన్ తొలి చైర్మన్‌గా దొంగరి వెంకటేశ్వర్లు (డి.వి) , వైస్ చైర్మన్‌గా బుడిగెం శ్రీనివాస్ బీసీ కార్పొరేషన్ భవనంలో అత్యంత వైభవంగా ప్రమాణ స్వీకారం చేశారు. కుల బాంధవుల జయజయధ్వానాలు, వేద మంత్రోచ్ఛారణల మధ్య బాధ్యతలు స్వీకరించిన అనంతరం, వారు తమ పదవీ బాధ్యతలను అధికారికంగా చేపడుతూ తొలి సంతకాలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి పెటిక కుల నేతలు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చి నూతన సారథులకు గజమాలలతో ఘనస్వాగతం పలికారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మర్యాదపూర్వక భేటీ:
ప్రమాణ స్వీకారం అనంతరం చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ బుడగం శ్రీనివాస్ రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,పెటిక కులస్తుల సామాజిక, రాజకీయ, ఆర్థిక ఎదుగుదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిందని, దానికి సరైన నాయకత్వాన్ని ఎంపిక చేయడం సంతోషదాయకమని అన్నారు. ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇస్తూ, వారిని శాలువాలతో సత్కరించి ఆశీస్సులు అందజేశారు. అనంతరం వారు బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి మాయాదేవి ని కలిసి కార్పొరేషన్ విధివిధానాలపై చర్చించారు. ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి కూడా వారికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలుపుతూ, వారి పదవీకాలం పెటిక సమాజానికి స్వర్ణయుగం కావాలని ఆకాంక్షించారు.

భారీగా తరలివచ్చిన కుల బాంధవులు:
ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య ,పెటిక కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గటిక విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. గౌరవ అధ్యక్షులు మద్దా లింగయ్య, మాజీ అధ్యక్షులు దాసరి మల్లేశం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొంగరి మనోహర్, కోశాధికారి సందెల లింగం, భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు సుందరి వీరభాస్కర్ హాజరయ్యారు.



కార్యక్రమంలో కో-చైర్మన్ చుంచు ఉషన్న, కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు అందె శ్రీనివాస్ రావు, వసతి గృహ కోశాధికారి బాల్నూరి రవి కుమార్, నిర్మాణ కమిటీ ప్రధాన కార్యదర్శి కుంచాల శ్రీనివాస్, వివాహ వేదిక కన్వీనర్ గోపతి కేశవ్, డా. బోలిశెట్టి సతీష్, రామినేని వెంకటేశ్వర్లు, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బందు శ్రీధర్ బాబు, హసనాభాద రాజేష్, గుండు వెంకటేశ్వర్లు, దొంగరి నర్సింహారావు, ఎర్రంశెట్టి రవీందర్, దిడ్డి రాజు మరియు వివిధ జిల్లాల కార్యవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాధ్యతలు స్వీకరించిన నేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

## పదవ తరగతిలో ప్రతిభ కనబర్చిన సరస్వతి విద్యాలయం పూర్వ విద్యార్థులకు ఘన సన్మానం

ఆత్మకూర్ ఎం మే 14 (ప్రజా జ్యోతి) ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన సరస్వతి విద్యాలయం పూర్వ విద్యార్థులను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది.
ఈ సందర్భంగా అవిశెట్టి దేవిలత (580), రంగ సింధూర (577), దీగోజు విష్ణు ప్రసాద్ (569), దంతూరి సుధీక్ష (566), కోరే ఉషశ్రీ (565), యాస సుధాకర్ రెడ్డి (549), తుమ్మల రుచిత (549), కె. అక్షర (544), మజ్జిగ పరుశరాములు (535), బి. తేజశ్రీ (517), బండారి సింధు (515) మార్కులు సాధించి ప్రతిభ కనబర్చిన



విద్యార్థులను శాలువాలతో సత్కరించి అభినందించారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తొర్ర విష్ణు మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే చదువు ఒక్కటే మార్గమని అన్నారు. విద్య ద్వారా సమాజంలో గౌరవం, కీర్తి ప్రతిష్టలు సంపాదించవచ్చని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదిగి తల్లిదండ్రులు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.
ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య మాట్లాడుతూ చదువుతో పాటు సంస్కారం కూడా ఎంతో ముఖ్యమని తెలిపారు. విద్యార్థులు మరింత కృషి చేసి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి. లలిత, ఆర్. సంతోష్, ఎండీ యాసీన్, కే. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరయ్యారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

### 8వ వార్డు కౌన్సిలర్ కోలా ఉదయభాను

హుజుర్ నగర్ మే 14 (ప్రజా జ్యోతి) ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని గోవిందాపురం 8వ వార్డు కౌన్సిలర్ కోల ఉదయభాను ఉపేందర్ అన్నారు. గురువారం పట్టణంలోని గోవిందా పురంలో ప్రభుత్వ ప్రాథమిక



పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలలోని చేర్పించాలని పిలుపునిచ్చారు.మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గోవిందపురం ప్రభుత్వ పాఠశాలకు 20 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేశారని తెలిపారు.త్వరలోనే మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చేతుల మీదుగా పాఠశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎమ్ గొట్టే శ్రీనివాసరావు,ఉపాధ్యాయుల వీరస్వామి, చంద్రశేఖర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ నాగలక్ష్మి పాల్గొన్నారు.

## వరికి మద్దతు ధర పెంచిన ఘనత పీఎం నరేంద్ర మోడీది: బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయి బాబా

తుంగతుర్తి, మే 14, (ప్రజా జ్యోతి): వరి పంటలతో పాటు ఇతర పంటలకు మద్దతు ధర పెంచిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి దక్కిందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తుంగతుర్తి గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయిబాబా అన్నారు.గురువారం తుంగతుర్తి లో విలేకరుల సమావేశం మాట్లాడుతూ... కేంద్రంలో



బిజెపి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రైతుల శ్రేయస్సు కోసం మద్దతు ధర పెంచడం తోపాటు రైతుల కోసం ఎరువుల పైన వేలకోట్ల రూపాయలు సబ్సిడీ ఇచ్చి రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు.నరేంద్ర మోడీ తోటే దేశంలో రైతు రాజ్యం సాధ్యమవుతుందని అన్నారు.బిజెపి ప్రభుత్వం రాక ముందు రూ.1400 లుగా ఉన్న వరి ధర, నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చిన నాటి నుండి నేటి వరకు రూ.2441 కి చేరిందని అన్నారు. పంటల మద్దతు కోసం రాష్ట్రానికి రూ.2.60 లక్షల కోట్లు కేటాయించడం హర్షించదగ్గ విషయం అని అన్నారు.
వరితో పాటు, జొన్న, మొక్కజొన్న, సజ్జలు, రాగులు, పెసలకు మద్దతు ధర పెంచడంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రా ల్లో జాప్యం కి రాష్ట్ర ప్రభుత్వమే కారణం అన్నారు. కల్లాలోని వడ్లను వెంటనే కాంటాలు వేసి తరలించాలని అన్నారు.

## ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

ఆలేరు మే 14 (ప్రజా జ్యోతి) ప్రభుత్వ పాడి రైతుల పెండింగ్ బిల్లుల చెల్లించడంపై హర్షం వ్యక్తం చేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మంతపురి



గ్రామంలో సర్పంచ్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కర్రీ ఎల్లయ్య, కొరటూరి బిక్షపతి, పేరపు స్వామి, సంతోష్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కొరుటూరి సతీష్ ,రవి, వీరాచారి ,లింగం తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ పట్టణంలో
# గంజాయి నేరస్తుడిని పట్టుకున్న పోలీసులు



**ప్రజాజ్యోతి బోధన్. మే. 14..** నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని పోలీస్ లీగల్ టీం వారి ఆధ్వర్యంలో వచ్చిన సమాచారం మేరకు గంజాయి తీసుకొస్తున్న నాందేడ్ కు చెందిన మిర్జా జాబీర్ బే గ్ ను బోధన కొత్త బస్టాండ్ దగ్గర పట్టుకొని విచారించగా. ధనుష్ ఈనెల 11 అరెస్టు అయ్యి జైల్లో ఉన్నాడు ఆయన కొంతమందికి గంజాయి సరఫరా చేస్తున్నాడు అని తెలిసింది. నాందేడ్ లో 1.ఎ స్త్ర. 660. గ్రాముల గంజాయి పట్టుకున్నారు బోధన్ పోలీసులు అనంతరం సీజ్ చేసి రిమాండ్ కు తరలించారు ముద్దాయి పట్టుకొని అతని వద్ద నుండి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు ఎస్హెచ్ఓ వెంకట్ నారాయణ బోధన్ టౌన్ ఎస్సై హబీబ్ ఖాన్ అలాగే బోధన్ పోలీస్ సిబ్బంది వరుణ్ లను ఈగల్ ఆర్ఎస్ఎస్ టీం పూర్ణేశ్వర్ ఇన్స్పెక్టర్ కమిషనర్ అభినందించారు. భోజనం పట్టణంలో ఎవరైనా నిషేధిత గంజాయిని కొనడం అమ్మడం లేదా లేదా సేవించడం వంటివి చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి మాదకద్రవ్యాల నివారణ ఉక్కు పాదం మోపబడును ఎవరైనా గంజాయిని కొండం అమ్మడం చేస్తే తీసుకోవడం జరుగుతుంది. 1908 లేదా వాట్సాప్ ఫోన్ నెంబర్ కు 8712671111. ఈ నెంబర్ కి సమాచారం ఇవ్వగలరు.

# ప్రభుత్వ పాఠశాల బడిబాట కార్యక్రమం



**ప్రజాజ్యోతి, ఏర్గట్ల:** మండల కేంద్రమైన ఏర్గట్ల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల చేరికలే లక్ష్యంగా పిఎంశ్రీ జడ్పీహెచ్ఎస్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఏర్గట్ల లో ర్యాలీ నిర్వహించారని ప్రధానోపాధ్యాయుడు కొమరగిరి కృష్ణచారి తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో చదివితే కలిగే ప్రయోజనాలను స్థానికులకు పాఠశాల బృందం వివరించినట్లు తెలిపారు. ఇంటింటికి వెళ్లి పాఠశాలకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశామని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటు పోషకాలతో కూడిన మధ్యాహ్న భోజనం, పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తులు ఉచితంగా అందిస్తున్న విషయాన్ని గ్రామస్తులకు పాఠశాల బృందం వివరించింది. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకే పంపించాలని విజ్ఞప్తి చేసింది. ప్రభుత్వ పాఠశాలల గొప్పతనాన్ని తెలియజేసేలా విద్యార్థులు ర్యాలీలో చేసిన నినాదాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మునీరుద్దీన్, ప్రసాద్, రాజశేఖర్, సమిత, ఎస్ శ్రీనివాస్, విజయ్, గంగాధర్, ప్రవీణ్ కుమార్, రాజేందర్, కే శ్రీనివాస్, నరేష్, గంగా మోహన్, కోమలి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలల బడిబాట
### - మండల విద్యాధికారి ఆనంద్ రావు



**ప్రజాజ్యోతి, ఏర్గట్ల:** "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో భాగంగా విద్యా వారోత్సవాల సందర్భంగా 4 వ రోజు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బడిబాట కార్యక్రమం , పి టి ఏం సమావేశాలు నిర్వహించడం జరిగిందనీ మండల విద్యాశాఖ అధికారి ఆనంద్ రావు తెలిపారు. మండల వ్యాప్తంగా ఈ కార్యక్రమాలలో గ్రామ సర్పంచ్ లు , అమ్మ ఆదర్శ పాఠశాలల ఛైర్మన్ లు , ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని ర్యాలీలు నిర్వహించారనీ అన్నారు. పదవ తరగతి విద్యార్థులకు సన్మానం, బహుమతులు ప్రధానం చేశారని మండల విద్యాధికారి బి. ఆనంద్ రావు పత్రికా ప్రకటనలో తెలిపారు.

## కమ్మర్‌పల్లి పోలీసుల
# ఆధ్వర్యంలో నేరాలపై అవగాహన సదస్సులు



**కమ్మర్ పల్లి ( ప్రజాజ్యోతి )మే 14 :** మండలంలోని మారుతి నగర్ మరియు కమ్మర్ పల్లి గ్రామాల్లో స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో గురువారం "మన ఊరు - మన భద్రత" మరియు "సైబర్ సురక్ష" అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ గ్రామాల్లో భద్రతను పటిష్టం చేసేందుకు ప్రతి వీధిలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులకు ఓటిపిలు పంచుకోకూడదని హెచ్చరించారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ హెల్మెట్ ధరించాలని సూచించారు. ఒకవేళ సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని అవగాహన కల్పించారు. ప్రజల సహకారంతోనే నేర రహిత సమాజాన్ని నిర్మించడం సాధ్యమవుతుందని పోలీసులు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చౌట్‌పల్లిలో ధాన్యం కొనుగోలు
# జాప్యంపై ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆగ్రహం



**కమ్మర్‌పల్లి ( ప్రజాజ్యోతి ) మే 14 :** బాల్కొండ నియోజకవర్గ పరిధిలోని కమ్మర్‌పల్లి మండలం చౌట్‌పల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నెలకొన్న సమస్యలను మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి గురువారం స్వయంగా పరిశీలించారు. నెల రోజులుగా రైతులు ధాన్యపు కుప్పల వద్దే పడిగాపులు కాస్తున్నా, కొనుగోలు ప్రక్రియ మందకొడిగా సాగడంపై ఆయన జిల్లా పౌర సరఫరా అధికారి తో ఫోన్‌లో మాట్లాడి ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో ధాన్యం కోసి నెల గడుస్తున్నా ఇప్పటివరకు కేవలం మూడు లారీలు మాత్రమే పంపడంపై అధికారులను నిలదీశారు. 75 మంది రైతులు వెయిటింగ్ లిస్టులో ఉండగా కేవలం 25 మందికి మాత్రమే టోకెన్లు రావడం పట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఇతర సెంటర్లు క్లోజ్ అవుతున్న నేపథ్యంలో అక్కడి వాహనాలను తక్షణమే చౌట్‌పల్లి, బషీరాబాద్ వంటి పెద్ద గ్రామాలకు మళ్లించాలని ఆదేశించారు. రవాణాలో జాప్యం జరిగితే అకాల వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ముఖ్యంగా క్వింటాల్‌కు 44 నుండి 45 కిలోల వరకు తరుగు తీసుకుంటున్నారన్న రైతుల ఫిర్యాదుపై ఎమ్మెల్యే తీవ్రంగా స్పందించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు 41.5 కిలోల కంటే ఒక్క గ్రాము కూడా అదనంగా తీసుకోకూడదని, తరుగు పేరుతో రైతులను వేధించే మిల్లులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు. అధికారులు క్షేత్రస్థాయికి వచ్చి రైతుల బాధలు చూడాలని, నిల్వలు ఎక్కువగా ఉన్నందున యుద్ధ ప్రాతిపదికన కొనుగోళ్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రైతులందరికీ న్యాయం జరిగి, ధాన్యం చివరి గింజ కొనే వరకు తమ పోరాటం కొనసాగుతుందని వేముల ప్రశాంత్ రెడ్డి ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

# సాటాపూర్‌లో బడిబాట కార్యక్రమం



**రెంజల్, మే 14(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండలం లోని సాటాపూర్ గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల చేరికలే లక్ష్యంగా తెలుగు, ఉర్దూ మీడియం పాఠాశాల ల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠాశాల ప్రధానోపాధ్యాయులు రవి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివితే కలిగే ప్రయోజనాలను స్థానికులకు పాఠశాల బృందం వివరించినట్లు తెలిపారు. ఇంటింటికి వెళ్లి పాఠశాలకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశామని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటు పోషకాలతో కూడిన మధ్యాహ్న భోజనం, పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తులు ఉచితంగా అందిస్తున్న విషయాన్ని గ్రామస్తులకు పాఠశాల బృందం వివరించింది. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకే పంపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల గొప్పతనాన్ని తెలియజేసేలా విద్యార్థులు ర్యాలీలో చేసిన నినాదాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సర్పంచ్ లచ్చావార్ సుహాసినినితిన్ పిఆర్టీయు ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,ఉపాధ్యాయులు గంగారాం, పరుశురాం, శ్రీకర్, షబానా,సాయిలు విద్యార్థులు, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వారోత్సవాల్లో భాగంగా ఉపాధ్యాయులు
### - తల్లిదండ్రులతో జిల్లా కలెక్టర్ సమావేశం







**కామారెడ్డి ప్రతినిధి మే 14. (ప్రజాజ్యోతి)** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో గురువారం రాజంపేట మండలంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో సమావేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజంపేట మండలంలో పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ శాలువాలతో సన్మానించి అభినందించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్‌లో క్లాస్ రూమ్‌ల నిర్మాణ అవసరాన్ని , మారమ్మత్తుల అదనపు తరగతి గదుల నిర్మాణానికి సంబంధించి అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ఏఈపిఆర్ ను వెంటనే అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అలాగే గ్రామ సర్పంచ్ గ్రామపంచాయతీ నిధుల నుంచి 50 శాతం నిధులు మంజూరు చేయడం జరుగుతుందని, మిగితా నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. ప్రతి విద్యార్థి నాణ్యమైన విద్యను పొందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. విద్యా వారోత్సవాల ద్వారా విద్యార్థుల్లో విద్యాపట్ల ఆసక్తి పెంపొందించడం, పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో రాజు, ఎమ్మార్వో, హెచ్ ఎం ఈశ్వర్, సర్పంచ్ శ్రీకాంత్, సంబంధిత శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేట మండలంలో జనగణన ఇంటింటి సర్వే
### - ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**కామారెడ్డి ప్రతినిధి మే 14. (ప్రజాజ్యోతి)** రాజంపేట మండలంలో నిర్వహిస్తున్న సెన్సస్--2027 జనగణన ఇంటింటి సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటి సర్వే నిర్వహణ, వివరాల నమోదు, డేటా సేకరణ ప్రక్రియలను కలెక్టర్ పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. సర్వే ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని, ప్రతి ఇంటిని కవర్ చేస్తూ ఎటువంటి కుటుంబం మిగలకుండా వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. సర్వేలో సేకరించే సమాచారం ఖచ్చితంగా నమోదు చేయాలని, డిజిటల్ ఎంట్రీలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఫీల్డ్ స్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది ప్రజలకు జనగణన ప్రాధాన్యతను వివరించి సహకారం పొందాలని తెలిపారు. జనగణన దేశ అభివృద్ధి ప్రణాళికలు, సంక్షేమ కార్యక్రమాల రూపకల్పనకు కీలకమని పేర్కొన్న కలెక్టర్, అధికారులు నిర్దేశిత గడువులోపు సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సర్వే చేస్తున్న ఇంటిని దగ్గరుండి పరిశీలించారు.

# బక్రీద్ పండుగకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

- 24/7 జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- జిల్లా వ్యాప్తంగా 6 ప్రత్యేక చెక్‌పోస్టులు
- హెల్ప్ లైన్ 8712686133కు సమాచారం అందించండి
- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర



**కామారెడ్డి ప్రతినిధి మే 14. (ప్రజాజ్యోతి)** రానున్న బక్రీద్ పండుగను పురస్కరించుకుని జిల్లాలో శాంతిభద్రతలను కాపాడేందుకు మరియు ప్రజలకు తక్షణ సేవలు అందించేందుకు ప్రత్యేకంగా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్ 24/7 నిరంతరం పని చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. పండుగ సమయంలో ఎవరైనా అనుమానాస్పద ఘటనలు, చట్టవిరుద్ధ కార్యకలాపాలు లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అంశాలను గమనిస్తే వెంటనే జిల్లా పోలీస్ హెల్ప్ లైన్ నంబర్ 8712686133 లేదా అత్యవసర సహాయం కోసం డయల్ 100కు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. జిల్లా వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేసేందుకు ప్రధాన సరిహద్దు ప్రాంతాల్లో 6 ప్రత్యేక చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి, వాటిలో 24 గంటల పాటు నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు ఎస్పీ వివరించారు. చట్టాన్ని ఎవరూ తమ చేతుల్లోకి తీసుకోకూడదని, వాహనాలను ఆపడం లేదా తనిఖీలు నిర్వహించే అధికారం కేవలం ప్రభుత్వ విభాగాలకు మాత్రమే ఉంటుందని ఎస్పీ స్పష్టం చేశారు. వ్యక్తులు లేదా సంస్థలు స్వయంగా తనిఖీలకు దిగడం పూర్తిగా నిషేధమని, అలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. ప్రజలు ఎక్కడైనా అనుమానాస్పద స్థితిగతులను గమనించినట్లయితే స్వయంకృత చర్యలకు పాల్పడకుండా, వెంటనే 8712686133 హెల్ప్‌లైన్ నంబర్‌కు లేదా అత్యవసర సహాయం కోసం డయల్ 100కు ఫోన్ చేసి పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సోషల్ మీడియా వేదికలపై ద్వేషపూరిత, రెచ్చగొట్టే లేదా మత సామరస్యాన్ని దెబ్బతీసే పోస్టులు, వీడియోలు ప్రచారం చేసే వారిపై పోలీసు నిఘా ఉంటుందని, అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. జిల్లా ప్రజలందరూ పరస్పర గౌరవం, సోదరభావంతో బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. సమాచారం అందించే వారి వివరాలు రహస్యంగా ఉంచబడతాయని, ప్రజలందరూ పోలీసులతో సహకరించి జిల్లాలో శాంతిని కాపాడాలని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, కోరారు.

## ఫరీద్‌పేట్‌లో బాడీ మీటింగ్ బహిష్కరణ
### - సర్పంచ్ పై వార్డు సభ్యుల తిరుగుబాటు



**కామారెడ్డి ప్రతినిధి మే 14. (ప్రజాజ్యోతి)** పాల్వంచ మండలం ఫరీద్‌పేట్ గ్రామ పంచాయతీ బాడీ మీటింగ్ తీవ్ర ఉద్రిక్తతల మధ్య జరిగింది. గ్రామ నిధుల వినియోగంలో పారదర్శకత లేదని ఆరోపిస్తూ వార్డు సభ్యులు తగిరంచ రమాదేవి, దేవోల్ల ప్రత్యూష, జ్యోతి, వెంకట్ స్వామి గౌడ్, నర్సింలు, సమావేశాన్ని మధ్యలోనే బహిష్కరించారు. బాడీ తీర్మానం లేకుండా, వార్డు సభ్యులకు సమాచారం ఇవ్వకుండా భారీ మొత్తంలో బిల్లులు తీసుకున్నారాని వార్డు సభ్యులు ఆరోపించారు. ముఖ్యంగా కేవలం నాలుగు నెలల్లోనే 11 లక్షల వరకు బిల్లులు తీసుకున్నారాని, కానీ పాత పెండింగ్ బిల్లులు ఇంకా క్లియర్ చేయలేదని మండిపడ్డారు. సమావేశంలో సభ్యులు మాట్లాడుతూ వార్డు సభ్యులకు చెప్పకుండా, తీర్మానం లేకుండా డబ్బులు ఎలా తీశావని మరియు నీ సొంత నిర్ణయాలు, వ్యవహారాలు చూసి ప్రజలకు సమాధానం చెప్పలేని పరిస్థితి వచ్చిందని డిమాండ్ చేశారు. అయితే సర్పంచ్ జీడిపల్లి నర్సింహ రెడ్డి మరియు ఉపసర్పంచ్ నుండి సరైన సమాధానాలు రాకపోవడంతో సభ్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. 2026లో తీసుకున్న బిల్లులకు 2023, 2024 జియో - ట్యాగ్ ఫొటోలు ఎందుకు ఉన్నాయి? పాత పనులను కొత్త పనులుగా చూపించారా? అంటూ సభ్యులు నిలదీశారు. మేము పాత బకాయిలు చెల్లించాలని కోరినప్పుడు, సర్పంచ్ 'నేను 30 లక్షలు ఖర్చు పెట్టి గెలిచాను... అందరికీ ఇస్తూ పోతే నాకు ఏమి మిగులుతుంది' అని మాట్లాడటం మాకు తీవ్ర బాధ కలిగించింది" అని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా, పంచాయతీ కార్యాలయానికి వెళ్లినప్పుడు వార్డు సభ్యుల ఫోన్లు తీసుకుని పక్కన పెట్టిన, తర్వాత మాట్లాడండి అని చెప్పడం ప్రజాప్రతినిధులను అవమానించే విధంగా ఉందని ఆరోపించారు. పాత బకాయిలు ఇప్పటికీ చెల్లించలేదుకానీ ఎంపిక చేసుకుని కొంతమందికి మాత్రమే బిల్లులు క్లియర్ చేస్తున్నారని సభ్యులు మండిపడ్డారు. ఈ సందర్భంగా సభ్యులు మీడియాతో మాట్లాడుతూ:గ్రామ ప్రజలు మమ్మల్ని నమ్మి గెలిపించారు. కానీ ఇప్పుడు గ్రామంలో జరుగుతున్న ఆర్థిక వ్యవహారాలు చూసి ప్రజలకు సమాధానం చెప్పలేని పరిస్థితి వచ్చింది. గ్రామ ప్రజల డబ్బుపై స్పష్టత లేకపోవడం చాలా బాధాకరం. గ్రామంలో జరుగుతున్న కొన్ని నిర్ణయాలు చూసి మేమే ప్రజల ముందు తలదించుకునే పరిస్థితి వచ్చింది అని భావోద్వేగానికి గురయ్యారు. కూడా ఇలాంటి ఆరోపణలు రావడం ఇప్పుడు గ్రామ ప్రజల్లో తీవ్ర చర్చకు దారితీస్తోందని పేర్కొన్నారు. ప్రశ్నిస్తే సమాధానం చెప్పాలి కానీ వార్డు సభ్యులను పట్టించుకోకుండా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం అని మండిపడ్డారు. అవసరమైతే తదుపరి రాజకీయ నిర్ణయాలు కూడా తీసుకుంటామని వార్డు సభ్యులు హెచ్చరించారు.

### 90 శాతానికి పైగా ఎఫ్ఆర్ఎస్ హాజరు నమోదు చేసి ప్రశంసాపత్రం అందుకున్న
## ఆర్ట్ క్రాఫ్ట్ ఇన్‌స్ట్రక్టర్ గణేష్ కుమార్

- పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ ఐఏఎస్ చేతుల మీదుగా సత్కారం
- చిన్నమల్లారెడ్డి పాఠశాలకు గర్వకారణంగా నిలిచిన ఉ పాధ్యాయుడు




**కామారెడ్డి రూరల్ మే 14 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి ప్రభుత్వ పాఠశాలలో ఆర్ట్ ఒ క్రాఫ్ట్ ఇన్‌స్ట్రక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న గణేష్ కుమార్ తన క్రమశిక్షణ, బాధ్యతాయుత సేవలతో ప్రత్యేక గుర్తింపు పొందారు. పాఠశాలలో ఉపాధ్యాయుల ఎఫ్ ఆర్ ఎస్ హాజరు నమోదును సమర్థవంతంగా నిర్వహిస్తూ 90 శాతానికి పైగా రెగ్యులర్ హాజరు నమోదు చేయడంలో కీలక పాత్ర పోషించినందుకు రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ ఐఏఎస్ ప్రశంసా పత్రం అందజేసి అభినందించారు. ప్రభుత్వం చేపడుతున్న డిజిటల్ హాజరు విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో గణేష్ కుమార్ చూపిన కృషి పాఠశాలకు ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చిందని అధికారులు తెలిపారు. ప్రతి రోజు సమయపాలనతో ఉపాధ్యాయుల హాజరు నమోదును పర్యవేక్షిస్తూ, పాఠశాలలో క్రమశిక్షణ వాతావరణం నెలకొల్పడంలో ఆయన విశేష పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ గణేష్ కుమార్ ఎప్పటికప్పుడు విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించేందుకు ఆర్ట్ ఒ క్రాఫ్ట్ కార్యక్రమాలను నిర్వహిస్తూ, మరోవైపు పాఠశాల పరిపాలనా బాధ్యతలను కూడా సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. విధి నిర్వహణలో నిబద్ధత, సేవాభావం కలిగిన ఉ పాధ్యాయుడిగా ఆయన అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమానికి చిన్నమల్లారెడ్డి ఆదర్శ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు హాజరై గణేష్ కుమార్‌ను ఘనంగా సన్మానించారు. పాఠశాల అభివృద్ధికి ఉ పాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తుండటం ఎంతో ఆనందంగా ఉందని, ఇలాంటి ఉపాధ్యాయులు ఉండటం గ్రామానికి గర్వకారణమని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, గణేష్ కుమార్ వంటి వారు మరెందరికో ప్రేరణగా నిలుస్తారని అభిప్రాయపడ్డారు. ఈ సత్కార కార్యక్రమంలో పాఠశాల ఉ పాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు, పూర్వ విద్యార్థుల సంఘ సభ్యులు పాల్గొని గణేష్ కుమార్‌కు అభినందనలు తెలిపారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. "క్రమశిక్షణే విజయానికి మూలం" అనే నానుడిని నిజం చేస్తూ తన సేవలతో ప్రత్యేక గుర్తింపు పొందిన గణేష్ కుమార్ చిన్నమల్లారెడ్డి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు.

# ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన సర్పంచ్

వెంకట్ గౌడ్ (గజినీ)




**కొల్చారం (ప్రజాజ్యోతి) మే 14 :** అప్పాజీపల్లి గ్రామమం లో నూతన ఇందిరమ్మ ఇళ్లను సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ ( గజినీ )ప్రారంభించారు. గురువారం గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన సదాల బాణమ్మ ఇల్లు పూర్తి అయిన సందర్భంగా కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చలం నర్సింలు, వార్డ్ మెంబెర్స్ సదాల నర్సింలు, రామాంజం, కదూరి సుశీలా, సావిత్రి, కొంగోటి వీరేశం, గ్రామ కార్యకర్తలు, చింతల సురేందర్, పార్టీ అధ్యక్షులు పహాద్ పాషా. చింతల శేకులు పంచాయతీ కార్యదర్శి పణింద్ర కృష్ణ, రెడ్డి సత్తక్క మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అధిక జ్యేష్ఠ మాసం శుభకార్యాలకు స్వల్ప విరామం

– రాష్ట్ర అర్చక సంఘం ఉపాధ్యక్షులు గుడి చంద్రశేఖర్



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;** మే 16 శనివారం నుండి జూన్ 16 మంగళ వారం వరకు నెల రోజుల పాటు అధిక జ్యేష్ట మాసం ఉన్నందున ఎలాంటి శుభకార్యములకు అవకాశం లేదని రాష్ట్ర అర్చక సంఘం ఉపాధ్యక్షులు గుడి చంద్ర శేఖర్ ఒక ప్రకటన లో తెలిపినారు. పంచాంగ గణన లో చాంద్రమానం మరియు సౌర మానం ప్రకారం రోజుల లెక్కల గణన లో తేడా రావడం వలన ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి అధిక మాసం రావడం సహజం... ఈ అధిక మాసాన్ని శూన్య మాసం గా గుర్తిస్తున్నారు. కనుక రాబోవు నెల రోజుల పాటు శుభకార్యములకు స్వల్ప విరామం ఏర్పడనుంది.... నిశ్చితార్థం, వివాహాలు, ఉపనయనాలు, గృహ ప్రవేశం లు, అన్నప్రాశన, అక్షరాభ్యాసం, నూతన జప అనుష్టానం, ఆశ్రమ స్వీకారం, గర్భాదానం, ఎన్నడు చూడని తీర్థ యాత్రలు ఈ అధిక మాసం లో నిషేధం... ఈ విషయాన్ని ప్రజలు గమనించి తమ ఇంటి శుభ మూహుర్తల పట్ల తగు విధంగా ప్రణాళిక రూపకల్పన చేసుకోవాలని గుడి చంద్ర శేఖర్ ఒక ప్రకటన లో ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

### ప్రభుత్వ పాఠశాలల

# బలోపేతానికి తల్లిదండ్రుల భాగస్వామ్యం అవసరం

– విద్యా ప్రమాణాల పెంపుపై తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం





**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) మే 14:** వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా తల్లిదండ్రుల సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ రాజు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల భవిష్యత్ అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతున్నందున ప్రతి విద్యార్థిని ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలకు హాజరయ్యేలా తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని సూచించారు.పాఠశాల అభివృద్ధి, విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల భవిష్యత్ పురోగతి వంటి అంశాలపై తల్లిదండ్రులతో ప్రత్యేకంగా చర్చించారు. అదే విధంగా "బడిబాట" కార్యక్రమాన్ని ప్రారంభించి, ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య ఆధ్వర్యంలో పాఠశాలలో అందిస్తున్న నాణ్యమైన విద్యపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా 10వ తరగతి పరీక్షల్లో మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులు జి. అక్షయ (1వ ర్యాంక్), ఎస్. మేఘన (2వ ర్యాంక్), ఆర్. లిప్సిక (3వ ర్యాంక్)లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ఫీజుల భారం లేకుండా

# ఉత్తమ విద్య అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలు

– బడిబాట ర్యాలీతో గ్రామంలో విద్యా అవగాహన – ప్రధానోపాధ్యాయులు పట్లూరి లక్ష్మణ్




**తూప్రాన్ (ప్రజాజ్యోతి) మే 14:** తూప్రాన్ ఎంపీపీ ఎస్ పాఠశాలలో బడిబాట కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు.ప్రధానోపాధ్యాయులు పట్లూరి లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు నిర్వహించిన పేటీఎం సమావేశంలో తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాల ప్రత్యేకతలను వివరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,ప్రైవేట్ పాఠశాలలకు అధిక ఫీజులు చెల్లించి డబ్బులు వృథా చేసుకోవద్దని, ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పూర్తి ఇంగ్లీష్ మీడియంలో బోధన అందిస్తున్నామని తెలిపారు. అలాగే విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేసి ఏఐ శిక్షణ కూడా అందిస్తున్నామని చెప్పారు. పాఠశాలలో ప్రీ-ప్రైమరీ తరగతులు ప్రారంభించినట్లు పేర్కొంటూ, మూడు సంవత్సరాలు పైబడిన చిన్నారులను ఎల్కేజీ, యూకేజీల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. అనంతరం బడిబాట ర్యాలీ నిర్వహించి ఇంటింటికీ వెళ్లి గ్రామస్తులు, తల్లిదండ్రులకు పాఠశాల ప్రత్యేకతలను వివరించారు. ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలోనే చేరి నాణ్యమైన విద్యను పొందాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మామిడి వెంకటేష్, మాజీ సర్పంచ్ శివమ్మ, జ్యోతి, శ్రీవాణి, రజిత, నూస్రత్, అరుణ, తిరుమల, దుర్గా, కన్యలాల్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాల అభివృద్ధికి సమిష్టి కృషి చేయాలి

**సిద్దిపేట, మే 11, (ప్రజాజ్యోతి):** సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ నూతన చైర్మన్ దరిపల్లి చంద్రం గురువారం జిల్లా కలెక్టర్ కే. హైమావతిను కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధి, పాఠకులకు మెరుగైన వసతుల కల్పన, విద్యార్థులకు అనుకూలంగా ఆధునిక సౌకర్యాలతో గ్రంథాలయాలను తీర్చిదిద్దే అంశాలపై చర్చించారు.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన దరిపల్లి చంద్రంకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, విద్యార్థులు ,పాఠకులకు మరింత ఉపయోగపడేలా గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.



# పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఇందిరమ్మ ఇళ్లు

– రూ.5.32 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణ – నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి






**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) మే 14:** వెల్దుర్తి మండల కేంద్రంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆవుల రాజు రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. పేదలు గౌరవంగా జీవించేలా ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంతింటి కలను నిజం చేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, మహిళా సాధికారత, రైతుల సంక్షేమం, విద్యార్థులకు మెరుగైన విద్య, నిరుపేద కుటుంబాలకు వైద్య సహాయం వంటి అనేక రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని పేర్కొన్నారు.అలాగే అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. ప్రజలకు అవసరమైన సహాయం అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని, పేద ప్రజలకు అండగా నిలవడమే తమ బాధ్యత అని చెప్పారు.అనంతరం మండల కేంద్రానికి చెందిన 15 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.5 లక్షల 32 వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి మరియు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి, తలారి మల్లేష్, ఆముదా ఆంజనేయులు, నరసింహారెడ్డి, కొత్త ముక్తా బాయ్, మహిళా సంఘాల సభ్యులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్కారు బడుల్లోనే సరైన విద్య

– బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయుల పిలుపు – తొగుట మండలం వెంకట్రావుపేట, చందాపూర్‌లో బడిబాట




**తొగుట, మే 14 (ప్రజాజ్యోతి):** సర్కారు బడుల్లోనే సరియైన విద్య అందుతుందని వెంకట్రావుపేట, చందాపూర్ గ్రామాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, సిద్దేశ్వర్ లు తెలిపారు. గురువారం జరిగిన బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించే విద్యార్థుల తల్లిదండ్రులను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొన్న విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని ధీమా కల్పించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని, ప్రభుత్వ పాఠశాలలు పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు జ్ఞాన దేవాలయాలుగా నిలుస్తున్నాయని, అలాంటి సర్కారు బడులను కాపాడుకోవడం ప్రతి గ్రామస్తుడి సామాజిక బాధ్యత అని కోరారు. ప్రతి చిన్నారి బడిబాట పట్టి విద్యను అభ్యసిస్తేనే గ్రామం అభివృద్ధి చెందుతుందని, చదువుతోనే జీవితాల్లో వెలుగు నిండుతుందని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని, గ్రామస్థులు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అండగా నిలవాలని కోరారు. మన ఊరి సర్కారు బడి మనకు గర్వకారణమని, కార్పొరేట్ హంగులకు ఆకర్షించకుండా నాణ్యమైన విద్య అభ్యసించడానికి ప్రతి విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని కోరారు. విద్యతోనే సమాజానికి నిజమైన అభివృద్ధి జరుగుతుందని, బడిబాట కార్యక్రమాన్ని గ్రామస్థులందరూ విజయవంతం చేసి, ప్రతి చిన్నారి విద్య హక్కును కాపాడాలని, ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ విద్య, క్రీడలు, వైజ్ఞానిక ప్రదర్శనలు, ఇతర సౌకర్యాలను తల్లిదండ్రులకు వివరించడం జరిగిందన్నారు. ప్రతి విద్యార్థి భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలలే ఉత్తమ వేదిక అన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ చందా లావణ్య స్వామి, ఉప సర్పంచ్ లు ఆత్మకూరి శ్రీకాంత్, లచోళ్ల లింగం, వార్డు సభ్యులు నర్సెట్టి మల్లవ్వ, అక్కారం యాదగిరి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు జహంగీర్ తో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే గుణాత్మక విద్య



**కొండపాక మే 14 (ప్రజా జ్యోతి ):**-ప్రభుత్వ పాఠశాలలోనే గుణాత్మక విద్య అందుతుందని కుకునూరుపల్లి మండల ఎంఈఓ బచ్చలి సత్తయ్య పేర్కొన్నాడు. విద్యా వారోత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రమైన కుకునూరు పల్లిలో బడిబాట కార్యక్రమం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య అందుతుందని ప్రభుత్వం అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపాడు. విద్యార్థులను ప్రైవేటుకు పంపి డబ్బు వృధా చేసుకోకూడదన్నారు. ఒక్క రూపాయి ఖర్చు కాకుండా ప్రభుత్వ పాఠశాలలో విలువలతో కూడిన విద్య అందిస్తున్నామని పేర్కొన్నాడు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు కూరేళ్ల శ్రీనివాస్ రెడ్డి, ఏ ఏ పీ సి చైర్ పర్సన్ లావణ్య, గ్రామ సర్పంచ్ మల్లం కనకవ్వ ఐలయ్య, ఉప సర్పంచ్ సత్తయ్య, వార్డు సభ్యులు కనకయ్య, ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సిద్దిపేటగా మార్చుదాం



**సిద్దిపేట, మే 11, (ప్రజాజ్యోతి):** సిద్దిపేట పట్టణాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చడమే తమ ప్రధాన లక్ష్యమని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ తెలిపారు. పట్టణంలోని ప్లాస్టిక్ దుకాణాల యజమానులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, స్వచ్ఛ సిద్దిపేట కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.జూన్ మొదటి వారం నుంచి ఫంక్షన్ హాల్స్, సూపర్ మార్కెట్లు, కిరాణా దుకాణాలు, మాంసాహార దుకాణాల్లో నిత్య సోదాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఆరుబయట చెత్త వేయడం వల్ల అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయని, చెత్తను తప్పనిసరిగా చెత్త వాహనాలకే ఇవ్వాలని సూచించారు.ప్లాస్టిక్‌కు బదులుగా ఎకో ఫ్రెండ్లీ వస్తువులు, జ్యూట్ బ్యాగులు వినియోగించాలని ప్రజలకు సూచించారు. ప్లాస్టిక్ విక్రయాలు కొనసాగిస్తే దుకాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకొని అవసరమైతే షాపులను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

# ఘనంగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం

– కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్



**కొమురవెల్లి, మే 14 (ప్రజాజ్యోతి):-** మండలంలోని తపాస్‌పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ హాజరై గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేదల గృహ కలను సాకారం చేస్తూ ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అనేక కుటుంబాలకు సొంత ఇంటి కల నెరవేర్చడం అభినందనీయమన్నారు. పేద మహిళలకు గృహప్రవేశాలు నిర్వహించడం ద్వారా వారి జీవితాల్లో కొత్త ఆశలు, ఆనందాలు నింపుతున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గురువన్నపేట సర్పంచ్ బుడిగే జహంగీర్ గౌడ్, పోసాన్‌పల్లి సర్పంచ్ జెర్రిపోతుల నర్సింహులు, తపాస్‌పల్లి సర్పంచ్ పుట్ట కనకరాజు, కిసాన్ సెల్ అధ్యక్షులు బొచ్చు ఎల్లయ్య, మాజీ సర్పంచ్లు చెరుకు రమణారెడ్డి, సానాది భాస్కర్, గ్రామ శాఖ అధ్యక్షులు బ్రాహ్మణపల్లి చంద్రం, జనగాం శ్రీకాంత్, వంగలి నర్సింహులు, సానాది నాగరాజు, యూత్ నాయకులు బుడిగే అశోక్, ఏర్పుల రాజు, మండల కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ బుడిగే బిక్షపతి, యేనిశెట్టి కిరణ్, వార్డు సభ్యులు బొచ్చు కిషన్, ములుగు చంద్రమౌళి, మాచర్ల యాదగిరి, కంకణాల కనకయ్యతో పాటు వివిధ గ్రామాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులను గోసపెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

– సకాలంలో లారీలు పంపి వడ్లు కొనుగోలు చేయాలి
– సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి



**కొమురవెల్లి, మే 14 (ప్రజాజ్యోతి):-** రైతుల వద్ద నుండి వడ్లు కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నదని సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి విమర్శించారు. గురువారం సిపిఎం పార్టీ అయినాపూర్ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని అయినాపూర్ మార్కెట్‌ను సందర్శించి రైతులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో రైతుల్లో ఆందోళన పెరుగుతోందని, కానీ ప్రభుత్వం ఇప్పటివరకు 20 శాతం వడ్లను కూడా కొనుగోలు చేయకుండా కాలయాపన చేస్తోందన్నారు. ఏ గ్రేడ్ వడ్లను కూడా కామన్ కింద కొనుగోలు చేస్తూ క్వింటాల్‌కు రూ.20 వరకు తగ్గించి కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా రైస్ మిల్లర్లు అనేక కొర్రీలు పెడుతూ రైతుల నుండి అదనపు కోతలు విధిస్తున్నారని తెలిపారు.వడ్ల నాణ్యత ఆధారంగా కొనుగోలు చేయాలని అధికారులను డిమాండ్ చేసిన ఆయన, మార్కెట్లకు సకాలంలో లారీలు పంపడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రోజుకు కనీసం ఒక లారీ కూడా రాకపోవడంతో వడ్లు మార్కెట్లలోనే నిలిచిపోతున్నాయని పేర్కొన్నారు. మార్కెట్లలో ప్యాడి క్లీనర్లు సరిపడా లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఖరాబైన యంత్రాలకు మరమ్మతులు చేయించడంలో అధికారుల అలసత్వం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. వర్షాకాలం ప్రారంభం కాకముందే ప్రభుత్వం స్పందించి వడ్ల కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతుల వద్ద ఉన్న మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి తాడూరి రవీందర్, మండల నాయకులు ఉల్లంపల్లి సాయిలు, తేలు ఇస్తారి, సున్నం యాదగిరి, మ్యకల మల్లేశం, కానుగుల రాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

తూంకుంట ఆంక్ష రెడ్డి

**కొండపాక మీ 14 (ప్రజా జజ్యోతి):-** ఆధ్యాత్మిక చింతనతోనే మనిషికి నిజమైన మానసిక ప్రశాంతత లభిస్తుందని డీసీసీ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్ష రెడ్డి అన్నారు. గురువారం కుకునూర్‌పల్లి మండల కేంద్రంలో జరిగిన బోడ్రాయి (నాభీశిల) ప్రతిష్ఠా మహోత్సవంలో ఆమె పాల్గొని, బోడ్రాయి నాభీశిల కు గడి మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భక్తిభావం ప్రజల మధ్య ఐక్యతను పెంచుతుందని, . అమ్మవారి కరుణతో అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ మల్లం కనుకవ్వ , ఉప సర్పంచ్ దోంతి సత్యం , పిఎన్ఆర్ ట్రస్ట్ అధినేత పోల్కంపల్లి నరేందర్ , మాజీ సర్పంచ్ కాసం నవీన్ , మాజీ ఎంపీటీసీ , కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంతం కరుణకర్ , ఈగ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవంలో పాల్గొన్న దోమ మండల కాంగ్రెస్ నాయకులు





**దోమ మే 14 (ప్రజాజ్యోతి) :** మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో గ్రామస్తుడైన మాల రవికుమార్ నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు ను దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాంతు కుమార్,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాఘవేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కొత్తపేట ఆనంద్ కుమార్, జిల్లా ఉద్యోగ సంఘం అధ్యక్షులు కె.రామకృష్ణ ధనేశ్వర్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరిని లబ్దిదారుడు రవి కుమార్ శాలువాతో సన్మానించారు. అలాగే రవికుమార్ తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల పథకం పేదలకు వరం లాంటిదని, గ్రామంలో అర్హత ఉన్న పేదలందరికీ విడతల వారిగా ఇండ్లు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో సెక్రటరీ రవీందర్ రెడ్డి, మోత్కూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాఘవేందర్ రెడ్డి,ఎర్ర సారంగి కండక్టర్ మల్లయ్య, విద్యాసాగర్, సత్యనారాయణ మరియు జీడి లింగయ్య,శివ తదితరులు పాల్గొన్నారు.

## కందుకూర్ మండలంలో జన గణన.!

- సర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి
- జనగణన సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి
- ఎన్యుమరేటర్లు సంబంధిత అధికారులకు ఆదేశాలు
- జన గణనకు ప్రజలు సహకరించాలి: జిల్లా కలెక్టర్





**ఇబ్రహీంపట్నం మే 14 ప్రజాజ్యోతి :** రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలంలో జన గణన 2027లో భాగంగా నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి. జన గణన -- 2027 లో భాగంగా గురువారం రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలంలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటి సర్వే నిర్వహణ, వివరాల నమోదు, డేటా సేకరణ ప్రక్రియలను కలెక్టర్ సి నారాయణ రెడ్డి పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్యుమరేటర్లు ఇండ్ల గణన ప్రక్రియను నిబంధనలకు అనుగుణంగా సమర్థవంతంగా నిర్వహించాలని, ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన ఇండ్ల జాబితా బ్లాక్ లలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. జనగణన గృహ జాబితా ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్త వహించాలని, ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను పూర్తిస్థాయిలో నమోదు చేయాలని తెలిపారు. సర్వే ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి ఇంటిని కవర్ చేయాలని, ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన ఇండ్ల జాబితా బ్లాక్ లలో ఏ ఒక్క కుటుంబం మిగలకుండా అన్ని కుటుంబాల వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. సర్వేలో సేకరించే సమాచారం ఖచ్చితంగా నమోదు చేయాలని, డిజిటల్ ఎంట్రీలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఫీల్డ్ స్థాయిలో పని చేస్తున్న సిబ్బంది ప్రజలకు జనగణన ప్రాధాన్యతను వివరించి ప్రజల సహకారం పొందాలని తెలిపారు. ఇంటింటి సర్వే ప్రక్రియను అధికారులు నిర్దేశిత గడువులోపు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎన్యుమరేటర్లు సర్వే చేస్తున్న ఇంటిని దగ్గరుండి కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కందుకూర్ ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, కందుకూర్ తహశీల్దార్, ఎంపిడిఓ, సంబంధిత శాఖల అధికారులు, సర్వే సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్...

- రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూసే బాధ్యత అధికారులదే
- వరి మొక్కజొన్న కొనుగోలను వేగవంతం చేయాలి
- సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి



**ఇబ్రహీంపట్నం మే 14 ప్రజాజ్యోతి :** వరి, మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలను, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, ఆకస్మిక తనిఖీ చేశారు. గురువారం రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలంలో ఏర్పాటు చేసిన వరి, మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ, లోడింగ్, లిఫ్టింగ్ తదితర పనుల పురోగతిని కలెక్టర్ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. లోడింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, అందుకు అవసరమైన లారీలు, హమాలీలను తగిన సంఖ్యలో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా కాంటా వేసి మిల్లులకు తరలించే చర్యలు చేపట్టాలన్నారు. రైతులు తమ పంటను విక్రయించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని తెలిపారు. తేమ శాతం, నాణ్యత ప్రమాణాల పరిశీలనలో పారదర్శకత పాటించాలని సూచించారు. ట్యాబ్ ఎంట్రీలను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. వివరాలు నమోదు చేసే రిజిస్టర్ పరిశీలించారు. వరి, మొక్కజొన్న నిల్వలో ఎటువంటి నష్టం జరగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, ధాన్యాన్ని భద్రపరిచేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన గన్ని బ్యాగులను, టార్పలిన్‌లను అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ పర్యటనలో కందుకూర్ ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, తహసీల్దార్, మార్క్ ఫెడ్ అధికారి, మండల వ్యవసాయ అధికారి, సర్పంచులు పాల్గొన్నారు.

## తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో.. ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం: ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి




**పరిగి, మే 14 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ మోడల్ స్కూల్ & జూనియర్ కళాశాలలో 2026-2027 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పరిగి లోని జాఫర్ పల్లి, తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి తెలిపారు. ఎంపిపి, బైపీసీ, సీఇసి, హెచ్ఇసి గ్రూపులలో ప్రవేశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ మే 13 నుండి మే 25, 2026 వరకు కొనసాగుతుందని, దరఖాస్తు ఫీజు పూర్తిగా ఉచితమని, విద్యార్థులు మొబైల్ ఫోన్ ద్వారానూ దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. అభ్యర్థులు తెలంగాణ మోడల్ స్కూల్ అధికారిక వెబ్‌సైట్ tgms.telangana.gov.in? ద్వారా దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. దరఖాస్తు చేసిన విద్యార్థుల జాబితాను మే 26న విడుదల చేయనున్నట్లు తెలిపారు. మెరిట్ అలాగే రిజర్వేషన్ ప్రాతిపదికన ఎంపికైన అభ్యర్థుల జాబితా మే 27న ప్రకటించబడుతుందని, ఎంపికైన విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్ల పరిశీలన మే 28 నుండి 30 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. జూన్ 1, 2026 నుండి తరగతులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. నాణ్యమైన విద్య, క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు తెలంగాణ మోడల్ స్కూల్‌లు వేదికగా నిలుస్తున్నాయని ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి అన్నారు.

## తాండూర్ ఏటిసి కేంద్రంలో ప్రవేశాలకు దరఖాస్తులు

- ఆగస్టు 6 నాటికి దరఖాస్తు సమర్పించాలి
- ఏటిసి కేంద్రం ప్రిన్సిపల్ యం. విజయ కుమారి



**తాండూరు మే 14 ప్రజా జ్యోతి :** తాండూరు ప్రభుత్వ ఎ.టి.సి (అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్) లో 2026-2027 విద్యా సంవత్సరానికి గాను మొదటి విడతగా అడ్మిషన్లు పొందడం కోసం పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థుల నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఏటిసి కేంద్రం ప్రిన్సిపల్ ఎం విజయ కుమారి ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రంలో (ఏటిసి) వచ్చే విద్యా సంవత్సరం ప్రవేశాలు పొందడం కోసం ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకొని డబుల్ బెడ్ రూమ్ సమీపంలోని ఏటీసీ కేంద్రంలో నేరుగా సంప్రదించాలని కోరారు. ఇట్టి దరఖాస్తులు ఈనెల 14 నుంచి 8 జూన్ 2026 వరకు దరఖాస్తులు సమర్పించుకునేందుకు అవకాశం ఉందన్నారు. ఇది దరఖాస్తులను అభ్యర్థులు (విద్యార్థులు) పదవ తరగతి ఒరిజినల్ సర్టిఫికెట్స్ ను ఆన్ లైన్ లో ఫోటోతో సహా స్కాన్ చేసి అప్ లోడ్ చేసిన దరఖాస్తు చెట్టును సమర్పించాలన్నారు. ఇందుకుగాను https://iti.telangana.gov.in అనే వెబ్ సైట్ నందు మీ స్వంత మొబైల్ నెంబర్‌ను పొందుపర్చి ఈమెయిల్ ఐ.డి (ఇమెయిల్ ఐ.డి)తో రిజిష్టర్ చేసుకొని మీకు నచ్చిన ట్రేడ్ ను ఎంపిక చేసుకోవాలన్నారు. తాండూరు ప్రభుత్వ ఎ. టి.సి కేంద్రంలో అడ్మిషన్స్ పొందుట కు గాను వర్చ్యువల్ ఎనాలి సిస్ అండ్ డిజైనర్, ఎఫ్ఈ యం (ఫినిట్ ఎలిమెంట్ మెథాడ్),సిఎన్ సి (మెషినింగ్ టెక్నీషియన్), ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్,ఇండస్ట్రియల్ రోబోటిక్స్ డిజిటల్ మానిఫాక్చరింగ్ టెక్నీషియన్, మానిఫాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్, వంటి కోర్సు లలో ప్రవేశాలు పొందవచ్చు అన్నారు. కావున విద్యార్థులం దరూ కూడా ఈ అవకాశము ను సద్వినియో గము చేసు కోగలరని తాండూ రు ప్రభు త్వ ఐ.టి.ఐ (ఏటిసి) కేంద్రం ప్రిన్సిపాల్ యం. విజయ కుమారి ఒక ప్రకటనలో కోరారు. మరిన్ని వివరాలకు హైదరాబాద్ రోడ్డు మార్గం లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వెనకాల గల ఐటిసి కేంద్రంలో సంప్రదించాల ని కోరారు.

## చట్టం ఎవరికి చుట్టం కాదు అనే నినాదం అమలు చేయాలి

- మైనర్ బాలికను నమ్మించిన మోసగాడిని అరెస్టు చేయాలి
- సాయి భగీరథ్ ను పోలీసులు ఎందుకు అరెస్ట్ చేయడం లేదు
- ఈనెల 18న తాండూరు ఆర్డీవో కార్యాలయం ముందు నిరసనలు
- సిఐటియు ప్రజా సంఘాల హెచ్చరిక



**తాండూరు మే 14 ప్రజా జ్యోతి :** చట్టం ఎవరికి చుట్టం కాదు అనే నినాదాన్ని పోలీసులు అమలు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని సిఐటియు ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టీఎస్ ఎంహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ వాహబ్, సిఐటియు వికారాబాద్ జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఉప్పలి మల్కయ్య లు మాట్లాడుతూ 17 ఏళ్ల మైనర్ బాలికకు మద్యం తాగించి దాడి చేసి ఓ యువత జీవితంతో చెలగాటమాడిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. అలాగే చట్టం ముందు అందరూ సమానులే అనేవిదంగా రాజ్యాంగబద్ధంగా పోలీసులు వ్యవహరించాలని కోరారు. బండి సాయి భగీరథ తండ్రి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్నాడనే అహంకారంతో ఎంతమంది జీవితాలతో ఆడుకుంటాడని ఆవేదన వ్యక్తపరిచారు. చదువుకున్న విద్యాసంస్థలలో ర్యాగింగ్ కు భౌతిక దాడులకు పాల్పడటం,మద్యం మత్తులో సహ విద్యార్థులపై అరాచకాలు చేయడం పరిపాటిగా మారిందన్నారు. మైనర్ బాలికపై అత్యాచారం చేయడమే కాకుండా తమను హనీ ట్రాప్ చేశారని కేసులు పెట్టి తప్పుదోవ పట్టించడానికి కుట్రలు కుతంత్రాలు చేస్తున్నారని విమర్శించారు. ఓ17 ఏళ్ల యువతీ భవిష్యత్తును పాడు చేస్తున్నాడని మొయినాబాద్ ఫామ్ హౌస్‌లో తనకు మద్యం తాగించి మద్యం మత్తులో తనను నానా రకాల ఇబ్బందులు పెట్టారని తన తల్లితో కలిసి పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసేందుకు వస్తే పోలీసులు గంటల తరబడి నిరీక్షింపజేసి ఫిర్యాదు స్వీకరించారని గుర్తు చేశారు. తక్షణమే మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన సాయి భగీరథ పై ఫోక్సో కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బేటి బచావో బేటి పడావో వంటి అనేక నినాదాలు ఇస్తున్న బిజెపి సంస్కారం రేపిస్టులను వెనకేసుకోవడం సబబు కాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కే చంద్రయ్య, తాండూర్ నియోజకవర్గ తెలంగాణ మైనార్టీ హక్కుల పోరాట సమితి ఇంచార్జ్ ఎండి సాదిక్, తాండూర్ తాలూకా అధ్యక్షుడు సంయోద్దీన్, తాండూర్ మండల అధ్యక్షుడు ఆర్ఎంపీ డాక్టర్ ఎండి మగ్దుమ్, సలీం భాయ్, కుదుబ్ సుల్తాన్, అబ్రార్, ప్రజా సంఘాల నాయకులు రఘుపతి, శ్రీనివాస్, రాజు కేవిపిఎస్ నాయకులు గుమ్మడి రత్నం తదితరులు ఉన్నారు.

## రైతులకు ఎలాంటి ఇబ్బంది రానివ్వొద్దు







- వరి, మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి
- వర్షాలతో రైతులు నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
- కొనుగోలు కేంద్రాలలో నిర్లక్ష్యం చేయొద్దు
- తూకం చేసిన ధాన్యాన్ని తక్షణమే మిల్లులకు తరలించాలి
- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

**తాండూరు మే 14 ప్రజాజ్యోతి :** తాండూర్ నియోజక వర్గంలోని తాండూరు, యాలాల పరిధిలోని లక్ష్మినారాయణ పూర్,అగ్గ నూర్,గోనూర్ గ్రామాలల్లో గల శ్రీ బాలాజీ రైస్ మిల్లు,వెంకట పద్మావతి రైస్ మిల్ లను కలెక్టర్ పరిశీలిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వరి,మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి జాప్యం జరగకుండా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియను చేపట్టాలని సూచిం చారు. అలాగే ధాన్యం బస్తాల లోడింగ్, లిఫ్టింగ్ తదితర పనుల పురోగతిని సమీక్షించారు. రైతులు ఎలాంటి ఇబ్బం దులు ఎదుర్కోకుండా కొను గోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారు లను ఆదేశించారు. లోడింగ్ చేసి మిల్లుల కు తరలించే విషయంలో అవసరమైన లారీలు అందుబాటులో ఉండే విధంగాచూడాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆల స్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించే విదంగా చర్యలు చేపట్టాలన్నారు. రైతులు తమ పంటను విక్ర యించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాటు చేయాలని సూచించారు. వరి ధాన్యం తేమ శాతం, నాణ్యత ప్రమాణాల పరిశీలనలో పారదర్శకతపాటించాలన్నారు. లారిలో లోడింగ్ చేస్తున్న ప్రక్రియ ను దగ్గరుండి పరిశీలించారు. తాండూర్ మండలంలో నిర్వహిస్తున్న మొక్కజొన్న సేకరణ కేంద్రాన్ని సందర్శించి కొనుగోలు ప్రక్రియను స్వయంగా పరిశీలించారు.

మిగిలి ఉన్న మొక్కజొన్నను వెంటనే సేకరించేలా తగిన సంఖ్యలో హమాలీలను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే సేకరించిన ధాన్యాన్ని కేటాయించిన గోదాములకు తరలించేందుకు అవసరమైన రవాణా వ్యవస్థను సమకూ ర్చుకోవాలన్నారు. అంతే కాకుండా ట్యాబ్ ఎంట్రీలను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రాబోయే వర్షాలను దృష్టిలో ఉంచుకుని వరి, మొక్కజొన్న నిల్వలో ఎటువంటి నష్టం జరగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు తరలించిన ధాన్యాన్ని భద్రపరిచేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహిం చాలని కోరారు. కలెక్టర్ పర్యటనలో డి ఎం సి ఎస్ మోహన్ కృష్ణ ,డి ఎస్ ఓ సుదర్శన్, తహసీల్దార్ లు తారసింగ్,వెంకట స్వామి, కొనుగోలు కేంద్రాల నిర్వహ కులు, రైతులు పాల్గొన్నారు.

## రాంపూర్ గ్రామంలో ఘనంగా బడిబాట కార్యక్రమం



**తలకొండపల్లి, మే 14 (ప్రజాజ్యోతి) :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బడిబాట కార్యక్రమం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ హాజరై బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో కలిసి గ్రామంలో బడిబాట కార్యక్రమ నినాదాలు చేస్తూ పర్యటించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.....బడి ఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరాలని విద్యతోనే ఆర్థిక పరిపుష్టి సాధించవచ్చని వారు కొనియాడారు. విద్య ద్వారా పేదరిక నిర్మూలనతో పాటు ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని విద్యతో సమాజంలో కీర్తి ప్రతిష్టలు పొందవచ్చని వారు తెలిపారు. నేటి సమాజంలో డబ్బుతో కొనలేనిది విద్య ఒక్కటే అని వారు సూచించారు. కాబట్టి చిన్నారులందరని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని గ్రామంలోని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్,ఉప సర్పంచ్ ఆంజనేయులు,ప్రాథమిక పాఠశాల పధానోపాధ్యాయులు భాస్కర్,పావని ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి,మహిపాల్ రెడ్డి,కృష్ణ మోహన్,పద్మనాభ చారి,వార్డు సభ్యులు దొరుబాయి లాలమ్మ జంగయ్య,అంగన్వాడి ఉపాధ్యాయులు మాధు పద్మ,లక్ష్మీదేవి ఆయాలు తదితరులు ఉన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్



**బషీరాబాద్ మే 14 (ప్రజా జ్యోతి) :** బషీరాబాద్ మండల కేంద్రంలో స్టేషన్ వెనకాల టాకి తాండకు చెందిన హోటల్ అరుణ్ తమ్ముడు అర్జున్ వివాహ వేడుకలకు నవాంద్గి సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ డాక్టర్ నర్సింలు, నరేష్, గోపాల్, రఘు, సతీష్, గ్రామ పెద్దలు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ఎమ్మెల్యే మల్ రెడ్డి లక్ష్యం

- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మార సురేష్
- మండలంలోని తాగునీటికి 24.90 లక్షల నిధులు



**ఇబ్రహీంపట్నం (మంచాల) మే 14 ప్రజాజ్యోతి :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ప్రజల సంక్షేమమే ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి లక్ష్యమని, నియోజకవర్గ అభివృద్ధి కొరకు ప్రజల సంక్షేమం ఆయన సంకల్పం గొప్పది అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మార సురేష్ పేర్కొన్నారు. గురువారం రోజున ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో ఐవీఖీ నిధుల నుండి మంచాల మండలంలో నూతన బోర్ వెల్, నూతన మోటార్లు మరియు పైప్ లైన్ తదితర తాగునీటి సౌకర్యాల కొరకు 24.90లక్షల రూపాయల నిధులు మంజూరు కావడం జరిగిందని అన్నారు. మండలంలోని నోముల 4.00లక్షలు, లోయపల్లి 5.00లక్షలు, ఆంబోత్ తండా 3.00లక్షలు, ఆరుట్ల 4.00లక్షలు, సత్తి తండా 3.90లక్షలు, ఆగపల్లి 5.00లక్షలు, గ్రామాలకు మంజూరు కావడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని తెలిపారు.

## నిరుపేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు



**కొత్తూర్ మే 14 (ప్రజాజ్యోతి) :** నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తుందని మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు అన్నారు. గురువారం కొత్తూరు మండలంలోని మక్తగూడ గ్రామానికి చెందిన కాట్న జగదీశ్వర్ కు సీఎం సహాయనిధి నుంచి రూ. 33,000/- వేల చెక్కును మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు సంజీవని లాంటిదన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల ఆరోగ్య శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం కింద నిధులు మంజూరు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ రవణీల,మాజీ సర్పంచ్ రాందాస్ నాయక్, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు దయ్యాల శ్రీను,నర్సింహా,మల్లేష్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## "ఓటు హక్కు పరిరక్షణలో ప్రతి కార్యకర్త అప్రమత్తంగా ఉండాలి"



**కుత్బుల్లాపూర్ మే 14(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని గండిమైసమ్మ తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆధ్వర్యంలో దుండిగల్ మున్సిపాలిటీకి చెందిన నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఐఆర్ (ఎస్ఐఆర్) ప్రక్రియపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ప్రతి ఓటరు వివరాలను జాగ్రత్తగా పరిశీలించి, అర్హులైన వారి పేర్లు ఓటరు జాబితాలో కొనసాగేందుకు కృషి చేయాలని సూచించారు. బూత్ స్థాయిలో అధికారులు, బీఎల్ఓలతో సమన్వయం కొనసాగిస్తూ ఎలాంటి పొరపాట్లు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రజలను ప్రత్యక్షంగా కలిసి అవసరమైన సమాచారం అందించడం, ఓటర్లకు అవగాహన కల్పించడం, అవసరమైన పత్రాల విషయంలో సహాయం చేయడం వంటి అంశాల్లో కార్యకర్తలు చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఓటు విలువైనదని, పార్టీ బలోపేతానికి కార్యకర్తల కృషి ఎంతో ముఖ్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అలాగే పార్టీ ఆన్లైన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి కార్యకర్త ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని పేర్కొన్నారు. గ్రామాలు, కాలనీలు, బస్తీల వారీగా ప్రజలను కలిసి పార్టీ సభ్యత్వం నమోదు చేయించడం ద్వారా పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. యువత, మహిళలు, కొత్తగా పార్టీలో చేరే వారికి సభ్యత్వ నమోదు ప్రక్రియను సులభంగా వివరించి, ఎక్కువ సంఖ్యలో సభ్యులను చేర్చే విధంగా కృషి చేయాలని తెలిపారు. పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు చురుకుగా పాల్గొంటూ పార్టీ దిశానిర్దేశం మేరకు క్రమశిక్షణతో పని చేయాలని సూచించారు. ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజల్లో ఉండి పార్టీ సిద్ధాంతాలను బలంగా తీసుకెళ్లాలని, కార్యకర్తల సమిష్టి కృషితో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జనగణన ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి:

## జిల్లా సెన్సస్ ఇన్‌చార్జ్ తిరుపతి

కరీంనగర్ కార్పొరేషన్, మే 13( ప్రజాజ్యోతి ) కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో 2027 జనాభా గణన తొలి దశ ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతోంది. బుధవారం జిల్లా సెన్సస్ ఇన్‌చార్జ్ తిరుపతి నగరంలోని కాశ్మీర్ గడ్డ, చైతన్యపురి, రాంనగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి జనగణన ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా హౌజ్ లిస్ట్ బ్లాక్ బౌండరీలను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసిన ఆయన, హౌజ్ లిస్ట్ బ్లాక్స్ నంబరింగ్, డిజిటల్ మ్యాపింగ్ ప్రక్రియపై ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లను ఆరా తీశారు. పలు సూచనలు చేస్తూ వారికి అవసరమైన ఆదేశాలు జారీ చేశారు. అనంతరం స్టాటిస్టికల్ అధికారి, జిల్లా సెన్సస్ ఇన్‌చార్జ్ తిరుపతి



మాట్లాడుతూ "గణన మన అభివృద్ధి" అనే లక్ష్యంతో ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు ప్రతి ఇంటి సమాచారాన్ని ఖచ్చితంగా సేకరించాలని సూచించారు. జనాభా లెక్కింపు దేశాభివృద్ధికి ఎంతో కీలకమని పేర్కొన్నారు.ఎన్యూమరేటర్లు అడిగే వివరాలకు ప్రజలు సహకరించి సరైన సమాచారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. స్వీయ గణన చేసుకున్న వారు గణన కోసం వచ్చే ఎన్యూమరేటర్లకు తమ ఐడీని చూపించాలని సూచించారు. జనగణన ప్రక్రియను వేగవంతం చేసేందుకు నగర ప్రజలు సహకరించాలని కోరారు.జనగణనలో చేపట్టిన హౌజ్ లిస్ట్ బ్లాక్ మ్యాపింగ్, సిఎన్ హౌజ్ నెంబరింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారులు ఏసీపీ శ్రీధర్, టీపీబీవో ఖాధర్ మొహియుద్దీన్, ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత

కరీంనగర్ క్రైం,మే 13,ప్రజాజ్యోతి: సి.ఈ.ఐ.ఆర్ టెక్నాలజీ సహాయంతో పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను కనుగొని కరీంనగర్ రూరల్ పోలీసుల యజమానికి బుధవారం అప్పగించారు.బొమ్మకల్ గ్రామానికి చెందిన బెజ్జంకి శివశంకర్ తన



వివో సెల్ ఫోన్‌ను చల్మెడ ఆనందరావు ఆసుపత్రి వద్ద పోగొట్టుకోవడంతో కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు సి.ఈ.ఐ.ఆర్ టెక్నాలజీ సహాయంతో సెల్ ఫోన్‌ను ట్రేస్ చేసి కరీంనగర్ ఖాన్‌పురా ప్రాంతంలో గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.అనంతరం ఇన్‌స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి సెల్ ఫోన్‌ను బాధితుడికి అందజేశారు.సెల్ ఫోన్ ట్రేసింగ్‌లో కీలకంగా వ్యవహరించిన కానిస్టేబుల్ చిట్యాల రామ్ సాయి,మహిళ కానిస్టేబుల్ సుప్రియలను ఇన్‌స్పెక్టర్ అభినందించారు.

# ఆవునూర్ ఇందిరమ్మ కాలనీలో సీసీ రోడ్డు పనులకు భూమిపూజ

ముస్తాబాద్, మే 13 ( ప్రజా జ్యోతి ): ముస్తాబాద్ మండలం ఆవునూర్ గ్రామంలోని ఇందిరమ్మ కాలనీలో ఎంపీ నిధులు మరియు గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ నక్కదాసరి రవీందర్ ఆధ్వర్యంలో భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు



కేటాయించడం సంతోషకరమని, కాలనీలో రోడ్డు సౌకర్యం మెరుగుపడడంతో ప్రజలకు ఎంతో ఉపయోగం కలుగుతుందని సర్పంచ్ తెలిపారు. పనులను నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి లచ్చాలు, గ్రామ కార్యదర్శి బుస మల్లికార్జున, ఉప సర్పంచ్ నక్కల రాజు, వార్డు సభ్యులు నేరెళ్ళ స్వామి, తోట అంజయ్య, బద్దేపురి శ్రీనివాస్, పశికంటి బాలయ్యతో పాటు గ్రామ ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

ముస్తాబాద్, మే 13 ( ప్రజా జ్యోతి): ముస్తాబాద్ మండలంలోని మొర్రాపూర్ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద బాదావత్ సుజాత – రమేష్ దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య



అతిథిగా ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి హాజరై గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేద ప్రజలకు సొంత ఇంటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన ఇళ్లు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తలారి రాణి, వైస్ చైర్మన్ వెలుముల రాంరెడ్డి, గ్రామ సర్పంచ్ భూక్యా రాజు నాయక్, ముస్తాబాద్ ఉప సర్పంచ్ తాళ్ల విజయ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు శీల ప్రశాంత్, బండారి సాయి, సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బ్లడ్ క్యాన్సర్ చికిత్సలో విప్లవాత్మక మార్పులు

- ఆధునిక వైద్యంతో క్యాన్సర్ రోగులకు కొత్త ఆశలు
- ప్రముఖ హెమటాలజిస్ట్ వైద్యులు శ్రీనివాస్ చక్రవర్తి

కరీంనగర్ టౌన్, మే 13( ప్రజాజ్యోతి ) రక్త క్యాన్సర్ చికిత్స రంగంలో ఆధునిక సాంకేతికతలు, అత్యాధునిక వైద్య పద్ధతులు విప్లవాత్మక మార్పులకు దారితీస్తున్నాయని ప్రముఖ హెమటాలజిస్ట్ డాక్టర్ శ్రీనివాస్ చక్రవర్తి తెలిపారు. కరీంనగర్ యశోద ఆసుపత్రిలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గతంతో పోలిస్తే ప్రస్తుతం బ్లడ్ క్యాన్సర్ చికిత్స మరింత ఖచ్చితంగా,సమర్థవంతంగా మారిందన్నారు.బ్లడ్ క్యాన్సర్ చికిత్సలో ప్రస్తుతం "టార్గెటెడ్ మెడిసిన్స్,ఇమ్యూనో థెరపీ" కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన వివరించారు. ఈ ఆధునిక చికిత్సల వల్ల ఆరోగ్యకరమైన కణాలకు నష్టం కలగకుండా కేవలం క్యాన్సర్ కణాలను మాత్రమే లక్ష్యంగా చేసుకుని చికిత్స అందించడం సాధ్యమవుతోందన్నారు."ప్రెసిషన్ థెరపీ" ద్వారా రోగి పరిస్థితిని బట్టి ప్రత్యేక చికిత్స అందిస్తున్నా




మని, దీనివల్లచికిత్సఫలితాలుమరింత మెరుగుపడుతున్నాయని చెప్పారు. అలాగే "కార్–టి సెల్ థెరపీ"ను "లివింగ్ డ్రగ్"గా అభివర్ణిస్తూ, రోగి స్వంత కణాలను శిక్షణ ఇచ్చి క్యాన్సర్ కణాలపై పోరాడే విధంగా మార్చడం ఈ విధానంలోని ప్రత్యేకత అని తెలిపారు. ఈ థెరపీ ద్వారా కొన్ని క్లిష్టమైన రక్త క్యాన్సర్ కేసుల్లో కూడా ఆశాజనక ఫలితాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు.ఆధునిక బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్ పద్ధతుల వల్ల రోగులు ఎక్కువకాలం మెరుగైన జీవన ప్రమాణాలతో జీవించే అవకాశాలు పెరిగాయని ఆయన అన్నారు. గతంలో అందుబాటులో లేని పలు అధునాతన చికిత్సలు ఇప్పుడు భారతదేశంలో కూడా సామాన్య ప్రజలకు అందుబాటులోకి వస్తుండటం వైద్య రంగంలో సానుకూల పరిణామమని డాక్టర్ శ్రీనివాస్ చక్రవర్తి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ సిబ్బంది శ్రీకాంత్, మహేందర్ పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలి.

కలెక్టర్ చిత్రా మిశ్రా
బక్రీద్ పండుగ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

కరీంనగర్ బ్యూరో, మే 13( ప్రజాజ్యోతి ) బక్రీద్ పండుగను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకునేలా అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు






చేపట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు.
బక్రీద్ పండుగ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో పాటు ముస్లిం మత పెద్దలతో బుధవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, జిల్లా స్థాయి అధికారులు, ముస్లిం మత పెద్దలు, కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. పండుగ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ముస్లిం మత పెద్దల సూచనలు, సలహాలను స్వీకరించి అధికారులకు పలు దిశానిర్దేశాలు చేశారు. బక్రీద్ నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయం తో పని చేయాలని కలెక్టర్ సూచించారు. పశువుల అక్రమ రవాణా నిరోధానికి పకడ్బందీ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈద్గాల వద్ద అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు నమాజ్ సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.మసీదుల పరిసరాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా వేస్ట్ కవర్లను పంపిణీ చేయాలని సూచించారు. తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా సమయానికి నీరు అందేలా చూడాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ★ బక్రీద్ పండుగ సందర్భంగా అన్ని రకాల భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. నగరంలో పూర్తి స్థాయి బందోబస్తు నిర్వహిస్తూ పండుగను సామరస్య వాతావరణంలో నిర్వహించుకు నేలా చర్యలు తీసుకుంటున్నా మని పేర్కొన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ డి శ్రీనివాస్ రెడ్డిఅడిషనల్ డీసీపీ వెంకటరమణ ఆర్డీవోలు కే మహేశ్వర్ రమేష్ బాబు, జిల్లాస్థాయి అధికారులు ముస్లిం మత పెద్దలు కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ.. ప్రతిరోజు 130 మందికి వితరణ

ఎండ, నీడ తేడా లేకుండా కష్టపడుతున్న కూలీలకు సేవ చేయడంలోనే అసలైన ఆనందం ఉందని సర్పంచ్ ముద్దం నగేష్ పేర్కొన్నారు.

గంగాధర మే 13: (ప్రజా జ్యోతి) ఎండ నీడ అనే తేడా లేకుండా కష్ట పడుతున్న కూలీలకు సేవ చేయడంలోనే అసలైన ఆనందం ఉందని గంగాధర మండలం ఉప్పర మల్యాల సర్పంచ్ ముద్దం నగేష్ పేర్కొన్నారు. బుధవారం గ్రామంలోని ఉపాధి హామీ కూలీలకు సర్పంచ్ నగేష్, ఎంపీడీవో డి.
రాము చేతుల మీదుగా ఉచిత మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. వేసవి ఎండలు తీవ్రంగా ప్రారంభమైన నేపథ్యంలో కూలీల దాహార్తిని తీర్చేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రతిరోజు సుమారు 130 మందికి మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అవసరమైతే మరింత మందికి కూడా



అందజేయడానికి సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. వేసవికాలంలో చల్లని మజ్జిగ అందించడం ద్వారా కూలీలకు ఉపశమనం కలిగించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాజు, పాల్గొన్నారు.



## ఐ కె పి సెంటర్లను తనిఖీ చేసిన అదనపు జిల్లా గ్రామీణాభివృది అధికారి

ఇల్లంతకుంట మే13(ప్రజజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని నిర్వహిస్తున్న ఐ కె పి సెంటర్లను బుధవారం నాడు అదనపు జిల్లా గ్రామీనాభివృద్ధి అధికారి శ్రీనివాస్ కంది కట్కూర్, కిస్తారావు పల్లె, వల్లంపట్ల లో ఐ కె పి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ సెంటర్లలో కొనుగోలు వేగవంతం చేయాలని, రవాణా లో ఇబ్బంది లేకుండా లారీల తో పాటు ట్రాక్టర్ల ను వినియోగించాలని సూచించారు. కొనుగోళ్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఏ.పి.యమ్. కుమారస్వామి, సి. సి రాజేశ్వరి, మండల సమాఖ్య అధ్యక్షురాలు కట్ట సౌమ్య, రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

# పశు యాజమానులు తప్పనిసరిగా మీ ఇళ్లల్లో సంరక్షించుకోవాలి,

ఎండపల్లి, మే 13, ప్రజా జ్యోతి మండల కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా రహదారి, రోడ్లుపై పశువు లు సంచరిస్తుండడంతో ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశాలు ఉన్నాయి రహదారిపైనే కాకుండా కాలనీల్లోని అంతర్గత రోడ్లపైనా ఇష్టారీతిన సంచరిస్తుండడం వల్ల ప్రజలకు ఇబ్బందికరంగా మారు తోంది. ద్విచక్రవాహనదారులు వాటిని తప్పించే ప్రయత్నంలో ప్రమాదాల బారిన పడే అవకాశాలు లేకపోలేదు,కొన్ని సందర్భాల్లో రహదారిపై పశువులు పోట్లాడుకుం టూ పక్క నుంచి వెళ్లే వాహదారులపై పడుతుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా వెల్గటూర్ ఎస్సై ఉదయ్ కుమార్ పశువుల యాజమానులకు కొన్ని సూచనలు చేస్తూ,పశువుల యజమానులు తమ ఆవులు, ఎద్దులు,,గేదెలను రాత్రి సమయంలో తప్పనిసరిగా తమ ఇళ్ల వద్ద , సురక్షితమైన ప్రదేశాల్లో కట్టివేసుకోవాలనీ,ఎలాంటి పరిస్థితుల్లోనూ రాత్రివేళలోబయట రోడ్లపై,ఖాళీ ప్రదేశాల్లో వదిలివేయరాదనీ, ఒకవేళ రాత్రి సమయంలో యజమానులు లేకుండా సంచరిస్తున్న పశువులు గుర్తించిన పక్షంలో,వాటిని వీధి పశువులుగా గుర్తించి గ్రామపంచాయతీ అధికారుల సహకారంతో ప్రభుత్వ అధీనంలోకి తీసుకునే చర్యలు చేపడతామని తెలియజేస్తూ, ప్రజలు



పోలీసు శాఖకు సహకరించి తమ పశువులను సంరక్షించుకోవడంతో పాటు అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే,వెంటనే వెల్గటూర్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఒక ప్రకటనలో కోరారు,

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం తో పేదల కల సాకారం,

ఎండపల్లి, మే 13, ప్రజా జ్యోతి గ్రామ అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ప్రజా పాలనలో భాగంగా మండలంలోని ఉండేడ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబమైన గంధం జ్యోతి సత్యనారాయణ ,ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సంబంధించిన స్లాబ్ పనులకు బుధవారం రోజున గ్రామ సర్పంచ్ ఆవుల మమత తిరుపతి లబ్ధిదారులతో కలిసి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించడం జరిగినది.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆశీర్వాదాలతో గ్రామ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం పనిచేస్తానని గ్రామస్తుల సహకారంతో గ్రామాన్ని అత్యున్నత స్థాయిలో తీర్చిద్దుతానని ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంతో పేదల సొంతింటి కల నెరవేరబోతుందని ఆశాభవం వ్యక్తం చేశారు,



# జనగణనపై ప్రజలకు అవగాహన

## ప్రతి ఒక్కరు తమ ఇంటి వివరాలను విధిగా అందించాలి

## తాసిల్దార్ డి.మారుతీ రెడ్డి

గంభీర్రావుపేట మే 13 (ప్రజా జ్యోతి); కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జనగణలలో భాగంగా గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలకు తహసిల్దార్ మారుతీ రెడ్డి అధ్యక్షతన జనగణ పై ప్రజలకు బుధవారం



రోజున అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జన గణన లో భాగంగా ఈనెల 11 నుండి ఇంటింటి గణన ప్రారంభించడం జరిగిందని దీనికి మండలంలోని ప్రజలు ప్రతి ఒక్కరు తమ ఇంటి వివరాలతో పాటు కుటుంబ వివరాలను ఇంటింటికి వచ్చి వివరాలు సేకరించి ఎనిమరేటర్ లకు ఇచ్చి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేందర్, ఆర్ ఐ ప్రశాంత్ సూపర్వైజర్లు ఏ సుజాత, ఎన్ లత, కంప్యూటర్ ఆపరేటర్ దేవరాజులతోపాటు ఎన్యూమరేటర్స్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతులందరికీ ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి



చొప్పదండి, మే 13 ( ప్రజాజ్యోతి): చొప్పదండి మండలంలోని అన్ని గ్రామాల పట్టాదారు పాసుపుస్తకం ఉన్న రైతులందరూ రైతు నమోదు ( ఫార్మర్ రిజిస్ట్రీ) మే 31లోపు తప్పకుండా నమోదు చేసుకోవాలని ఏ ఓ మమత ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రైతు నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే కేంద్ర ప్రభుత్వ పథకాలు, ఎరువుల కొనుగోలుకు, పంట రుణాలు ధాన్యం విక్రయా లకు అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులందరూ వారికి సంబంధించిన వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి రైతు నమోదు చేసుకోవాలని కోరారు.

# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ

గంగాధర మే 13: (ప్రజా జ్యోతి): గంగాధర మండలంలోని మధుర నగర్ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న ఉపాధి కూలీలకు మధుర నగర్ గ్రామ సర్పంచ్ వేముల భాస్కర్, ఉప సర్పంచ్ తూము రాజు కుమార్ లు మజ్జిగను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఉపాధి కూలీలు ఎంతో కష్టపడి



ఎండలో ఉపాధి పనులు చేస్తున్నారని వారి దహార్తిని తీర్చడానికి తాము వారికి మజ్జిగను అందజేయడం జరిగిందని అయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తూము రాజు కుమార్, స్థానిక పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి కూలీలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నర్సింగాపూర్‌లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

## హాజరైన మాజీ ఎంపీటీసీ అజయ్ పాల్ రెడ్డి

ధర్మారం,మే13 (ప్రజా జ్యోతి న్యూస్): మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో బుధవారం నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ,వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి విడతల వారీగా రూ.5 లక్షల



ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు.అలాగే రెండో విడతలో కూడా అర్హులైన పేదలకు ఇండ్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.గృహప్రవేశం చేసిన గుండేటి అంజనేయులు,రవళి దంపతులు ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పత్తిపాక తాజా మాజీ ఎంపీటీసీ బద్దం అజయ్ పాల్ రెడ్డి,గ్రామశాఖ అధ్యక్షుడు అరుకొంతం స్వామిరెడ్డి,కార్యనిర్వాహక అధ్యక్షుడు బద్దం మహిపాల్ రెడ్డి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్గం భూమేష్, అన్నాడి నాగేంద్రరెడ్డి,స్వర్గం రాములు,గోమ్ముల గోపాల్ రెడ్డి, అరవింద్, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఐకేపీ కేంద్రాన్ని తనిఖీ చేసిన తహాశీల్దార్

గంగాధర మే 13: (ప్రజా జ్యోతి): మండలంలోని గట్టు భుత్కూర్, గర్శ కుర్తీ, గ్రామాలలోని ఐకేపీ వడ్ల కొనుగోలు కేంద్రాలను బుధవారం తహాశీల్దార్ అంబటి రజిత తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ ఐకేపీ రిజిస్టర్లను పరిశీలించారు. కేంద్రాలలో ఉన్న వడ్ల బస్తాల వివరాలను, ఇంత వరకు ఎంత ధాన్యం మిల్లులకు తరలించారు అనే వివరాలను, ఐకేపీ సిబ్బందిని అడుగి తెలుసుకున్నారు. ఎప్పటి కప్పుడు కొనుగోళ్లు చేపట్టి రైతులకు ఇబ్బందులు కలగకుండా తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గిర్ధ వార్ సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలకు నాణ్యమైన విద్య



**ముదిగొండ మే 14 (ప్రజా జ్యోతి )** ప్రాథమిక పాఠశాల పమ్మి లో జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి డి రమణయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సకల సౌకర్యాలు ఉన్నాయని, విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని, ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు ఉన్నారని, ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో 100% ఫలితాలు సాధించామని, ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెడుతున్నామని, 21 వస్తువులతో ప్రభుత్వం ఎడ్యుకేషన్ కిట్టును అందజేస్తుందని తెలియజేసినారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి సురేష్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా నమోదు కోసం ప్రాథమిక పాఠశాలలో ఎన్నో నూతన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వడ్డే మాధవరావు, వార్డ్ మెంబర్ సతీష్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సైబర్ నేరస్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

– ఇన్స్పెక్టర్ భానుప్రకాష్



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** ఖమ్మం పట్టణంలోని ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్ లో సైబర్ మోసం ఫిర్యాదు పై కేసు నమోదు చేయనైనది. ఇట్టి పిర్యాదులో బాధితుడు ఖమ్మం అర్బన్ పరిధిలోని బాలాజీనగర్‌కు చెందిన వ్యక్తి తన క్రెడిట్ కార్డు, బ్యాంకు ఖాతా నుండి అనధికారికంగా డబ్బుల ను సైబర్ మోసాగాలు మాయం చేసినట్లు ఫిర్యాదు నమోదు చేశారు. ఫిర్యాదుదారుడి కథనం ప్రకారం, బాధితుడికి ఒక మొబైల్ నంబర్ నుండి ఏపీకే ఫైల్ పంపబడింది. ఆ ఫైల్‌ను ఓపెన్ చేసిన తర్వాత మొబైల్ ఫోన్ హ్యాక్ అయినట్లు భావిస్తున్నారు.అనంతరం, తన క్రెడిట్ కార్డు ద్వారా సుమారు రూ 1,00,000,బ్యాంకు ఖాతా నుండి రూ 12,200 అనధికారికంగా లావాదేవీలు జరిగినట్లు పేర్కొన్నారు. ఇట్టి లావాదేవీల సమాచారం వచ్చిన వెంటనే బాధితుడు బ్యాంక్ కస్టమర్ కేర్‌ను సంప్రదించి, ట్రాన్సాక్షన్లను నిలిపివేయాలని కోరినట్లు తెలిపారు. వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ సెంటర్ 1930 కు ఫోన్ చేసి పిర్యాదు నమోదు చేసినట్లు గా తెలిపినరు తరువాత ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు ఇచ్చినారు ఇట్టి పిర్యాదు పై క్రై .నేం.254/2026 ఖ/o. 318(4) దీమీ 66ఙ ఙ ాజు క్రింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తు నిర్వహిస్తున్నారు.ప్రజలకు విజ్ఞప్తి: ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని,నిరుద్యోగులను, ఇంట్లో ఉండే మహిళలు, ఇతరులకు అధిక లాభాలు వస్తాయని పెట్టుబడులు పెట్టాలని వారిని ప్రలోభపెట్టి అమాయక ప్రజల బ్యాంక్ ఖాతాల నుండి నేరస్తుల ప్రమేయం లేకుండా సైబర్ నెరస్తూ లు డబ్బులను నేరస్తుల ఖాతాలకు మళ్లిస్తున్నారు. పెట్టుబడులు పెట్టే ముందు వాస్తవికతను పరిశీలించి పెట్టు బడులు పెట్టాలని,అనధికారిక ఏపీకే ఫైల్స్ ను క్లిక్ చేయవదు. సైబర్ నెరగాలు ఇతర మార్గాల ద్వారా బాధితుల బ్యాంక్ ఖాతాలు ఖాళీ చేస్తారు కావున అప్రమత్తంగా వుంటే ఇట్టి సైబర్ నేరాల ను నీయంత్రించ వచ్చు అని ప్రతి ఒక్కరూ ఇట్టి సైబర్ నేరాల పై అవగాహన తో వ్యవహరించాలి.

### టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆమోదంతో
### ఇల్లందు నియోజకవర్గంకామేపల్లి మండల అధ్యక్షులుగా గుజ్జర్లపుడి రాంబాబును
## ప్రకటించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆమోదంతో ఇల్లందు నియోజకవర్గంలోని కామేపల్లి మండల అధ్యక్షులుగా గుజ్జర్లపుడి రాంబాబు ను నియమించినట్లు తెలియజేశారు.అదేవిధంగా ప్రతి గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనైనదని. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ గత దశాబ్దకాలంగా కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించిన మాజీ మండల అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా వారికి అధినాయకత్వ సహకారంతో పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు, అదే విధంగా నూతనంగా కామేపల్లి మండల అధ్యక్షులు గుజ్జర్లపుడి రాంబాబు కు అభినందనలు తెలిపారు.అదే విధంగా ఈ కామేపల్లి మండల కమిటీ అధ్యక్షనియామకానికి సహకరించిన టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఇల్లందు నియోజకవర్గ శాసనసభ సభ్యులు కోరం కనకయ్య కు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు, మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ కేంద్ర మంత్రి వర్యులు రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి,పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి లకు ధన్యవాదాలు తెలిపారు.

### కల్లూరులో జనగణన
## విధానాన్ని పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



**కల్లూరు మే 14 ప్రజా జ్యోతి** సెన్సెస్ ప్రక్రియలో భాగంగా కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న జనగణన కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ సి.హెచ్. రాజశేఖర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు వార్డుల్లో పర్యటించిన కమిషనర్, ఎన్యుమరేటర్లు ఇంటింటికీ వెళ్లి ప్రజల వివరాలను నమోదు చేస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. వివరాల సేకరణలో పాటిస్తున్న విధానాలు, ఉపయోగిస్తున్న మొబైల్ యాప్, ఫారాలను ఆయన స్వయంగా పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కమిషనర్ జనగణన దేశాభివృద్ధికి కీలకమని, ప్రజల వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా ఖచ్చితత్వంతో నమోదు చేయాలని కమిషనర్ రాజశేఖర్ సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వ పథకాల రూపకల్పనకు సరైన గణాంకాలే ఆధారమని, కాబట్టి ఈ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.అదేవిధంగా జనగణన సిబ్బంది ఇంటికి వచ్చినప్పుడు ప్రజలు సహకరించాలని, పూర్తి, సరైన సమాచారం అందించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. తప్పుడు సమాచారం ఇవ్వడం వల్ల భవిష్యత్తులో సంక్షేమ పథకాలు అందడంలో ఇబ్బందులు తలెత్తుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్, ఆర్ఐలు, వార్డు అడ్మిన్ కార్యదర్శులు, ఎన్యుమరేటర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు సామాగ్రి పంపిణీ

– మజ్జిగ, మంచినీరు అందజేసిన సర్పంచ్



**పినపాక,మే 14(ప్రజాజ్యోతి):** పొట్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చిన్న చెరువు వద్ద కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను గ్రామ సెక్రటరీ సందీప్, సర్పంచ్ సమ్మయ్య సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ పనిచేస్తున్న కూలీలకు గడ్డపలుగులు, తట్టలు పంపిణీ చేశారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కూలీల ఆరోగ్య రక్షణ కోసం చల్లని మజ్జిగ, నీరు అందజేశారు. కూలీలు ఎండలో పనిచేస్తున్న సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మద్దెల సమ్మయ్య, పంచాయతీ కార్యదర్శి సందీప్, వార్డు సభ్యుడు తొలేం మల్లేష్ పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తొలేం కృష్ణ, చర్ప అనంతరావు, పోలిపోయిన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పంట అవశేషాలు తగలబెట్టొద్దు

– రైతులంతా ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలి – ఎస్ విజయచంద్ర వ్యవసాయ సహాయ సంచాలకులు, మధిర



**ముదిగొండ మే 14 (ప్రజా జ్యోతి )** ముదిగొండ మండలం వనంవారి కృష్ణాపురం మరియు కమలాపురం గ్రామాలలో రైతుల సమావేశం నిర్వహించిన మధిర వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్ విజయ్ చంద్ర పలు సూచనలు చేశారు. రైతులు ఎవరు పంట అవశేషాలు తగలపెట్టవద్దని దాని వలన భూమిలో మేలు చేసే సూక్ష్మ జీవులు చనిపోవటమే కాకుండా భూ భౌతిక పరిస్థితి పాడవుతుందని దాని వలన భూమిలో ఉన్న సేంద్రియ పదార్థం నాశనమై పంట దిగుబడి తగ్గుతుందని రైతులకు తెలియజేశారు. అలాగే పంట అవశేషాలు కాలపెట్టడం వలన ఆస్తులు కూడా తగలబడే అవకాశం ఉందని కాబట్టి ఎవరు పంట అవశేషాలు తగలబెట్టొద్దని తెలియజేశారు. అలాగే రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలని భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వ పథకాలన్నీ అమలు కావాలన్నా యూరియా కొనుగోలు చేయాలన్న మరియు పిఎం కిసాన్ డబ్బులు జమ కావాలన్నా కచ్చితంగా ఫార్మా రిజిస్ట్రి చేసుకోవాలని రైతులను కోరారు. రైతులంతా సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలని సూచించారు. అంతేకాకుండా రాత్రిపూట గ్రామాలలోకి ఆటోలలో వచ్చి విత్తనాలు ఎవరైనా విక్రయించినట్లయితే వెంటనే సంబంధిత వ్యవసాయ అధికారి ఫిర్యాదు చేయాలని రైతులను కోరారు. అలాగే లైసెన్స్ పొందిన డీలర్ దగ్గర తప్ప మరి ఎక్కడ విత్తనాలను కొనుగోలు చేయవద్దని అలాగే కొనుగోలు చేసిన విత్తనాలకు రసీదు మరియు దాని ప్యాకెట్ చివరి వరకు దాచి పెట్టుకోవాలని రైతులకు సూచించారు. బీటీ త్రీ విత్తనాలను ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయవద్దని ఎవరైనా గ్రామాలలో బీటీ త్రీ విత్తనాలు అమ్ముతున్నట్లయితే వెంటనే ఫిర్యాదు చేయాలని తెలిపారు. అలాగే పంట మార్పిడి లో భాగంగా అందరూ ఖచ్చితంగా ఆయిల్ పామ్ వేసుకోవాలని తద్వారా రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని రైతులకు సూచించారు. ఒక ఎకరానికి 50 వేల రూపాయలు సబ్సిడీ ప్రభుత్వం కల్పిస్తుందని నాలుగు సంవత్సరాల తర్వాత 30 ఏళ్ల వరకు ప్రతినెల ఆదాయం వస్తుందని కాబట్టి రైతులు ఆయిల్ ఫామ్ వైపు మొగ్గు చూపాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సరిత ఏఈఓలు రవి , ఇందు భవానీ మరియు రైతులు పాల్గొన్నారు.

### మలుపు వద్ద మట్టికుప్పలు
# జాతీయ రహదారిపై ప్రమాద ఘంటికలు





**పాల్వంచ, మే 14, ప్రజాజ్యోతి:** పాల్వంచ -- కొత్తగూడెం జాతీయ రహదారిపై వాహనదారులకు ప్రాణహాని పొంచి ఉంది. పైప్‌లైన్ మరమ్మతుల కోసం రోడ్డుపక్కన తవ్విన గుంతలు, తీసిన మట్టిని రహదారిపైనే వదిలేయడంతో ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. పాల్వంచ నుంచి కొత్తగూడెం వెళ్లే జాతీయ రహదారిలో ఎన్ఎండీసీ గేట్ ఎదురుగా ఈ దృశ్యాలు కనిపిస్తున్నాయి. రోడ్డు మలుపు ప్రాంతంలోనే గుంత తవ్వి, మట్టిని రహదారిపై పోయడం వల్ల వాహనదారులు దగ్గరికి వచ్చే వరకు అడ్డంకులు కనిపించని పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, రాత్రి వేళల్లో ప్రయాణించే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశముంది. వేగంగా వచ్చే వాహనాలు ఒక్కసారిగా మట్టికుప్పలను గమనించి నియంత్రణ కోల్పోతే ప్రమాదాలు సంభవించే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పైప్‌లైన్ మరమ్మతుల పనులు చేపట్టిన సంబంధిత అధికారులు కనీస భద్రతా చర్యలు తీసుకోకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రమాద సూచిక బోర్డులు, హెచ్చరిక లైట్లు, బ్యారికేడ్లు ఏర్పాటు చేయకుండా పనులు నిర్వహించడం నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు, సంబంధిత కాంట్రాక్టర్లు మరియు స్థానిక కార్పొరేటర్ వెంటనే స్పందించి రోడ్డుపై ఉన్న మట్టిని తొలగించి, గుంతలను సురక్షితంగా మూసివేసి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. "యాక్సిడెంట్లు జరిగి ప్రాణ నష్టం వాటిల్లితే బాధ్యత ఎవరిది?" అని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు.

# మొబైల్ కోర్టుల రద్దు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

– మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు భద్రాచలం బార్ అసోసియేషన్ వినతిపత్రం



**భద్రాచలం, మే 14 (ప్రజాజ్యోతి):** షెడ్యూల్డ్ ఏరియాల్లో అమలులో ఉన్న మొబైల్ కోర్టుల వ్యవస్థను రద్దు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. ఆర్.టి. నెం.70, తేదీ 06-02-2026ను పునఃపరిశీలించి వెంటనే ఉపసంహరించుకోవాలని భద్రాచలం బార్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును భద్రాచలంలో కలిసి అసోసియేషన్ సభ్యులు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంత ప్రజలకు వేగవంతమైన న్యాయ సేవలు అందించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మొబైల్ కోర్టులను రద్దు చేసి, ఆ బాధ్యతలను తిరిగి ఆర్డీవోలు, సబ్ కలెక్టర్లకు అప్పగించడం వల్ల గిరిజనులు, పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని మంత్రికి వివరించారు. మొబైల్ కోర్టుల ఏర్పాటు వెనుక ఉన్న హైకోర్టు తీర్పులు, చట్టపరమైన అంశాలను ప్రభుత్వం పూర్తిస్థాయిలో పరిగణనలోకి తీసుకోకుండా ఈ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంత ప్రజలకు న్యాయం అందుబాటులో ఉండాలంటే ప్రభుత్వం జి.ఓ.ను తక్షణమే పునఃసమీక్షించాలని కోరారు. అనంతరం భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన కొడాలి శ్రీనివాసన్‌ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. న్యాయవాద వృత్తిలో ఆయన మరింత సేవా భావంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కూడా కొడాలి శ్రీనివాసన్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూసాల శ్రీనివాసాచారి, వలవల సురేష్ కుమార్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# భద్రాద్రి క్షేత్ర అభివృద్ధికి సీఎం ప్రత్యేక శ్రద్ధ

– ఈ నెలలోనే పునరుద్ధరణ పనుల ప్రారంభం: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**భద్రాచలం, మే 14, ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత ఌ జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ను దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానికి వచ్చిన మంత్రికి దేవస్థానం ఈవో దామోదర్ రావు, అర్చక స్వాములు దేవస్థాన సంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ముందుగా బలిపీఠం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి, అనంతరం గర్భగుడిలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అలాగే లక్ష్మీ తాయారు అమ్మవారు, ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చక స్వాములు స్వామివారి పట్టు వస్త్రాలు, జ్ఞాపికను అందజేసి తీర్థప్రసాదాలు అందించారు. దర్శనం అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి క్షేత్రం దక్షిణ భారతదేశానికే కాకుండా ప్రపంచవ్యాప్తంగా శ్రీరామ భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచిందన్నారు. ప్రతి ఇంట్లో, ప్రతి గ్రామంలో కళ్యాణం జరుపుకునే కలియుగ దైవంగా భద్రాద్రి రాముడు ప్రసిద్ధి చెందారని పేర్కొన్నారు. 1986లో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు హయాంలో భద్రాద్రి క్షేత్ర అభివృద్ధికి పునాది పడిందని, అదే సంవత్సరం మే 14న తాను మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశానని గుర్తుచేశారు. ఏ ప్రభుత్వంలో ఉన్నా భద్రాచలం పట్టణం, మన్యం ప్రాంతాలు, దేవస్థానం అభివృద్ధికి కృషి చేశానన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో భద్రాచలం దేవస్థానం పునరుద్ధరణ కార్యక్రమాలు ఈ నెలలో ప్రారంభం కానున్నాయని తెలిపారు. సుమారు రూ.350 కోట్ల వ్యయంతో దేవస్థానం అభివృద్ధి పనులకు ఇప్పటికే భూమిపూజ నిర్వహించామని, ఆగమ శాస్త్రం, వేద పండితుల సూచనలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని వెల్లడించారు. అలాగే భద్రాచలం దేవస్థానం అభివృద్ధితో పాటు పర్ణశాల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం వద్ద కూడా భక్తులకు ఇబ్బందులు కలగకుండా పనులు నిర్వహిస్తామని తెలిపారు. ఈ నెలలో దేవస్థానం, ఇరిగేషన్, ఆర్ అండ్ బి శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, పుష్కరాల నాటికి అభివృద్ధి పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ప్రసాద్ పథకానికి సంబంధించిన పనులు కూడా పుష్కరాల ఏర్పాట్లకు ఆటంకం కలగకుండా చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం సోడా చైర్మన్ పువ్వాడ దుర్గాప్రసాద్, సర్పంచ్ పూణెం కృష్ణ, భద్రాచలం తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, అర్చక స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షుల ఎంపిక





**ఇల్లందు మే 14, ప్రజా జ్యోతి :** ఇల్లందు కాంగ్రెస్ పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులను ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసి అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న సూచనల మేరకు టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గురువారం ఎంపిక చేశారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా భోళ్ల సూర్యం, మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా మండల రాం మహేష్ (రాము) లను నియమించడం జరిగింది. కోరం కనకయ్య కు మొదటి నుండి ప్రధాన అనుచరులలో బోళ్ల సూర్యం, మండల రాం మహేష్ ఉన్నారు. జడ్పీ చైర్మన్ గా కోరం కనకయ్య ఉన్నప్పటి నుంచి ఆయన ఆదేశాల మేరకు పని చేశారు. 2023 ఎన్నికల్లో కోరం కనకయ్య ఇల్లందు ఎమ్మెల్యేగా గెలుపొందడంలో కీలక పాత్ర పోషించారు. అంతేకాకుండా ఎమ్మెల్యేగా కోరం కనకయ్య మొదటినుండి తన వెంట ఉన్న ప్రతి ఒక్కరికి సరైన ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. అందులో భాగంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బోళ్ళ సూర్యం, మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా మాజీ వైస్ ఎంపీపీ మండల రాం మహేష్ (రాము) లను నియమించడం జరిగింది. కాగా ప్రస్తుత మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమితులైన మాజీ వైస్ ఎంపీపీ మండల రాం మహేష్ (రాము) సర్పంచుల విజయంతో పాటు మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఎంతో కృషి చేశారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమితులైన భోళ్ల సూర్యం సైతం పంచాయతీ ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపులో తనవంతు కృషి చేశారు. తమపై నమ్మకంతో పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి, టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, సహకరించిన డిసిసి అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, ఎమ్మెల్యే కోరం కనకయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అధినాయకత్వం ఆదేశాలు, టీపీసీసీ అధ్యక్షుడు, డిసిసి అధ్యక్షురాలు, ఎమ్మెల్యే సూచనల మేరకు ముందుకు సాగుతామని స్పష్టం చేశారు.

## బండి భగీరథ్ బెయిల్ పిటిషన్‌పై విచారణ

హైదరాబాద్,మే14(ప్రజాజ్యోతి): బండి భగీరథ్ ముందస్తు బెయిల్ పిషటన్‌పై విచారణనను హైకోర్టు వెకేషన్ బెంచ్ వారం రోజులకు వాయిదా వేసింది. నిందితుడు బండి సాయి భగీరథ్ తరపు న్యాయవాది హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా.. హైకోర్టు విచారణ వారం రోజులు వాయిదా వేసింది. భగీరథ్ దాఖలు చేసిన ముందస్తు, మధ్యంతర బెయిల్ పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో గురువారం సుదీర్ఘ విచారణ జరిగింది. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, మధ్యంతర బెయిల్‌పై నిర్ణయాన్ని శుక్రవారానికి వాయిదా వేయగా, ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను వారం రోజుల పాటు వాయిదా వేసింది. విచారణ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ కీలక అంశాలను లేవనెత్తారు. కరీంనగర్‌లో బాధితురాలిపై తప్పుడు కేసు నమోదు చేశారని కోర్టుకు తెలిపారు. బాధితురాలి తల్లి పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన సమయంలో, కరీంనగర్ పోలీసులకు సమాచారం ఇచ్చి కేసు నమోదు చేశారని వివరించారు. నిందితుడు కేంద్ర మంత్రి కుమారుడు కావడంతో ఈ కేసులో సాక్ష్యాధారాలను ప్రభావితం చేసే అవకాశం ఉందని పీపీ వాదించారు. అయితే, దీనిపై స్పందించిన హైకోర్టు.. 'ప్రతిసారీ నిందితుడు కేంద్ర మంత్రి కుమారుడని పదే పదే చెప్పాల్సిన అవసరం లేదు' అని వ్యాఖ్యానించింది. భగీరథ్ తరఫున అడ్వకేట్ కృష్ణకాంత్ తన వాదనలు వినిపిస్తూ.. ఈ కేసులో భగీరథ్‌పై 'పోక్సో' చట్టం వర్తించదని, ఇందుకు సంబంధించి పూర్తి ఆధారాలను కోర్టుకు సమర్పించామని తెలిపారు. యువతి మైనర్ అనే నెపంతో విచారణకు వెళ్లే సమయంలో భగీరథ్‌ను అరెస్ట్ చేసే అవకాశం ఉందని, అందుకే బెయిల్ పిటిషన్ దాఖలు చేసినట్లు పేర్కొన్నారు. 'బండి సంజయ్ కుమారుడు కావడంతోనే నిరాధారంగా పోక్సో చట్టాన్ని ప్రయోగించారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తూ పొలిటికల్ ట్రయల్స్ నిర్వహిస్తున్నారు. నిందితుడిని సామాన్యుడిలాగే పరిగణించి న్యాయం చేయాలి' అని ఆయన కోరారు. ఇక, తమ వాదనలు వినిపించడానికి సమయం కావాలని బాధితురాలి తరపు న్యాయవాది కోరడంతో, కోర్టు శుక్రవారం మధ్యంతర బెయిల్‌పై తుది నిర్ణయం తీసుకుంటామని వెల్లడించింది. కాగా, ముందస్తు బెయిల్ రావడానికి వారం సమయం పట్టేలా ఉండటంతో, ఆ వారం లోపు అరెస్టు కాకుండా ఉండేందుకు బండి భగీరథ్ న్యాయవాది మధ్యంతర బెయిల్ కోరారు. దీనిపై నేడు కోర్టు ఇచ్చే ఆదేశాలు బండి భగీరథ్‌కు కీలకం కానున్నాయి. బండి సాయి భగీరథ్ ఇంటరిమ్ ప్రొటెక్షన్ (మధ్యంతర రక్షణ)పై విచారణను వాయిదా వేస్తున్నట్టు హైకోర్టు తెలిపింది.బాలికపై లైంగిక దాడి, ఇతర నేరారోపణల నేపథ్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదైన విషయం తెలిసిందే. బండి సాయి భగీరథ్ కోసం గాలింపు చర్యలు మొదలు పెట్టిన పేట్ బషీరాబాద్ పోలీసులు మంగళవారం కరీంనగర్‌కు వెళ్లి, విచారణ నిమ్మిత్తం భగీరథ్‌ను వెంట తీసుకొని బుధవారం మధ్యాహ్నం 2గంటలకు పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో హాజరుకావాలని అతడి మేనమామ వంశీకృష్ణకు నోటీసులు కూడా అందజేశారు.

### 16 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో

# సర్ ప్రక్రియ

మొదటిపేజీ తరువాయి..

దమన్-దియు కేంద్ర పాలిత ప్రాంతాల్లో మూడో దశ 'సర్' పక్రియ నిర్వహించనున్నారు. కాగా, 'సర్' మూడో దశలో భాగంగా 3.94 లక్షల మందికి పైగా బూత్ స్థాయి అధికారులు (బీఎల్వోలు), జనాభా గణనకు రాజకీయ పార్టీలు నియమించిన 3.42 లక్షల మంది బూత్ స్థాయి ఏజెంట్ల (బీఎల్ఏల) సహాయంతో ఇంటింటికి వెళ్లి 36.73 కోట్ల మంది ఓటర్ల వివరాలు తనిఖీ చేస్తారని ఈసీ తెలిపింది. మే 30 నుంచి అక్టోబర్ 14 వరకు 'సర్' మూడో దశ పక్రియ జరుగుతుందని పేర్కొంది. జూలై 5 నుంచి అక్టోబర్ 21 వరకు ముసాయిదా ఓటర్ల జాబితాల ప్రచురణ కొనసాగుతుందని ఈసీ వెల్లడించింది.



### పొదుపు చర్యలకు దిగిన

# ఢిల్లీ ప్రభుత్వం



మొదటిపేజీ తరువాయి..

నిర్ణయాలు తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇచ్చిన పొదుపు సూత్రాల పిలుపు మేరకు ఢిల్లీ ప్రభుత్వం పలు సంస్కరణాత్మక చర్యలను ప్రకటించింది. ముఖ్యమంత్రి రేఖాగుప్తా ఆధ్వర్యంలో తీసుకున్న ఈ నిర్ణయాలు ప్రభుత్వ ఖర్చులు తగ్గించడం, ఇంధన వినియోగ నియంత్రణ, ప్రజా రవాణా ప్రోత్సాహంపై కేంద్రీకృతమై ఉన్నాయి. ట్రాఫిక్ రద్దీ తగ్గించడం, ఇంధన వినియోగాన్ని నియంత్రించడం లక్ష్యంగా ఢిల్లీ ప్రభుత్వం ఉద్యోగులకు వారానికి రెండు రోజులు వర్క్ ఫ్రం హోమ్ విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయం రేపటి నుంచే అమల్లోకి వస్తుందని సీఎం రేఖా గుప్తా ఆదేశాలు జారీ చేశారు. ఈ విధానం వల్ల ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే వాహనాల సంఖ్య తగ్గి, కాలుష్య నియంత్రణకు తోడ్పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ప్రభుత్వ ఖర్చులు తగ్గించడంలో భాగంగా సీఎం కాన్వాయ్‌లోని వాహనాల సంఖ్యను నాలుగుకు పరిమితం చేశారు. ఇందులో రెండు ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించాలని నిర్ణయించారు. ప్రజలకు ఆదర్శంగా నిలవాలనే ఉద్దేశంతో ఈ చర్యలు చేపట్టినట్లు ప్రభుత్వం తెలిపింది.

పౌరుల్లో దేశభక్తి, సామాజిక బాధ్యత పెంపొందించే లక్ష్యంతో 'నా భారతదేశం ? నా కర్తవ్యం' పేరుతో ప్రత్యేక ఉద్యమాన్ని ఢిల్లీ ప్రభుత్వం ప్రారంభించింది. ఈ కార్యక్రమం 90 రోజుల పాటు కొనసాగనుంది. ఇంధన పొదుపు, ప్రజా రవాణా వినియోగం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ ఉద్యమం ప్రధాన లక్ష్యం. ప్రభుత్వ ఉద్యోగులు, మంత్రులు, ఉన్నతాధికారులు ప్రతి సోమవారం తప్పనిసరిగా ఢిల్లీ మెట్రోలోనే ప్రయాణించాలని ప్రభుత్వం ఆదేశించింది. దీనిని 'మండే మెట్రో' పేరుతో ప్రత్యేక కార్యక్రమంగా అమలు చేయనున్నారు. ఈ నిర్ణయం ద్వారా ప్రజారవాణా వినియోగాన్ని ప్రోత్సహించడమే కాకుండా, ట్రాఫిక్ రద్దీ తగ్గించాలనే లక్ష్యాన్ని ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోంది. సామాన్య ప్రజలు కూడా వారంలో కనీసం ఒక రోజైనా 'నో వెహికిల్ డే' పాటించాలని ప్రభుత్వం సూచించింది. వ్యక్తిగత వాహనాల వినియోగాన్ని తగ్గించి, సైకిళ్లు, మెట్రో, బస్సులు వంటి పర్యావరణహిత రవాణా మార్గాలను వినియోగించాలని కోరింది. ప్రభుత్వ శాఖలు వచ్చే ఆరు నెలల వరకు పెట్రోల్, డీజిల్, ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు చేయొద్దని ప్రభుత్వం నిర్ణయించింది. అవసరమైతే ఇప్పటికే ఉన్న వాహనాలనే వినియోగించాలని ఆదేశాలు జారీ చేసింది. ఇది ప్రభుత్వ ఖర్చులను తగ్గించడమే కాకుండా, వనరుల సమర్థ వినియోగానికి దోహదపడుతుందని అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్‌ను 10 శాతం పెంచుతూ ఢిల్లీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రజా రవాణా వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ఈ చర్య తీసుకున్నట్లు తెలిపింది. ప్రభుత్వ వ్యయ నియంత్రణలో భాగంగా వచ్చే ఏడాది వరకు అన్ని విదేశీ అధికారిక పర్యటనలను పూర్తిగా రద్దు చేశారు. అత్యవసర పరిస్థితులు మినహా విదేశీ ప్రయాణాలకు అనుమతి ఉండదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఢిల్లీ ఇప్పటికే వాయు కాలుష్య సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు పర్యావరణ పరిరక్షణకు కీలకంగా మారే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. వర్క్ ఫ్రం హోమ్, మెట్రో వినియోగం, నో వెహికిల్ డే వంటి చర్యలతో వాహనాల సంఖ్య తగ్గి కాలుష్యం నియంత్రణలోకి వచ్చే అవకాశముందని భావిస్తున్నారు.

## మరోమారు తెరపైకి ఫార్ములా కేసు

మొదటిపేజీ తరువాయి..

ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ కోర్టు సమన్లు జారీ చేసింది. ఆయనతో పాటు ఏ2గా ఉన్న ఐఏఎస్ అధికారి అర్వింద్‌కుమార్, ఏ3 హెచ్‌ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి, ఏ4 స్పోర్ట్స్ కన్‌స్టలెంట్ కిరణ్ మల్లేశ్వర్‌రావుకు సమన్లు జారీ అయ్యాయి. జులై 31న విచారణకు రావాలని కోర్టు ఆదేశించింది. 2023లో నిర్వహించిన ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో నిబంధనలకు విరుద్ధంగా విదేశీ సంస్థకు రూ.55 కోట్లు మళ్లించినట్లు ఏసీబీ అభియోగపత్రంలో పేర్కొంది. ఇప్పటికే ఈ కేసులో కేటీఆర్, అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిలతో సహా ఎఫ్ఈఓ సంస్థ ప్రతినిధులను ప్రశ్నించింది. ఫార్ములా-ఈ కారు రేసు నిర్వహణలో జరిగిన అక్రమాలపై ఏసీబీ ఇప్పటికే లోతైన దర్యాప్తు జరిపి అభియోగపత్రాన్ని దాఖలు చేసింది. ఈ కేసులో ఏ1గా కేటీఆర్, ఏ2గా మాజీ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా బీఎల్ఎన్ రెడ్డిలను ఏసీబీ పేర్కొంది. వీరితో పాటు ఏ4గా స్పోర్ట్స్ కన్‌స్టలెంట్ కిరణ్ మల్లేశ్వర్ రావు, ఏ5గా ఎఫ్ఈఓ సంస్థపై కేసులు నమోదయ్యాయి. 2023లో హైదరాబాద్‌లో నిర్వహించిన ఫార్ములా-ఈ రేసు కోసం నిబంధనలకు విరుద్ధంగా విదేశీ సంస్థకు నిధులు మళ్లించారన్నదే ప్రధాన అభియోగం. హెచ్‌ఎండీఏ ఖాతా నుంచి సుమారు 55 కోట్ల రూపాయలను ఎఫ్ఈఓ సంస్థకు బదిలీ చేసినట్లు ఏసీబీ ప్రాథమికంగా గుర్తించింది. ముందస్తు అనుమతులు లేకుండానే ఇంత భారీ మొత్తాన్ని విదేశీ సంస్థకు ఎలా చెల్లించారన్న కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. ఇప్పటికే ఈ కేసులో కేటీఆర్, అరవింద్ కుమార్ సహా పలువురు ప్రతినిధులను ఏసీబీ అధికారులు ప్రశ్నించారు. తాజాగా ఏసీబీ కోర్టు ఈ కేసును విచారణకు స్వీకరించి సమన్లు జారీ చేయడంతో.. జూలై 31న కోర్టులో ఏం జరగబోతుందనేది ఇప్పుడు సర్వత్రా ఉత్కంఠ రేపుతోంది.

# పీఎంజే జ్యువెలరీ షాపు దోపిడీ కేసు

### కేసును ఛేదించిన కరీంనగర్ పోలీసులు
### సుబోధ్ గ్యాంగ్ పనిగా గుర్తించి అరెస్ట్
### మీడియా ముందుకు ముగ్గురు దోపిడీ దొంగలు
### రెక్కీ నిర్వహించి దోపిడీకి పాల్పడ్డట్లు ఎస్పీ వివరణ

కరీంనగర్,మే14(ప్రజాజ్యోతి): కరీంనగర్ పట్టణంలోని పీఎంజే జ్యువెలరీ షాపులో కాల్పులు జరిపి.. నగలు దోపిడీకి పాల్పడింది సుభోద్ సింగ్ గ్యాంగ్ అని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు రఘునాథ్ కర్మాకర్ అలియాస్ జరిగాసింగ్ అని చెప్పారు. గురువారం కరీంనగర్‌లో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సీపీ గౌస్ ఆలం విలేకర్లతో మాట్లాడుతూ ఈ దోపిడీకి సంబంధించిన వివరాలను వెల్లడించారు. మొత్తం 161.4 తులాల బంగారు ఆభరణాలను ఈ గ్యాంగ్ దొంగతనం చేసిందని వివరించారు. మొత్తం వీటి విలువ రూ. 82 లక్షలు ఉంటుందన్నారు. బిహార్‌కు చెందిన సుభోద్ గ్యాంగ్‌కి.. గోల్డెన్ తీఫ్‌గా పేరుందని గుర్తు చేశారు. పీఎంజే జ్యువెలరీ షాపులో ముందుగా రెక్కీ నిర్వహించి.. అనంతరం ఈ దోపిడీని ఈ గ్యాంగ్ చేసిందన్నారు. జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ సరిహద్దుల్లోని మెహతాబ్ వద్ద ఈ ముఠా సెల్ ఫోన్, సిమ్స్ కొనుగోలు చేసినట్లు తమ విచారణలో వెల్లడైందన్నారు. ఖమ్మం, సిద్ధిపేట, పెద్దపల్లి, కరీంనగర్‌లలో బంగారు షాపులపై ఈ గ్యాంగ్ రెక్కీ నిర్వహించిందని చెప్పారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు జాగీరా సింగ్ సహా ప్రద్యుమన్, మెహతాబ్ ఖాన్‌లను అరెస్ట్ చేశామని సీపీ తెలిపారు. వీరు నకిలీ ఆధార్, నకిలీ బైక్ నెంబర్లు, నకిలీ పేర్లతో తిరుగుతూ ఈ దోపిడీలకు పాల్పడతారని సీపీ గౌస్ ఆలం వివరించారు. రెండు నెలల ముందు ఈ గ్యాంగ్ తెలంగాణకు వచ్చిందని సీపీ గౌస్ ఆలం వివరించారు. ముగ్గురు నిందితులను పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మీడియాకు చూపించారు. నిందితులను 12 రోజుల పాటు దోపిడీ దొంగల కేసులో పోలీసులు ఆపరేషన్ నిర్వహించారు. బంగారం దోపిడీ కేసులో సుబోధ్ సింగ్ ప్రధాన నిందితుడు అని పోలీసులు తెలిపారు. దోపిడీ తర్వాత రైలు, బస్సు ద్వారా తప్పించుకునేందకు ప్రయత్నించారు. దోపిడీకి రెండు నెలల క్రితమే రెక్కీ నిర్వహించారని పేర్కొన్నారు. ఈ గ్యాంగ్‌పై పలు రాష్ట్రాల్లో కేసులు ఉన్నాయి. బీహార్, పశ్చిమ బెంగాల్ ఝార్ఖండ్ రాష్ట్రాల్లో సుబోధ్ సింగ్ ముఠా చోరీలకు పాల్పడిందన్నారు. చాకచక్యంగా నిందితులను పట్టుకున్న పోలీసులను సీపీ అభినందించారు. పిస్టల్స్‌తో వచ్చిన ఐదుగురు



దొంగలు.. సిబ్బందిపై కాల్పులు జరిపి సుమారు కిలోన్నరకుపైగా బంగారం ఎత్తుకెళ్లారు. దొంగలు జరిపిన కాల్పుల్లో షాపు సేల్స్ మేనేజర్ ముస్తాక్ అలీతో పాటు సిబ్బంది కమల్, మధుకర్, సెక్యూరిటీ గార్డు రాజేశ్ తీవ్రంగా గాయపడ్డారు. షాపులోకి ఎంటరైన ఐదు నిమిషాల్లోనే పని ముగించుకున్న దొంగలు.. బయటికి పరుగెత్తి పల్సర్, అపాచీ బైక్‌లపై పరారయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు పది నిమిషాల్లోనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. గాయపడిన సిబ్బందిని ఆస్పత్రికి తరలించారు. సీసీ ఫుటేజీల ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. ఎంపీ బండి సంజయ్ ఆఫీస్, జిల్లా జడ్జి ఇంటికి సమీపంలోనే సినీ ఫక్కీలో భారీ చోరీ జరగడంతో తీవ్ర కలకలం రేగింది.

# కేరళ సీఎంగా వీడీ సతీశన్

మొదటిపేజీ తరువాయి..

అయితే ముఖ్యమంత్రి పదవికి పోటీ ఎక్కువగా ఉండటంతో సతీశన్ ఎంపికకు అధిష్ఠానం పది రోజుల సమయం తీసుకోవడం గమనార్హం. కొచ్చికి సమీపంలోని నెట్టూర్‌లో 1964లో వీడీ సతీశన్ జన్మించారు. వృత్తిరీత్యా న్యాయవాది అయిన ఆయన.. సామాజిక కార్యకర్తగానూ పేరొందారు. కేరళ విద్యార్థి విభాగంతో ఆయన రాజకీయ ప్రస్థానం మొదలైంది. తర్వాత యూత్ కాంగ్రెస్‌లో చేరి, పార్టీని బలంగా ముందుకు తీసుకెళ్లారు. మంచి వక్తగానూ గుర్తింపు వచ్చింది. తర్వాత కాంగ్రెస్‌లో ఒక్కో మెట్టూ ఎక్కుతూ ప్రజానేతగా, ఎలాంటి గ్రూపు రాజకీయాలకు తావివ్వకుండా సంస్కరణాభిలాషిగా ఎదిగారు. 2001లో పరావుర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలో నిలిచి, వరుసగా ఆరుసార్లు విజయం సాధించారు. 2021లో ఆయన కెరీర్ మలుపు తిరిగింది.



ఆ ఎన్నికల్లో ఎల్‌డీఎఫ్ గెలుపొందగా.. యూడీఎఫ్ విపక్షానికే పరిమితమైంది. కానీ ఆయన అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా నియమితులయ్యారు. పాలనాపరంగా ఎలాంటి అనుభవం లేని సతీశన్‌ను ప్రతిపక్ష నేతగా నియమిస్తూ తీసుకున్న నిర్ణయంపై అప్పట్లో పలువురు అనుమానం వ్యక్తంచేశారు. కానీ ఎల్‌డీఎఫ్‌ను ఎదుర్కొనే నేతగా తనను తాను నిరూపించుకున్నారు. అవినీతి, గోల్డ్ స్మగ్లింగ్ వివాదం, శాంతి భద్రతలు, పరిపాలనాపరమైన వైఫల్యాలను ఎత్తిచూపి పినరయి విజయన్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టారు. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ పరాజయాలతో సతమతమవుతుంటే.. రాష్ట్రంలో మాత్రం హస్తం పార్టీ శ్రేణుల్లో ఆయన ఉత్సాహం నింపారని రాజకీయ విమర్శకులే అంగీకరించిన సందర్భాలున్నాయి. ఎన్నికల వేళ రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించిన.. విజయన్(ఖతినిజీసజాతి ÷ఎతితీజాజీని) కు ప్రధాన పోటీదారుగా తనను తాను నిరూపించుకున్నారు. క్షేత్రస్థాయిలోకి బలంగా చొచ్చుకెళ్లారు. అందుకే సీఎం ఎంపిక కోసం ఏఐసీసీ పరిశీలకులు జరిపిన అభిప్రాయ సేకరణలో కూడా ఇదే విషయం వెల్లడైంది. పార్టీ ఎమ్మెల్యేల్లో అత్యధికులు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ నాయకత్వం వైపు మొగ్గు చూపగా, ప్రజల్లో మటుకు సతీశన్ పేరు ఎక్కువగా వినిపించింది. దాంతో ప్రజాభిప్రాయం వైపే మొగ్గు చూపిన అధిష్ఠానం చివరకు ఆయన్నే సీఎం పదవికి ఎంపిక చేయాల్సివచ్చింది.

## అత్యుత్తమ మార్కులు సాధించిన బిసి విద్యార్థులు

### ప్రతిభా పురస్కారాలు అందచేసిన మంత్రులు

హైదరాబాద్,మే14(ప్రజాజ్యోతి): బంజారాహిల్స్ కొమురంభీం భవన్ లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బీసీ గురుకులాలు సంక్షేమ హాస్టళ్లలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేసారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రులు పొన్నం ప్రభాకర్,వాకిటి శ్రీహరిలు వీటిని అందించారు.కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు , బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ , బీసీ డెడికేషన్ కమిషన్ చైర్మన్ బి. వెంకటేశ్వర్లు, రాజ్య సభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, బీసీ సంక్షేమ శాఖ సెక్రటరీ బాలమయాదేవి , ఎంజేపి సెక్రటరీ సైదులు, బీసీ కమిషన్ సభ్యులు,బీసీ సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి మాట్లాడుతూ.. విద్య వినయాన్ని ఇస్తుంది, వినయం వ్యక్తిని గొప్పవాడిని చేస్తుందని ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. విద్య ప్రపంచాన్ని మార్చడమే కాకుండా, బానిసత్వం నుంచి బయటకు తీసుకు వస్తుందని నెల్సన్ మండేలా, మహాత్మా జ్యోతిరావు పూలే లు చెప్పారని గుర్తుచేశారు. తెలంగాణ రైజింగ్ లో ప్రతి విద్యార్థి భాగం కావాలి.విద్య ఎవరి సొత్తు కాదు, సరస్వతీ దేవికి రంగు, రూపు తేడా ఉండదు. విద్యపై మనం చూపే ఏకాగ్రతే మనల్ని ముందుకు నడిపిస్తుంది. గురుకులాల్లో అన్ని వసతులు కల్పిస్తున్నాం కనుక 100శాతం ఉత్తీర్ణత సాధించాలి.అన్ని రంగాల్లో బీసీలు ముందుండాలి. 100 సంవత్సరాలుగా చేయని కులగణన ను ప్రజా ప్రభుత్వం చేసింది. విద్యలో ఒత్తిడి ఉండొద్దని 25 వేల మంది టీచర్లకు బదిలీలు, ప్రమోషన్లు ఇచ్చాం అవకాశాన్ని సృష్టించుకున్నవాళ్లే సమర్థులు అవుతారు.

రాజకీయాలు అనగానే ఒక ధోరణి ని విడనాడాలి.భవిష్యత్ లో అసెంబ్లీ, పార్లమెంటుకు ఎన్నికై చట్టాలు చేయాలి.

# రాయల్ ఎన్‌ఫీల్డ్‌పై విధాన సభకు..

ముంబై,మే14(ప్రజాజ్యోతి): పశ్చిమాసియా సంక్షోభంతో ప్రధాని నరేంద్ర మోదీ పొదుపు మంత్రం పాటిస్తున్న సంగతి తెలిసిందే. పెట్రోల్, గ్యాస్, డీజిల్



వినియోగాన్ని తగ్గించాలని ఇటీవల భారతదేశ ప్రజలకు ప్రధాని పిలుపునిచ్చారు. ఎన్డీయే పాలిత రాష్ట్రాలు మోదీ పిలుపును ఆహ్వానించాయి. ఈ మేరకు ముఖ్యమంత్రులు, మంత్రులు తమ కాన్వాయ్‌ల సంఖ్యను తగ్గించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఒక అడుగు ముందుకేసి సంచలన నిర్ణయం తీసుకున్నారు. తన కార్ల కాన్వాయ్‌కి బదులుగా ద్విచక్రవాహనాలను ఎంచుకున్నారు. గురువారం మహారాష్ట్ర శాసన మండలికి కొత్తగా ఎన్నికైన సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ద్విచక్రవాహనంపై బయలుదేరారు. తన అధికారిక నివాసం నుంచి రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌పై విధాన భవన్‌కు వెళ్లారు. సీఎంతో పాటు మంత్రి ఆశిష్ షెలార్, భద్రతా సిబ్బంది కూడా ద్విచక్రవాహనాలపై శాసన మండలికి చేరుకున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలను ఎక్స్ వేదికగా ఫడ్నవీస్ పోస్టు చేశారు. 'ప్రధాని మోదీ పిలుపు మేరకు పొదుపు చర్యల్లో భాగంగా దేశం కోసం ఇది నా వంతు సహకారం. ప్రతి ఒక్కరూ దేశం కోసం తమ జీవనశైలిలో మార్పులు చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నా' అంటూ ఆయన పోస్టు చేశారు. కాగా, ప్రపంచ మార్కెట్‌లో ఇంధన ధరలు పెరుగుతున్న నేపథ్యంలో వినియోగాన్ని తగ్గించాలని దేశ ప్రజలకు ప్రధాని మోదీ విజ్ఞప్తి చేశారు. ఈ దిశగా ఆయన తన కాన్వాయ్‌ని 15 నుంచి కేవలం రెండు కార్లకు తగ్గించారు. తాజా కాన్వాయ్‌లో రేంజ్ రోవర్, టయోటా ఫార్చ్యూనర్ మాత్రమే ఉన్నాయి. ప్రధాని పిలుపుతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, మంత్రులు కూడా తమ కాన్వాయ్‌ల సంఖ్యను తగ్గించుకున్నారు. మరోవైపు ఢిల్లీ ప్రభుత్వం ఉద్యోగులపై ఆంక్షలు విధించింది. ప్రభుత్వ క్వార్టర్ల నుంచి కార్యాలయాలకు వెళ్లేందుకు మెట్రోస్టేషన్ల మీదుగా ప్రత్యేక షటిల్ బస్సులను వినియోగించాలని తెలిపింది. ప్రజలు కూడా కార్లలో కాకుండా బస్సులు, మెట్రోలో ప్రయాణించాలని విజ్ఞప్తి చేసింది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967